తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351 పేజీలు : 10+4 వెల : 8.00





శనివారం శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయంలో ఐరావతం ఆశీస్సులందుకుంటున్న ప్రధాని మోడీ

# శ్రీరంగనాథస్వామి ఆశీస్సులందుకున్న ప్రధాని

## మోడీ పర్యటనలతో పెరుగుతున్న టెంపుల్ టూరిజం

**చెన్నై, జనవరి 20:** భూలోక వైకుంఠంగా పేరుపొందిన శ్రీరంగనాథస్వామి ఆలయాన్ని ప్రధాని నరేంద్రమోడీ శనివారం సందర్శించారు. సాంప్రదాయ తమిళ వస్త్రధారణ ధోతీ అంగ వస్త్రంతో ఆలయానికి వచ్చిన మోడీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆలయపూజారులు ఆయనకు ఆశీర్వచనాలు చేసారు. ఆలయంలోని వివిధ దేవతామూర్తులను ప్రధాని దర్శించుకున్నారు. ప్రాంగణంలోని ఆలయ ఏనుగుకు మేత అందించి ఆశీర్వాదం తీసుకున్నారు. కావేరి, కొల్లిడామ్ నదులమధ్య దీవిలో వెలసిన వైష్ణవ మందిరమే శ్రీరంగనాథస్వామి ఆలయం. ఇక్కడ మహావిష్ణువు శ్రీరంగనాథుడిగా భక్తుల పూజలు అందుకుంటునారు. తమిళులు రంగనాథర్‌గా స్వామిని భక్తితో కొలుస్తారు. ఆలయ నిర్మాణంలో చోళులు పాండవులు హొయసల రాజులు, విజయనగర సామ్రాజ్య పాలకుల పాలుపంచుకున్నట్లు చరిత్రకారులు చెప్పారు. కాగా అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోడీ దేశంలోని వివిధ ఆలయాలను సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే ప్రధాని శనివారం శ్రీరంగనాథ స్వామిని దర్శించుకున్నారు. ఉదయం చెన్నైకి వచ్చిన ప్రధానికి తమిళులు ఘనంగా స్వాగతం పలికారు. చెన్నైలోని ప్రధానిరోడ్‌షోగా ముందుకు సాగారు. రోడ్డుకు ఇరుపక్కలా బారులు తీరిన జనం జైశ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. వారందరికీ అభివాదం చేస్తూ ప్రధానిమోడీ ముందుకు సాగారు. ఇదిలా ఉంటే ప్రధాని దక్షిణాది పర్యటనలతోపాటు ఎక్కడకు వెళ్లినా ముందు దేవాలయాలను దర్శించుకుంటున్నారు. గుజరాత్‌నుంచి ఉత్తరప్రదేశ్,రాజస్థాన్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల పర్యటనల్లో మోడీ ప్రసిద్ధ దేవాలయాన్నింటిలోనూ ప్రత్యేక పూజలు చేసారు. ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి మందిరాన్ని కూడా సందర్శించిన మోడీ టెంపుల్ టూరిజం పెంచేందుకూనూ ప్రత్యేకప్రణాళికతో ఉన్నట్లు బిజెపి వర్గీయులు చెపుతున్నారు. అంతేకాకుండా మోడీ ఈనెల 22వ తేదీ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం కోసం అనుష్ఠానంతో ఉన్న సంగతి తెలిసిందే. 11రోజులపాటు నిష్ఠగా ఉన్న ప్రధాని మోడీ అయోధ్యలో ఆరోజు ప్రాణప్రతిష్ఠచేసిన బాలరాముని విగ్రహ కళ్లకు ఉన్న సంకెళ్లను తొలగించి ప్రారంభోత్సవాన్ని లాంఛనంగాప్రకటిస్తారు. 12.20 గంటలనుంచి ఒంటిగంటమధ్య భాగంలో జరిగే ఈ ప్రారంభోత్సవానికి దేశ విదేశాలనుంచి అతిథులు వస్తున్న సంగతి తెలిసిందే.

# తన్నుకుపోతున్న 'గద్ద'లు!

≫ మారిందని, వారి ఇష్టానుసారంగా రికార్డులను మార్చివేసి యాజమాన్య హక్కులను మార్చివేశారనే ఆరోపణలు బలం చేకూరుతోంది. ధరణిపైవేసిన ఉన్నతస్థాయి కమిటీ ఈపోర్టల్‌లో పలుతప్పులను గుర్తించింది. అదే విధంగా ధరణిలో నెలకొన్న అక్రమాలపై విచారిస్తామని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం దరఖాస్తులను పరిశీలిస్తోంది. ఎటువంటి కారణాలు లేకుండానే 5.5లక్షల దరఖాస్తులను రిజెక్ట్ చేసిన అధికారులు భారీ సంఖ్యలో విలువైన భూములకు నిలయంగా ఉన్న హైదరాబాద్ చుట్టూ ఉన్న జిల్లాల్లో తనవారికి ఎటువంటి నివేదికలు లేకుండానే క్లియర్ చేసినట్లు గుర్తించారు. ఇందులో రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్,ఖమ్మం, సంగారెడ్డివంటి పలు జిల్లాలున్నాయని ఒక అంచనాకువచ్చారు. కలెక్టర్లు, తహశీల్దార్లు, సిసిఎల్ఎ వంటి అధికారుల ప్రమేయం లేకుండా యాజమాన్య హక్కులు మారిన భూముల వివరాలు ప్రభుత్వ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసినట్లు తెలుస్తోంది. వేలాది ఎకరాల వక్ఫ్, భూదాన్, దేవాదాయ, అస్సైన్డ్, పార్ట్ బీ భూములకు రెక్కలు వచ్చినట్లుగా ప్రాథమికంగా గుర్తించినట్లు తెలిసింది. ఇందులో ఎవరిపాత్ర ఏమిటనే కోణంలో యూజర్ ఐడీలు, పాస్‌వర్డ్, ఐపీ అడ్రస్‌లను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

**సమస్యలు 35 రకాలు...అక్రమాలకు టార్గెట్ భూములివే..**

ధరణి కమిటీ ఇప్పటికే 35 రకాల సమస్యలను గుర్తించింది. దరఖాస్తుల పరిష్కారం తేలిగ్గా జరిగేలా సూచనలు చేసింది. 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని భావించగా, ఇప్పటికే భారీగా అక్రమాలు బైటికి వస్తున్నాయి. ఇలా అస్సైన్డ్ భూములను జీవో 58, జీవో 59 పేరుతో క్రమబద్ధీకరించిన విషయం గురించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఎవరు యజమాని గుర్తించకుండా ఉండిపోయిన అన్‌క్లెయిమ్డ్ ల్యాండ్స్ భారీగా చేతులు మారాయని అంటున్నారు. వేలాది ఎకరాల అస్సైన్డ్, దేవాదాయ, భూదాన భూములను క్లియర్ అయ్యాయని, వాటి నేచర్ ఆఫ్ స్టేటస్ పట్టా భూములుగా మారిపోయిందని ప్రాథమికంగా గుర్తించారు. ఇలా యజమాని ఎవరో తెలియని, విదేశాల్లో ఉన్నవారి, ఇంకా ఆధార్ లింక్ చేసుకోని వారితోపాటు, తమకు వారసత్వంగా భూములు ఉన్నట్టు తెలియని వేలాదిమందికి చెందిన భూములు ఇలా యాజమాన్య హక్కులు మారిపోయాయని చెబుతున్నారు.

**వక్ఫ్ మొదలు అస్సైన్డ్ దాకా...**

రాష్ట్రంలో 238 లక్షల ఎకరాల భూమి ఉండగా, ఇందులో 57 లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. 2017లో అప్పటి ప్రభుత్వం ఎల్ఆర్ యూపీ విధానం ద్వా221 లక్షల ఎకరాల భూమిని రికార్డుల శుద్ధీకరణ చేసింది. వీటిని పార్ట్ ఏలో పెట్టగా, వివాదాస్పద జాబితా పార్ట్ బీ లో 16,53,421 ఎకరాలను ఉంచింది. వీటికి పాస్ పుస్తకాలు జారీ చేయలేదు. ఇక ఫారెస్ట్ వివాద భూములు 6,40,623 ఎకరాలుకాగా, రెవెన్యూ వక్ఫ్ భూములు 19,584ఎకరాలుగా ఉన్నది. వీటిలో వేలాది ఎకరాలు మాయమైనట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**నిషేధిత భూములకు రెక్కలు...**

నిషేధిత జాబితాలో నమోదైన భూములు ఎక్కువగా మాయమైనట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. తద్వారా వేల కోట్ల దురాక్రమణలు జరిగాయని అనుమానిస్తున్నారు. వీటిని గుర్తించిన కమిటీ ఆయా భూముల రికార్డులను కోరినట్లు తెలిసింది. ఇక 8,05,618 ఎకరాల ఇనాం భూములు కూడా ఓఆర్సీ లేకుండానే చేతులు మారినట్లు గుర్తించినట్లు ప్రచారం.

ఈ క్రమంలో ధరణిని పూర్తిగా సంస్కరించడం, సమస్యలు పరిష్కరించి కొత్తదారిలో టెక్నాలజీని వినియోగించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వం తొలుత అక్రమాలను గుర్తిస్తోంది. ది తెలంగాణ రైట్స్‌ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం 2020ని సవరించాలని యోచిస్తోంది. టైటిల్ గ్యారంటీ చట్టం మరోసారి తెరపైకి వస్తున్నది. ఇందుకు ముందు 2లక్షలకు పైగా ఉన్న ధరణి దరఖాస్తులను ఫీల్డ్ లెవెల్‌కు వెళ్లి పరిష్కరించాలని యోచిస్తున్నారు.

# పుణ్యస్నానం

≫ ఒంటిపై పోసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలుచేసి భజనల్లోపాల్గొన్నారు. రామాయణంతో సంబంధం ఉన్న ప్రాంతం రామేశ్వరం.ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రామనాథస్వామి ఆలయంలోని శివలింగం ఒకటి. ఏడాదిపొడవునా లక్షలమంది భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ఇక్కడి అగ్నితీర్థం సహా 22 తీర్థబావుల్లోని పుణ్యజలాలను అయోధ్యకు తీసుకువెళుతున్నారు.ప్రధానిమోడీ కొన్నిరోజులుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాముడి జీవితంతో ముడిపడి ఉన్న ఆలయాలను సందర్శిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా మహారాష్ట్ర నాసిక్‌లోని రామ్‌కుండ్ కాలారామ్ దేవాలయం, ఆంధ్రప్రదేశ్‌లోని లేపాక్షి వీరభద్ర ఆలయం, కేరళ గురువాయూర్ ఆలయం, త్రిప్రయార్ రామస్వామి దేవాలయాలను ఇప్పటికే దర్శించుకున్నారు. శనివారం తిరుచరాపల్లి రంగనాథస్వామి రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాల్లో పూజలునిర్వహించారు.



శనివారం అసోంలోని తేజ్‌పూర్‌లో ఎస్ఎస్‌బి రైజింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# అగ్ర ప్రాధాన్యం

≫ యుంచి వేగవంతంగా పనులు జరిగేలా చూస్తామని భట్టివివరించారు. తీవ్రవాద ప్రాంతాల్లో రోడ్ నెట్‌వర్క్ పెంచేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని డిప్యూటీ సిఎం వివరించారు. రాష్ట్రంలో ఎన్ఆర్ఇఎఫ్ నిధులతో చేపట్టిన నిర్మాణాలకు భూసేకరణ ఇబ్బందులు లేకుండా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రతిపాదనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ఆర్థిక మంత్రిభట్టి హామీ ఇచ్చారు. ఇదే కాకుండా చేప ప్రసాదం పంపిణీ, బోనాలు పండుగ,బతుకమ్మ, వివిధ కార్యక్రమాలు సమావేశాల ఏర్పాటు వంటి ఆగంతుక అంశాలకు సంబంధించి వాటికి కూడా నిధులు ఆర్అండ్‌బికి కేటాయించాలని వెంకటరెడ్డి సూచనలు పరిగణలో తీసుకున్నామని ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం కేటాయించిన భూముల పరిరక్షణకు కఠినంగా అధికారులు వ్యవహరించాలని మంత్రులు ఆదేశాలు జారీచేశారు. చలనచిత్ర నటి నటులకు అందజేసే నంది అవార్డులపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. చిన్న చిన్ననిర్మాతల సినిమాలకు విడుదలకు ఎదురవుతున్న ప్రతిబంధకాలను తొలగిస్తామని తెలిపారు. సినిమా టిక్కెట్లకంటే థియేటర్‌లో విక్రయించే తినుబండారాల రేట్లు అధికంగా వుంటున్నాయని వాటిని కట్టడిచేయాలని మంత్రి వెంకటరెడ్డి అధికారులను కోరారు. అదే విధంగా టికెట్ల రేట్ల విషయంలో కూడా దేశంలోని అన్ని మెట్రో నగరాలకంటే హైదరాబాద్‌లో ఉన్న రేట్లు అధికంగా ఉన్నాయని వాటిని కూడా నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ టికెట్ కోసం వేసిన కమిటీ నివేదిక వచ్చాక టికెట్ రేటింగ్ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలుతీసుకుంటామని వెంకటరెడ్డి తెలిపారు.

# కరెంటు బిల్లులు కట్టకండి

≫ సికింద్రాబాద్ నియోజకవర్గాల నేతలతో ఆయన సమావేశమయ్యారు. అసెంబ్లీ ఎన్నికలపై సమీక్షించడంతోపాటు సార్వత్రిక ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. నేతల నుంచి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ ప్రతిమహిళకు నెలకు రూ.2,500ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుంటే వదిలిపెట్టేది లేదని, 50 రోజుల పాలనలో ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని పేర్కొన్నారు. 'రేవంత్ వంటి వారిని బిఆర్ఎస్ తన ప్రస్థానంలో ఎంతో మందిని చూసింది. 25 ఏళ్లుగా నిలబడి అలాంటి ఎందరినో మట్టికరిపించిందన్నారు. బిఆర్ఎస్‌ను 100 మీటర్ల లోపల పాతపెట్టడం కాదు, ముందు 100 రోజుల్లో నెరవేరుస్తామన్న హామీలను నెరవేర్చండి' అని వ్యాఖ్యానించారు. తెలంగాణ జెండాను ఎందుకు బొంద పెడుతావ్? తెలంగాణ తెచ్చినందుకా? తెలంగాణను అభివృద్ధి చేసినందుకా? లేకుంటే మిమ్మల్ని... మీ దొంగ హామీల్ని ప్రశ్నిస్తున్నందుకా? కెటిఆర్ నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్,బిజెపి కలిసిపోతాయని, రేవంత్‌రెడ్డి.... కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ శిండేగా మారుతారని తెలిపారు. ఆయన రక్తమంతా బిజెపిదే... ఇక్కడ చోటా మోడీగా మారారని అని పేర్కొన్నారు.

ఆదానీ-రేవంత్ ఒప్పందాల అసలు లోగుట్టు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ అంటే అదానీ,ప్రధాని మోడీ అన్న రేవంత్ ఇప్పుడు ట్రిపుల్ ఇంజన్‌గా మారిందు అని వ్యాఖ్యానించారు.

# అప్పగించే ప్రసక్తి లేదు

≫ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అలా చేయడం తగదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మేడిగడ్డ ప్రాజెక్టు డిజైన్ లోపం ఉందని ప్రాథమిక సమాచారం నిర్ధారించిందని ఆయన తెలిపారు. వైఎస్‌హయాంలో 38వేల కోట్ల అంచనా వ్యయంతో 16లక్షల ఎకరాలకు వ్యాప్కో సంస్థ ప్రాజెక్టును డిజైన్ చేసిందని ఆయన గుర్తుచేశారు. 94వేల కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆయకట్టు 40వేలమాత్రమే వచ్చిందని ఆయన తెలిపారు. డ్యామేజి సీరియస్‌గా జరిగింది.డ్యామేజీ ఫోటోలు రిలీజ్ చేస్తాం. కృష్ణానదిపై ఏ ప్రాజెక్టును విద్యుత్ ఉత్పాదన కేంద్రాన్ని కూడా కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించబోమని ఉత్తమ్ తెలిపారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ జరుగాలి. కెసిఆర్ సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఏడు మండలాలు ఆంధ్రాకు పోయాయి అని ఎద్దేవా చేశారు. కెసిఆర్ మోడికి ఎలాంటి సంబంధాలు ఉన్నాయో తెలియదు. రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రేమతో తప్ప ఏమివద్దని కెసిఆర్ అన్నారు.

# బోనులో పెడతాం

≫ గద్దారు అని వ్యాఖ్యానిం చారు. 'ఆ మాటలు ఏంటీ, ఆ అహంకారం ఏంటీ? ఆ బలుపేంటీ?అధికార మదం దిగినట్లు లేదు అని బిఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆ బలుపును దించే పని మా కార్యకర్తలు తీసుకుంటారని తెలిపారు. ఏది పడితే అది వాగకుండా ప్రజలు తీర్పు ఇచ్చారని, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని, దొరల పాలన వద్దు,ప్రజా పాలన కావాలని, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడంలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం లండన్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం పలు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆ తర్వాత అక్కడ ఉన్న తెలంగాణ వ్యక్తులు, కాంగ్రెస్ అభిమానులతో రేవంత్ భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ చూద్దామన్నా కూడా కనిపించదని పేర్కొన్నారు. అంతేకాదు వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయానికి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గుర్తే ఉండదని రేవంత్ అన్నారు. కెసిఆర్‌ను పులితో పోల్చిన కెటిఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్‌రెడ్డి లండన్ వేదికగా స్పందించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నేతలు బొక్కాబోరా పడ్డారని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ బిఆర్ఎస్ నేతలకు మాత్రం అహంకారం తగ్గలేదన్నారు. వారి గర్వం,అహంకారం తగ్గించే బాధ్యత తనదేనని రేవంత్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైన తర్వాత వారికి భయం పట్టుకుని ఇలా మాట్లాడుతున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను పట్టి పీడిస్తున్న ఒక కుటుంబం చెర నుంచి తెలంగాణను విముక్తం చేశామని, దశాబ్దకాలం పీడ కలగా మారిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలనను బంగాళఖాతంలో విసిరేసిన అందరి స్ఫూర్తి మన పోరాటం కళ్లముందు ఉందన్నారు. 20 సంవత్సరాలు ప్రతిపక్షంలో,ప్రజల్లో ప్రజల సమస్యల మీద పోరాటం చేస్తూ నిత్యం ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మీ మధ్యలో వున్నాను కాబట్టి మీ భుజాల మీద మోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాకు అవకాశం ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులను తీసుకురావాలన్న లక్ష్యంతో అధికారుల బృందంతో దావోస్‌కు వెళ్లాను. 48 గంటల్లో 40వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద అంతర్జాతీయ సంస్థలకు పెట్టుబడిదారులకు ఒక నమ్మకం,విశ్వాసం కలిగించి తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఒక మంచి కేంద్రంగా నిలబెట్టినామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.

దేశ సరిహద్దు దాటిన తర్వాత రాజకీయాలు మాట్లాడొద్దని, రాజకీయాల చర్చ ఉండొద్దు, రాష్ట్రం అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని తాను బయలుదేరానని, ఈ నాలుగు రోజుల్లో రాష్ట్రంలో జరుగుతున్న చర్చలు తండ్రీ, కొడుకు, అల్లుడు కలిసి ప్రజలెన్నుకున్న ప్రజా ప్రభుత్వం మీద చేస్తున్న దాడులను చూసిన తర్వాత ఈ లండన్ గడ్డ మీద రాజకీయ అంశాలు, పరిపాలనాపరమైన విధానాలు మాట్లాడదలుచుకున్నానని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఇందిరాగాంధీ ఎంతో కీలక పాత్ర పోషించారని, బిహెచ్ఇఎల్, బిడిఎల్, ఐడిపిఎల్ లాంటి సంస్థలను నెలకొల్పారన్నారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ నగరానికి అప్పుడే గుర్తింపు వచ్చిందని, మన దేశానికి కంప్యూటర్లను పరిచయం చేసింది అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ అని గుర్తు చేశారు. సంక్షేమానికి ఆరాధ్యదైవమైన నందమూరి తారక రామారావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తదితర అతిరథ మహారథులు నిర్మించిన మహానగరం ఇప్పుడు అన్ని రంగాలకు విస్తరించిందన్నారు. ఐటీ,అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏరంగం చూసినా ఆనాటి నాయకులు ఏర్పాటు చేసిన అభివృద్ధికి సహకరించిన విధానాలు కొనసాగించాలనే ఆలోచనతో అడుగులేస్తున్నామన్నారు. కొంత మంది కుటుంబం కోసం రాష్ట్రాన్ని పణంగా పెట్టి లక్షలాది కోట్ల రూపాయలు దోపిడి చేసి ఇప్పుడు అభివృద్ధి గురించి చర్చలే జరగొద్దు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలకు వివరించొద్దని మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ నేతల వైఖరిని తప్పుపట్టారు. 60 ఏళ్లలో 16 మంది ముఖ్యమంత్రులు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చిన అప్పు రూ.72వేల కోట్లయితే, ఒకే ఒక్క కుటుంబం ఈ పదేండ్లలోనే రూ.7లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు. ఆ దరిద్రాన్ని ఇయ్యాల మా నెత్తి మీద పెట్టిందని, మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిందన్నారు. ఇయ్యాల ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రానికి ఉందని, ప్రతి నెల మొదటి వారం 5వ తేదీ లోపల జీతాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉంటే, 25వ తారీఖు వరకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండిందని, తాను సిఎం అయ్యాక, మా ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి నెలలోనే 5 తారీఖు లోపల జీతాలు చెల్లించామన్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడ్డ తెలంగాణను అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులను బొక్కబోర్ల పడేసి బొక్కలు ఇరగ్గొట్టినా బుద్ధి రాలేదని, ఇయ్యాల ఏదేదో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రాబోయేఎన్నికల్లో చూసుకుందామని బిల్లా రంగాలకు సవాలు విసురుతున్నానని, ఈనెల 26 తేదీ తర్వాత ఇంద్రవెల్లిలో మొదలుపెట్టి రాష్ట్రంనలుమూలలా సుడిగాలిపర్యటన చేస్తానని ప్రకటించారు.

## వారం - వర్జ్యం

తేది : 21-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
శు.ఏకాదశి రా.7.27, రోహిణి రా.3.51
వ.రా.7.37-9.16
దు.సా.4.29-5.14, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.7.00-7.50
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో అధికారుల మందలింపులు తప్పకపోవచ్చు. ఆభరణాల కొనుగోలు చేస్తారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో అనుకూలమైన వార్తలు వింటారు. వస్తుకొనుగోలు.

**మిథునం:** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది. ధనలాభ సూచన.

**కర్కాటకం:** ప్రకటనలు, మీడియాకు సంబంధించిన అంశాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం:** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. కొన్ని పనులు వాయిదా వేయడం మంచిది.

**కన్య:** నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి. పొదుపు నియమాలు పాటిస్తారు.

**తుల:** పట్టుదలతో శ్రమిస్తారు, కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**వృశ్చికం:** సంతాన విద్యా విషయ వ్యవహారాల పట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తల్లితరపు బంధువులకు సహాయాన్ని అందిస్తారు. ధనం ఖర్చు విషయంలో చాలా జాగ్రత్త.

**మకరం:** అనుకూలమైన వాతావరణంలో ఆనందంగా కాలం గడుపుతారు. వస్తులాభం.

**కుంభం:** నిష్కారణ భయం వేధిస్తుంది. జమాఖర్చులు పరిశీలించుకొంటారు.

**మీనం:** చేసిన చిన్న సహాయాన్ని భూతద్దంలో చూపించే సన్నిహితులు అధికమవుతారు. వాహన యోగం

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 313670
2nd Prize Rs.7000/- 33570
3rd Prize Rs.3500/-
02271 03258 03321 04936 13279
35643 37565 54198 56057 81270
4th Prize Rs.200/-
0332 0565 2531 3017 4753 5740 6989
7892 8146 9698
5th Prize Rs.100/-
0239 0998 1162 2068 5017 5830 8580
9464 9547 9980
6th Prize Rs.50/-
0202 1834 2709 4117 5596 7853 9010
0221 1902 2836 4164 6179 7854 9024
0228 1909 2934 4181 6259 7957 9040
0603 1912 3235 4303 6288 8044 9190
1169 1957 3340 4709 6441 8082 9217
1255 2015 3473 4829 6673 8115 9230
1330 2090 3550 4884 6684 8205 9409
1347 2129 3574 4945 6839 8267 9462
1388 2152 3613 4956 6904 8283 9891
1416 2153 3746 5034 7121 8513 9949
1422 2171 3788 5146 7139 8523
1439 2177 3800 5172 7171 8653
1474 2493 3846 5416 7377 8765
1604 2508 4073 5559 7448 8799
1736 2651 4085 5580 7852 9000

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 168431
2nd Prize Rs.7000/- 29541
3rd Prize Rs.3500/-
05071 05695 16943 19000 30430
32720 50901 56101 56433 60060
4th Prize Rs.200/-
0829 0881 2328 3512 5496 5559 6368
8707 9358 9572
5th Prize Rs.100/-
0798 4692 4714 4948 5104 5320 5601
7078 7535 8904
6th Prize Rs.50/-
0150 1517 3171 4553 5804 7735 8628
0158 1563 3197 4588 6061 7781 8721
0173 1888 3245 4733 6185 7804 8820
0270 1903 3261 4755 6217 7912 8869
0377 1978 3309 5099 6234 8077 8974
0409 2094 3320 5114 6386 8195 9192
0449 2162 3332 5326 6589 8201 9221
0721 2187 3406 5343 6649 8232 9566
0791 2335 3510 5354 6704 8290 9690
1227 2367 3555 5378 7014 8358 9698
1254 2443 4212 5599 7125 8364
1272 2544 4230 5607 7241 8367
1303 2966 4237 5635 7288 8528
1315 3046 4444 5668 7350 8549
1459 3111 4517 5718 7546 8596

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:20/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 597795
2nd Prize Rs.7000/- 82759
3rd Prize Rs.3500/-
39260 45257 46339 48628 66474
75522 82707 89893 93947 97410
4th Prize Rs.200/-
1757 3306 3314 6741 7202 7390 9285
9453 9766 9834
5th Prize Rs.100/-
1561 2053 2142 2389 2744 2947 6529
8641 9158 9840
6th Prize Rs.50/-
0065 1593 3194 4804 5575 6548 8399
0237 1628 3203 4901 5594 6664 8620
0318 1824 3732 5012 5663 7003 8665
0334 1852 3795 5018 5708 7133 8906
0478 1860 3845 5032 5717 7228 9144
0624 1964 3857 5117 5924 7412 9279
0674 2027 4067 5142 5988 7453 9385
0685 2090 4092 5150 6008 7488 9778
1102 2150 4100 5246 6050 7618 9882
1235 2284 4404 5252 6051 7888 9914
1330 2390 4419 5281 6112 7932
1384 2448 4480 5362 6330 8070
1433 2812 4524 5381 6447 8108
1556 2823 4654 5479 6525 8165
1562 3140 4669 5501 6540 8365

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 657294
2nd Prize Rs.7000/- 73115
3rd Prize Rs.3500/-
08233 14124 46748 61154 65259
77096 79273 83828 95347 98209
4th Prize Rs.200/-
0706 3574 4458 5323 5537 6917 7088
7636 9469 9567
5th Prize Rs.100/-
1585 2211 2953 4505 5058 5704 6357
9400 9981 9987
6th Prize Rs.50/-
0149 1630 3139 4770 5861 6846 8667
0285 1654 3183 5020 5866 6869 8714
0511 1809 3252 5111 5869 6958 8848
0658 1821 3401 5194 5876 7126 8874
0662 1913 3527 5298 5943 7297 8971
0934 1959 3579 5398 6013 7319 8999
1166 1965 3584 5492 6030 7430 9049
1173 1972 3848 5515 6096 7520 9218
1210 2090 3955 5530 6204 7532 9329
1253 2396 4006 5541 6448 7592 9771
1335 2534 4431 5562 6485 7706
1350 2615 4438 5563 6543 7997
1358 2721 4453 5577 6664 8033
1373 2831 4680 5626 6702 8134
1622 3002 4695 5724 6756 8401

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 466977
2nd Prize Rs.7000/- 96424
3rd Prize Rs.3500/-
14425 18158 24068 46029 60880
66906 70083 81346 84923 99700
4th Prize Rs.200/-
3979 4348 4637 5996 6173 6981 6986
8815 9070 9817
5th Prize Rs.100/-
0300 0344 0565 1851 2677 3175 3729
3812 6676 8861
6th Prize Rs.50/-
0047 1271 2959 4473 5745 7212 8858
0048 1326 3075 4532 5926 7231 8962
0056 1396 3227 4662 6184 7357 9242
0062 1497 3332 4691 6215 7390 9347
0183 1529 3416 4947 6495 7580 9487
0288 1611 3505 5091 6624 7622 9574
0357 1649 3526 5150 6707 7670 9738
0445 1799 3648 5229 6854 8032 9791
0463 1972 3907 5233 6968 8113 9899
0480 2000 3932 5356 7001 8317 9993
0585 2215 3939 5436 7045 8340
0885 2330 3995 5482 7101 8343
1012 2476 4185 5657 7153 8475
1129 2520 4392 5669 7173 8801
1207 2928 4435 5706 7198 8822

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 816643
2nd Prize Rs.7000/- 02965
3rd Prize Rs.3500/-
31971 43362 45726 47196 69566
74540 74699 96226 96887 97767
4th Prize Rs.200/-
1519 1717 2159 4400 6475 6582 6990
7780 9859 9875
5th Prize Rs.100/-
0760 1291 1478 2673 2791 3443 4208
6747 8264 9878
6th Prize Rs.50/-
0031 1845 3150 4334 5487 7379 8940
0168 1864 3311 4423 5601 7415 9016
0180 2250 3344 4507 5618 7550 9056
0205 2449 3412 4518 5813 7846 9333
0239 2495 3623 4562 5859 7878 9345
0623 2659 3629 4662 5878 7975 9618
0804 2758 3640 4868 5913 8091 9703
0836 2796 3696 4907 6063 8265 9791
1052 2832 3827 5039 6083 8277 9862
1108 2903 3917 5066 6786 8661 9991
1183 2973 4003 5071 6850 8689
1187 3012 4185 5248 6885 8729
1259 3080 4237 5336 7093 8739
1303 3084 4257 5394 7218 8823
1739 3130 4280 5443 7239 8892

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 285201
2nd Prize Rs.7000/- 85617
3rd Prize Rs.3500/-
07483 10400 13803 16550 27986
55004 61862 71502 91452 95346
4th Prize Rs.200/-
0466 1186 1530 1638 2428 2654 5544
7258 9465 9967
5th Prize Rs.100/-
0586 0589 0697 2063 4958 5294 5599
6374 8777 9652
6th Prize Rs.50/-
0016 1532 3171 4334 5935 7472 9377
0127 1721 3208 4412 6082 7486 9521
0172 1795 3212 4570 6332 7877 9723
0195 1860 3279 4644 6346 8028 9725
0260 2043 3288 4658 6368 8452 9739
0342 2117 3496 4858 6501 8482 9863
0419 2129 3501 4886 6544 8683 9881
0497 2167 3616 5062 6637 8769 9886
0569 2388 3683 5073 6889 8919 9964
0694 2519 3799 5252 6890 8986 9972
0764 2644 3841 5423 6982 9065
0862 2694 3856 5427 7052 9095
1021 2864 4147 5494 7139 9238
1231 2881 4283 5523 7323 9294
1529 2949 4301 5583 7361 9314

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 984229
2nd Prize Rs.7000/- 37007
3rd Prize Rs.3500/-
13756 19647 29742 31778 34021
34244 44031 66628 81646 82108
4th Prize Rs.200/-
0270 1869 2087 3332 5348 5628 6061
8425 8868 9196
5th Prize Rs.100/-
2805 4570 5066 5320 7380 7663 7811
8925 9367 9432
6th Prize Rs.50/-
0005 1531 3919 5535 6633 7461 8972
0127 1601 4122 5720 6662 7501 9317
0196 1925 4373 5736 6722 7513 9398
0216 2219 4440 5905 6733 7549 9413
0235 2237 4650 5988 6846 7608 9475
0342 2489 4696 6120 6896 7611 9588
0681 2622 4720 6191 7063 7674 9625
0809 2775 4831 6206 7102 8074 9675
0834 2854 4913 6214 7307 8110 9728
1006 3263 4992 6420 7323 8216 9817
1127 3282 5065 6443 7336 8586
1233 3404 5118 6446 7363 8738
1299 3614 5201 6506 7366 8810
1404 3801 5299 6602 7375 8829
1465 3891 5350 6616 7450 8847

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 726343
2nd Prize Rs.7000/- 36808
3rd Prize Rs.3500/-
22762 35658 38648 46417 55909
62489 67851 70636 80867 90987
4th Prize Rs.200/-
2133 4091 5168 5300 5667 7623 7779
7808 9233 9583
5th Prize Rs.100/-
0831 0879 1239 1952 2173 2269 2326
3356 4224 8691
6th Prize Rs.50/-
0064 1162 2647 4713 5653 6827 8920
0114 1324 2788 4786 5661 6887 9031
0116 1390 2823 4811 5695 6931 9291
0188 1429 2824 4828 5777 6983 9350
0199 1497 2903 4947 5823 7207 9554
0537 1588 3248 5031 5957 7416 9609
0572 1911 3307 5041 6048 7460 9660
0586 1983 3370 5315 6085 7502 9751
0681 2107 3428 5372 6114 7755 9789
0688 2159 3505 5506 6146 7836 9862
0710 2264 3693 5517 6301 8049
0816 2320 4226 5529 6622 8083
0991 2373 4428 5581 6657 8093
1115 2405 4530 5595 6725 8175
1137 2638 4581 5609 6806 8384

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 336628
2nd Prize Rs.7000/- 54183
3rd Prize Rs.3500/-
07695 08593 10287 52853 58603
64915 73841 76316 79996 81942
4th Prize Rs.200/-
1594 1700 2735 3899 4793 5025 6667
7121 7622 9467
5th Prize Rs.100/-
0393 0855 2098 4321 4687 5851 6552
6753 7538 7570
6th Prize Rs.50/-
0123 1560 3593 4660 6198 7348 8749
0254 1718 3756 4721 6230 7490 8877
0347 1820 3785 4761 6250 7514 8881
0430 1890 3855 4867 6281 7529 8934
0458 1899 3961 5007 6389 7639 9021
0738 2394 3977 5011 6504 7837 9037
0748 2465 3980 5063 6548 7969 9157
0815 2472 4076 5394 6553 8013 9320
0881 2747 4140 5439 6722 8238 9390
1011 2922 4257 5480 6811 8264 9473
1221 3045 4332 5483 6839 8404
1257 3130 4346 5499 7136 8436
1401 3213 4354 5566 7142 8521
1500 3274 4438 5606 7239 8554
1539 3336 4637 5612 7254 8621

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 952851
2nd Prize Rs.7000/- 74204
3rd Prize Rs.3500/-
17517 28495 39786 41931 52256
63431 74849 85705 96296 96524
4th Prize Rs.200/-
0480 1636 4097 5489 6894 7084 7306
7779 8142 8257
5th Prize Rs.100/-
0354 4405 4626 5795 6902 7892 8022
8640 9385 9993
6th Prize Rs.50/-
0053 1543 3466 5104 6498 7698 9032
0074 1598 3621 5196 6590 7831 9054
0111 1710 3660 5226 6620 8107 9279
0477 1773 3735 5250 6742 8334 9622
0492 1913 3968 5328 6831 8420 9653
0729 1936 3972 5469 6863 8642 9709
1005 1975 4001 5650 6915 8695 9822
1053 2122 4083 5662 6950 8699 9886
1083 2209 4168 5955 7002 8725 9905
1131 2362 4363 6147 7030 8777 9942
1144 2406 4514 6180 7048 8806
1303 2582 4683 6354 7225 8836
1321 2918 4687 6408 7289 8905
1518 3229 5053 6441 7384 8938
1531 3359 5082 6452 7603 9013

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 351820
2nd Prize Rs.7000/- 38142
3rd Prize Rs.3500/-
16160 27145 38901 49512 51335
62879 73380 84820 95144 95554
4th Prize Rs.200/-
1134 1893 3785 3794 4513 4967 6148
7915 8272 9042
5th Prize Rs.100/-
1059 1250 2704 3564 7053 7616 7654
8481 8755 8908
6th Prize Rs.50/-
0032 1218 3056 5235 6233 7433 9134
0148 1311 3057 5303 6419 7462 9249
0213 1317 3104 5318 6471 7659 9257
0508 1655 3477 5368 6489 7840 9425
0515 1746 3512 5560 6505 8072 9604
0628 1837 3525 5649 6526 8096 9608
0663 1946 3599 5725 6813 8528 9656
0679 2030 3603 5762 6821 8535 9811
0690 2230 3881 5819 6911 8564 9816
0698 2443 4191 5933 6962 8723 9943
0725 2615 4265 5934 7049 8828
0732 2878 4489 6056 7058 8843
0762 2950 4556 6085 7064 8844
1104 2952 4605 6150 7265 8915
1191 3055 5123 6173 7305 9032



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 351 పేజీలు : 10+4 వెల : 8.00



శ్రీరంగనాథ స్వామి ఆశీస్సులందుకున్న ప్రధాని 2లో
ఐసిసి అండర్ 19లో భారత్ విజయంతో షురూ 9లో








శనివారం లండన్‌లో జరిగిన ప్రవాస భారతీయుల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

## పులి బయటకు వస్తే
# బోనులో పెడతాం

### పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ నిషాన్ లేకుండా చేస్తాం

### కెటిఆర్ వ్యాఖ్యలపై లండన్‌లో ప్రతిస్పందించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి20:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి గట్టి కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నిషాన్ లేకండా 100 మీటర్ల గోతి తీసి పాతిపెడతానని స్పష్టం చేశారు. పులి బయటకొస్తుందని ఇటీవల వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుకు సిఎం రేవంత్‌రెడ్డి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. 'పులి అంటూ ఇంట్ల పడుకున్నదంట లేచి వచ్చిందంట నేను కూడా దాని కోసమే చూస్తున్న బిడ్డా, మా దగ్గర బోనుంది. మా దగ్గర వల వుంది. రమ్మను మా కార్యర్తలు దానిని చెట్టుకు వేలాడ ≫2



## రామేశ్వరం 'అగ్ని తీర్థం'లో ప్రధాని నరేంద్ర మోడీ
# పుణ్యస్నానం

**రామేశ్వరం(తమిళనాడు), జనవరి 20:** తమిళనాడులోని ప్రసిద్ధ రామేశ్వరం రామనాథ స్వామి ఆలయాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందర్శించారు. ఇక్కడి అగ్నితీర్థంలో సముద్రస్నానం అచరించారు. ఆలయంలోని తీర్థబావుల పవిత్ర జలాలను ≫2

# 'ధరణి'ని తన్నుకుపోతున్న 'గద్ద'లు!



## ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్న అక్రమాలు

### చేతులు మారిన 'అన్‌క్లెయిమ్డ్' భూములకు రెక్కలు

### విలువైన ప్రాంతాలు లక్ష్యంగా మారిపోయిన రికార్డులు

### 'అస్మదీయు'లకు తేలికగానే లైన్‌క్లియర్

### కొందరు 'పెద్ద'లకు పరంగా మారిన ధరణి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** ధరణి దారుణాలు వెలుగు చూస్తున్నాయి. లోపాల పుట్టగా ఆరోపణలు వచ్చిన ధరణి పాపాలు ఒక్కొక్కొటిగా బైటపడుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన భూ నిర్వహణ విధానం ధరణిపై రోజుకో వాస్తవం




బైటికి వస్తూ గత ప్రభుత్వ నిర్వాకాన్ని ప్రజల ఎదుట పెడుతున్నాయి. వేలాది ఎకరాలు చేతులుమారి కోట్లాది రూపాయల అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. రాష్ట్రమంతటా ఇదే తతంగం జరిగిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విలువైనప్రాంతాలే లక్ష్యంగా భూముల రికార్డులను మార్చివేశారనే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. కాంగ్రెస్ ఆరోపించినట్లుగానే ధరణి పేదలపాలిట శాపంగా మారింది. మానవ ప్రమేయం లేకుండా చేస్తూ అధునాతన రీతిలో రూపొందించిన ధరణి పోర్టల్ పెద్దలకు వరంగా ≫2



## కృష్ణపై ప్రాజెక్టులు
# అప్పగించే ప్రసక్తి లేదు

### మేడిగడ్డ డిజైన్ లోపం ఉందని ప్రాథమిక సమాచారం: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** తెలంగాణను నాశనం చేసింది... ద్రోహం చేసింది... దోచుకుతిన్నది బిఆర్ఎస్ పాలకులే అని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం సచివాలయంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వంపై బిఆర్ఎస్ ≫2



## జనవరి కరెంటు బిల్లులు కట్టకండి

### - ప్రజలకు కెటిఆర్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి20:** జనవరి నెల కరెంట్ బిల్లులను ప్రజలెవరూ చెల్లించవద్దని, కరెంట్ బిల్లులను 10-జన్‌పథ్‌లోని సోనియాగాంధీ ఇంటికి పంపాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రమారావు ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఉన్న ప్రతిఒక్క మీటర్‌కి గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించాలని, కిరాయి ఇండ్లలో ఉండే వాళ్లకి కూడా ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లండన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. లోక్‌సభ సన్నాహక సమావేశాల్లో భాగంగా శనివారం తెలంగాణ భవన్‌లో హైదరాబాద్, ≫2

## ఆర్ అండ్ బి నిధులకు
# అగ్ర ప్రాధాన్యం

### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్

### నంది అవార్డులపై కేబినెట్‌లో నిర్ణయం

### ఎఫ్‌డిసి పరిధిలో భూముల పరిరక్షణకు చర్యలు

### రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ సమీక్షించిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి


శనివారం మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,జనవరి20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు భవనాలు నిర్మాణంకు నిధులు కేటాయించడంలో అత్యధిక ప్రాధన్యత ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రోడ్లు భవనాలుశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డిలు సమావేశమై 2024-25 ఆర్థిక సంవత్సరానికి రోడ్లుభవనాలు, సినిమా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ రూపకల్పన చేశారు. ఆర్‌అండ్ బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గత ప్రభుత్వం కేవలం పేపర్‌పై కేటాయింపులు చూపేదని కాని ఎక్కడ చెల్లింపులు జరపలేదని దీని కారణంగా చిన్నచిన్న కాంట్రాక్టర్లు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని ఆయన తెలిపారు. రోడ్లు భవనాలు శాఖ కాంట్రాక్టర్లు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పనులు చేయడానికి ముందుకు రావడంలేదని ఏదైనా అభివృద్ధి పనుల కోసం పదిసార్లు టెండర్ నోటీసులు జారీచేసినా కాంట్రాక్టర్ల నుంచి స్పందన రావట్లేదని ఆయన అన్నారు. డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్క మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్ అనేది తెలంగాణ ఆర్థిక అభివృద్ధిలో కీలక రహదారిగా మారుతోందని అందుకే భూసేకరణకు అత్యధిక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

భూసేకరణకూడా ఇష్టం వచ్చినట్లు చేయవద్దని భవిష్యత్ తరాల అవసరాలను దృష్టిలో వుంచుకొని చేయాలని సూచించారు. నల్లగొండ,హైదరాబాద్‌లో కలెక్టరేట్‌ల నిర్మాణం చేపడుతామని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, రైల్వే అండ్‌బ్రిడ్జిల, వియూబి బ్రిడ్జిలు నిర్మాణంకు రాష్ట్రం వాటాను కేటా ≫2

## టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా
# రిటైర్డ్ ఐఎఎస్!
### ప్రభుత్వం పరిశీలన

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ) చైర్మన్‌గా ఐఎఎస్ అధికారిని నియమించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కమిషన్ చైర్మన్‌గా విశ్రాంత ఐపిఎస్‌ను నియమించే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే విశ్రాంత ఐపిఎస్ అధికారిని చైర్మన్‌గా నియమిస్తే కమిషన్ నిబంధనల ప్రకారం పదవీ విరమణ 62 సంవత్సరాలు.. అయితే విశ్రాంత ఐపిఎస్ అధికారి బాధ్యతలు చేపట్టిన తరువాత కేవలం 10 నెలలు మాత్రమే ఉంటుంది. ఈ నేపథ్యంలో కమిషన్ చైర్మన్‌గా అతన్ని నియమించాలా? లేకపోతే రెండు, మూడు సంవత్సరల సర్వీస్ ఉన్న ఐఎఎస్‌ను ఎంపిక చేస్తే వారు చైర్మన్‌గా 4 సంవత్సరాలు లేదా..టర్మ్ పూర్తయ్యే వరకు ఉండే అవకాశం ఉంటుందనే ఆలోచన కూడా ప్రభుత్వం చేస్తున్నట్టుతెలుస్తోంది. అయితే కాంగ్రెస్ ≫9

## మేడారం జాతరకు
# ప్రత్యేక నిధులు



### ఆరు గ్యారెంటీల అమలు తథ్యం: మంత్రి పొంగులేటి

**హన్మంకొండ, జనవరి 20, ప్రభాతవార్త ప్రతనిధి:** తెలంగాణ సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని పారదర్శక ప్రజా పాలన అందించడమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి, ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూమాబాద్, ములుగు, జయశంకర్ జిల్లాల పరిధిలోని 12 నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొన్నం ప్రభాకర్, అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులతో సమీక్షా సమావేశాన్ని పొంగులేటి నిర్వహించారు. ముఖ్యంగా నీటి పారుదల శాఖ పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, కూడా, సీడబ్ల్యూఎంసీ, నేషనల్‌హైవేస్, ఐటీడీఏ హౌజింగ్, పోలీస్, ఫారెస్ట్ దేవాదాయ శాఖల పనితీరు గతంలో చేపట్టిన పనులు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలపై ఆయాశాఖల అధికారులతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వచ్చేది వేసవి కాలం కాబట్టి ఎక్కడకూడా త్రాగునీటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల విషయంలో ఏ స్టేజిలో ఉన్నా వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు.

ఫిబ్రవరిలో మేడారంలో జరుగు సమ్మక్క, సార్క జాతర ఉన్న నేపథ్యంలో ఈ నెల 30వ తేదిన మేడారం వస్తామని అక్కడి ఏర్పాట్లను పరిశీలిస్తామని మేడారంలో జరుగుతున్న జాతర పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగకూడదని మంత్రి సూచించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు అధికారులు నడుచుకోవాలని తమ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వమని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికారులకు ప్రభుత్వ పక్షాన మంత్రి అభినందనలు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. పంటల సాగుకు సాగునీరు అందించక పోతే ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని కాబట్టి ఆయా శాఖల అధికారులు సాగు నీరందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# సివిల్‌సప్లయ్ పై రూ.58,860 కోట్ల ఋణ భారం

### బడ్జెట్ ప్రతిపాదనల సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్,జనవరి 20,ప్రభాతవార్త:** తెలంగాణను గత పదేళ్లు పాలించిన పాలకులు సివిల్ సప్లయ్ బకాయిలు క్రమంగా ఎప్పటికప్పుడు చెల్లించకపోగా అవి పేరుకుపోయి ప్రస్తుతం రూ.58,860కోట్ల ఋణభారంగా మారిందని డిప్యూటీ సిఎం ఆర్థికశాఖమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సివిల్‌సప్లయ్ శాఖపై బడ్జెట్ ప్రిపరేషన్ సమావేశం శనివారం సెక్రటేరియట్‌లో జరిగింది. ఈ సమావేశంకు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరై 2024-25 సంవత్సరానికి గత ప్రభుత్వ కారణంగా జరిగిన రూ. 11వేల కోట్ల నష్ఠం పూడ్చుకోవడంతో పాటు బకాయి చెల్లించడానికి వీలుగా బడ్జెట్ కేటాయింపులు వుండాలని ప్రతిపాదిం ≫9

# 'మత్తు' ఎక్కితే బతుకు చిత్తు!


శనివారం సీజ్ చేసిన ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లు

### ప్రైవేటు ఆసుపత్రిలో ప్రమాదకర మత్తు ఇంజక్షన్ల దందా

### హైదరాబాద్‌లోని ఆసుపత్రి చైర్మన్, డైరక్టర్ సహా ఐదుగురి అరెస్టు

### టి.నాబ్ దాడుల్లో 57 ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లు స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** టీబి, హెచ్ఐవి, హెర్నియా సహా పలు రకాల దీర్ఘకాల జబ్బులతో బాధపడుతున్న రోగులకు మత్తుద్వారా ఉపశమనం కోసం వాడే పెంటానిల్ మత్తు ఇంజక్షన్లను డ్రగ్స్ దందాగా మార్చిన ఓ ప్రైవేటు ఆసుపత్రి బాగోతాన్ని తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) రట్టు చేసింది. ఈ సందర్భంగా సదరు ఆసుపత్రి చైర్మన్, డైరక్టర్ సహా ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు 57 ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా శనివారం మీడియాకు వెల్లడించారు. మొహదీపట్నంలోని ఓఆసుపత్రి నుంచి దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే రోగులకు ఉపశమపంకోసం వాడే ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్ ఒక రకంగా డ్రగ్స్‌తో సమానం. ఈ ఇంజక్షన్ తీసుకున్న వారు కొన్ని గంటల పాటు మత్తులో వుండడంతో నిద్రపోతారు.

దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికి వీటిని వైద్యులు ఇస్తుంటారు. ఈ ఇంజక్షన్ ఎన్‌డిపిఎస్ పరిధిలో వస్తుండడంతో దీని క్రయ విక్రయాలన్నీ ఎన్‌డిపిఎస్ అధికారుల అనుమతితోనే జరగాల్సి వుంటుంది. ఎన్‌డిపిఎస్ అధికారుల సిఫార్సుతో డ్రగ్స్ కంట్రోల్ బోర్డు జారీచేసే లైసెన్స్ ద్వారానే ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్ల క్రయ విక్రయాలను ఫార్మా కంపెనీలు జరపాల్సి వుంటుంది. ఇదే సమయంలో వీటిని వాడుతున్న ఆసుపత్రుల యాజమాన్యాలు ఈ ఇంజక్షన్లను తీసుకునే రోగుల వివరాలు సమగ్రంగా వుంచాల్సి వుంటుంది. అయితే మెహదీపట్నంలోని ఓ ఆసుపత్రి యాజమాన్యం ఎన్‌డిపిఎస్ నుంచి ≫9

# నకిలీ మందులతో కడతేరుతున్న జీవితాలు

నాగమణీంద్ర పల్లాపు

ఆరోగ్యమే మహాభాగ్యం. కుటుంబం ఆరోగ్యంగా ఉంటే.. దేశం ఆరోగ్యంగా ఉంటుందనే నానుడి ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మనిషి జీవితంలో తాను సంపాదించే దాంట్లో సగానికిపైగా తన ఆరోగ్యరక్షణ కోసం ఖర్చు చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం కొనసాగుతున్న జీవన విధానంలో ఇది ఇంకాస్త పెరిగి మనిషి సంపాదనలో సుమారు 60నుంచి 70శాతం వరకు వైద్యఖర్చుల కోసమే చేయాల్సి వస్తుంది. అయితే ఆరోగ్యం కోసం చేస్తున్న ఖర్చులో ఎక్కువ శాతం మందుల కోసం ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. మందులు కూడా నాణ్యమైన మందులు అమ్ముతున్నారా? అంటే అదీ కూడా లేదు. నాసిరకం మందులు, కల్తీ మందులతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. నాసిరకం, కల్తీ మందుల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. ఆ మందులతో వారి రోగాలు నయం కాకపోగా కొత్త రోగాలు వస్తున్నాయి. నాసిరకం, కల్తీ మందులు ఎక్కడో ఒకచోట పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా వీటి ప్రభావం ఉంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో వీటి ప్రభావం ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో సైతం ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందుల్లోనే నాసిరకం ముందులు సరఫరా అయినట్టు తేలడంతో లెఫ్టినెంట్ గవర్నర్ సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారు. అందరికీ ఆరోగ్యం అనేది ఎన్నో దశాబ్దాలుగా చెబుతున్నప్పటికీ అది సాధ్యం కావడం లేదు. ప్రజలందరికీ ఉచితవిద్య, ఉచిత వైద్యం అందించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తూనేఉన్నాయి. తరువాతఆ పార్టీలు అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని అమలు చేయడంలో మాత్రం చిత్తశుద్ధి ఉండదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటింది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించలేకపోతున్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇది సాధ్యం కాలేదు. ఇప్పటికీ ఇండియాలో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. దేశంలోని నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లోదాదాపు70 శాతం పైగా మందుల కొనుగోళ్లకు ఖర్చు చేస్తున్నారు. ఈ మందుల్లో కూడా నాసిరకంగ, కల్తీ మందులు జనారోగ్యాన్ని పతనావస్థకు చేరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 25వేల రకాలకుపైగా మందులు ఉంటే అదేస్థాయిలోనో రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం, నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళికతో మార్కెట్‌లోకి ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీ ఇన్నీకావు. గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. నకిలీ మందులు రాను రాను పెరిగిపోతున్నాయి. వాటి ద్వారా జబ్బులు నయం కాకపోగా ఇతర కొత్త సమస్యలు వస్తున్నాయి. నకిలీ, కల్తీ మందులు ఇండియాలో 10శాతానికిపైగా ఉండవచ్చని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్యసంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న నకిలీ, కల్తీ మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని డబ్ల్యూహెచ్‌వో హెచ్చరించింది. అయినప్పటికీ ఇలాంటివి ఇప్పటికీ తగ్గడం లేదు సరికదా.. ఇంకా పెరుగుతున్నాయి. ఆ మధ్య కాలంలో ఉత్తరాఖండ్ నుంచి హైదరాబాద్‌కి వచ్చిన దాదాపు రూ. 20 లక్షలకుపైగా నిల్వచేసిన మందులు పట్టుబడ్డాయి. గత నెలలో ఖమ్మం జిల్లాలోదాదాపు రూ.ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. రెగ్యులర్‌గా కల్తీ.నకిలీ మందులు పట్టుబడుతూనే ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో నకిలీమందులు యధేచ్ఛగా అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లోనైతే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయ్యేమందుల్లో సైతం నాసిరకం,కల్తీ మందులు ఉన్నట్టు బయటపడింది. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్ననకిలీ, కల్తీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇండియా నుంచి ఇతర దేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ,నాసిరకం మందులుఉండటంతో దేశ ప్రతిష్ట ప్రశ్నార్థకంగా మారుతుంది. నకిలీ మందులవల్ల జబ్బులు తగ్గక పోవడంతోపాటు వైద్యుడి వైఫల్యమా? లేకపోతే ఉపయోగించిన మందులు కారణమా? తెలియక ఇటు రోగులు తాను రాసిచ్చిన మందులతో రోగం తగ్గకపోవడంతో ఇటు వైద్యులు ఏమీ చేయాలో తెలియక రోగులు డాక్టర్లను మార్చుతుంటే.. వైద్యులు ఇతర పరీక్షలను రాయాల్సిన పరిస్థితుల్లోకి నెట్ట బడుతున్నారు. ఇలా ఇతర మందులతోపాటు ఔషధాలను పదేపదే మార్చుతుండటంతో రోగులఆరోగ్యం ఇంకా దెబ్బతింటుంది. ఇక తెలంగాణ రాష్ట్రానికి వస్తే హెల్త్‌హబ్‌గా మార్చామని గత ప్రభుత్వం గొప్పగా చెప్పింది. వాస్తవంగా గత బీఆర్‌ఎస్ చెప్పిన విషయంలో ఒకటి మాత్రం నిజం తెలంగాణలో సుమారు 580 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఫార్మా కంపెనీలు లేవు. అందులో మాత్రం నంబర్‌వన్‌గా తెలంగాణ రాష్ట్రంఉంది. తెలంగాణ రాష్ట్రం మందులతయారీలో మొదటి స్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతాలోపం లేకుండా ఎన్నిరకాల మందులు తయారువుతున్నాయి, వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులుతోపాటు కల్తీమందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటి ని అధిగమించాలంటే అధికారులను ఎక్కువసంఖ్యలో నియ మించాల్సి ఉంటుంది. అందుకు ఇటు కేంద్రంతోపాటు.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగాలేవు. తెలంగాణలో సుమారు 560 ఫార్మాకంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔష ధాలు వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తిచేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. 20ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28 మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనికీ చేయడానికి అవసరం ఉంటారు. అలాగేరాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులున్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ఇన్‌స్పెక్టర్లే. ప్రతి 100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారిఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపుల ను తనిఖీచేయడానికి 360మంది అధికా రులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటేప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనేఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు, మెడికల్ షాపులను తనిఖీలుచేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71మంది మాత్రమే అధికారులు ఉన్నారు. అయితే ఇక్కడ ఒక మంచిపరిణామం చోటు చేసుకుంటుంది. అదేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులకు అవసరమైన మందులకోసం ప్రభుత్వం టెండర్లను పిలుస్తుంది. టెండర్లలో పాల్గొని టెండర్లను కైవసం చేసుకున్న కంపెనీలనుంచి తయా రయ్యే మందులనాణ్యతను మాత్రంఅధికారులుపక్కాగా అమలు చేస్తున్నారు. ఇంకో విషయం అధికారులు మందుల తయారీకంటేముందే సంబంధిత ఫార్మా కంపెనీలనుంచి శాంపిల్స్ ను సేకరించాలి. వాటిని ల్యాబ్‌లో పరీక్షించాలి. పరీక్షించిన అనంతరమే ఆయామందుల ఉత్పత్తినిచేపట్టాల్సి ఉంటుంది. ఇదంతా జరగడానికి నెలపడుతుంది. కానీ ఈప్రక్రియ జరగడం లేదు. ఇందుకు కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోపరీక్షలను నిర్వహించే ల్యాబ్‌కూడా ఒక్కటేఉంది. ఆ ఒక్కల్యాబ్‌లో అన్నిమందులకు టెస్టులను చేయాలంటే సమయం పట్టే అవకాశం ఉంది. ఏమైనా దేశంతోపాటు రాష్ట్రాల్లోనూ నకిలీ,కల్తీ మందుల ను అరికట్టి ప్రజలఆరోగ్యాన్ని కాపాడాలని కోరుకుంటున్నారు. ●



తెలంగాణ రాష్ట్రం మందుల తయారీలో మొదటిస్థానంలో ఉంది. ఇందుకు సంతోషించాల్సిందే. అయితే తయారవుతున్న మందుల్లో నాణ్యతా లోపం లేకుండా ఎన్ని రకాల మందులు తయారువుతున్నాయి.. వాటి మూలంగా ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రంలో నకిలీ మందులతోపాటు కల్తీ మందులను అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతుందనే విమర్శలు ఉన్నాయి. కేవలం తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఈ లోపం ఉందని ప్రభుత్వాలు నర్మగర్భంగా ఒప్పుకుంటున్నాయి. అయితే వాటిని అధిగమించాలంటే అధికారులను ఎక్కువ సంఖ్యలో నియమించాల్సి ఉంటుంది. అందుకు ఇటు కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సిద్ధంగా లేవు. తెలంగాణలో సుమారు 560 ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వాటిలో వందల సంఖ్యలో ఔషధాలు వేలు, లక్షల మేరకు ఉత్పత్తి అవుతాయి. అయితే ఫార్మా కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న మందులన్నింటినీ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. 20 ఫార్మా కంపెనీల తనిఖీకి ఒక అధికారి అవసరం ఉంటుంది. అంటే సుమారు 28మంది అధికారులు ఫార్మా కంపెనీలను తనిఖీ చేయడానికి అవసరం ఉంటారు. అలాగే రాష్ట్రంలో 36వేల మెడికల్ షాపులు ఉన్నాయి. వాటిని తనిఖీలు చేయాల్సింది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లే. ప్రతి100 మెడికల్ షాపులను ఇన్‌స్పెక్షన్ చేయడానికి ఒక అధికారి ఉండాలి. రాష్ట్రంలోని మెడికల్ షాపులను తనిఖీ చేయడానికి 360మంది అధికారులు అవసరం అవుతారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం కేవలం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ప్రభుత్వం మంజూరు చేసిన పోస్టుల్లోనే ఇంకా 18 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే వాస్తవంగా మొత్తం ఫార్మాకంపెనీలు,మెడికల్ షాపులను తనిఖీలు చేయాలంటే 388 మంది అధికారులు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 71 మంది మాత్రమే అధికారులు ఉన్నారు.

# ‘అయోధ్య’ కాండ..

ఎ.వి.వి ప్రసాద్

అందరి దృష్టి అయోధ్యపైనే.. అన్నిదారులు ఆయోధ్య వైపే.. అన్నట్లుగా సాగుతోంది. అను కూలమో, ప్రతికూలమో, ఏదైనా గానీ అందరినోట అయోధ్య పాటే వినబడుతోంది. ఎవరి వాదం వారికి ఉండవచ్చు. దానికి జనామోదం ఎంత వరకు ఉంటుందనే ఆలోచన లేకుండా విమర్శించేవారూ ఉండవచ్చు, లేక పూనకం వచ్చినట్లుగా మతపరమైన వ్యాఖ్యలు చేసేవారూ కనిపించవచ్చు. ఏమైనా గానీ ‘అంతా రామమయం’ అన్నట్లుగా సాగిపోతోంది. అయోధ్యలో ‘రామ్ లల్లా’ ప్రాణప్రతిష్ఠకు మహూర్తం దగ్గరకొచ్చింది. 22వ తేదీ సోమవారం (రేపు) ఆ పుణ్యకార్యం జరిపించడానికి ప్రధాని మోడీ నుంచి ధార్మిక ఆచార్యుల దాకా అంతా సిద్ధమైపోయారు. గత వారం రోజులుగా అయోధ్య ప్రాంతమంతా పూర్తి ధార్మిక వాతావరణంలోకి మారిపోయింది. ఎక్కడ విన్నా ‘జై శ్రీరామ్’ నినాదాలే. ఎంతమంది, ఎన్నివేల మంది వచ్చినా ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదిత్యనాథ్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎన్ని చేసినా, ఏదో ఒక లోటుపాట్లు కనిపించక తప్పదు. ముఖ్యమంత్రి, అధికారులు ఎన్ని ప్రకటనలు చేస్తున్నా వేలు కాదు లక్షల సంఖ్యలో ప్రజలు అయోధ్య చేరుతూనే ఉన్నారు. వారందరు స్వయంగా వీక్షించలేకపోవచ్చు. కానీ ఆ సమయానికి ఆ ప్రదేశంలో ఉన్నామనే సంతృప్తి కలగాలని కాబోలు. ప్రభుత్వం వద్దంటున్నా భక్తులు, ఆధ్యాత్మిక అభిమానులు తండోపతండాలుగా వస్తూనే ఉన్నారు. రైళ్లు, బస్సులు, విమానాలు, ఇతర రవాణా సౌకర్యాలకు ఇది ఒక ‘పెద్ద పండుగ’ లా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు. పర్యాటకపరంగా చూస్తే ప్రారంభానికి ముందే అయోధ్య కొన్ని వందల కోట్ల ఆదాయం సృష్టించి పెడుతోంది రాష్ట్ర ప్రభుత్వానికి. ఇక ఆ తర్వాత! యోగి ఆదిత్యనాథ్ మాటల్లోనే చెప్పాలంటే అయోధ్య మరో వాటికన్ సిటీ అవుతుందేమో! వర్తమాన విషయం వందలు, వేల సంవత్సరాల చరిత్రగా మారాలంటే ‘రాముడు’ వంటి పాత్ర ప్రతికాలంలోను అవసరమే అనిపిస్తుంది. జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రతి శతాబ్దంలోను అటువంటి మహనీయులు కనీసం ఒకరిద్దరైనా కనిపిస్తుంటారు. గాంధీజీ, అంబేద్కర్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రశస్తి పొందిన వ్యక్తులు కూడా అటువంటివారే. అలాగే ఒక మండేలా, మార్టిన్ లూథర్‌కింగ్ వంటివారు కూడా పదికాలాలు నిలిచి ఉండేవారే. ఏమతం, ఏదేశం అన్నది ప్రధానం కాదు. భూమిపై ఎంత శాతం ప్రజలను ఎన్నికాలాలపాటు ప్రభావితం చేస్తున్నారన్నదే ముఖ్యం. ఆప్రకారం చూస్తే శ్రీ రాముడు మన పురాణాల ప్రకారం కొన్ని యుగాలుగా భారతీయులనే కాదు, ప్రపంచంలోని కొన్ని కోట్ల మందిని ప్రభావితం చేస్తున్న మహనీయుడే. కానీ అనేకానేక కారణాల వల్ల ఆయన జన్మభూమి ఎంతో వివాదాస్పదమైంది. అయోధ్యలో మొఘల్‌రాజు 1528లో బాబ్రి మసీదును నిర్మించడానికి ముందు వరకు అక్కడ శ్రీరాముని విగ్రహం మాత్రమే ఉన్నట్లు చెబుతారు. తర్వాత వివాదాలు మొదలైన కారణంగా 1843లో ఆ ప్రదేశం చుట్టూఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 1949లో ఆ మసీదులోనే రాముని విగ్రహం ఉన్నట్లు గుర్తించారు. 1950లో మొదటిసారి ఫరీదాబాద్ సివిల్ కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. అప్పటికి స్వాతంత్ర్యం వచ్చింది గనుక రామమందిరం తిరిగి హిందువులకు లభించాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో వ్యక్తమైంది కూడా. అప్పటి నుంచి ‘న్యాయ పోరాటం’ నిర్విరామంగా సాగింది. మూడున్నర దశాబ్దాల పాటు జరిగిన ఆందోళన తర్వాత అక్కడ హిందువుల ప్రార్థనలకు కూడా ఫరీదాబాద్ కోర్టు అనుమతించింది. ఆ తర్వాత 1992లో మసీదును కూల్చిన ఉదంతం, 2002లో గుజరాత్‌లోని గోద్రాలో చెలరేగిన అల్లర్లు, 2వేలుపైగా మరణాలు, 2010లో మూడు భాగాలుగా వివాదాస్పద భూమి విభజనకు కోర్టు తీర్పు, 2011లో అలహాబాద్ కోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే, మరింతగా సాగిన విచారణల తర్వాత చివరికి 2019లో రామమందిరానికి భూమిని కేటాయిస్తూ సుప్రీంకోర్టు తీర్పు, 2020లో మందిర నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన అంతా ఒక సుదీర్ఘ చరిత్ర. ఎన్నో అవరోధాలు, మరెన్నో అవాంతరాలు దాటి మొత్తానికి బాలరాముని ప్రతిష్ఠ దాకా వచ్చింది. ఎందుకోఏమో! గతంలో రామజన్మభూమికి అనుకూలంగా మాట్లాడిన కొందరు ‘ఆధ్యాత్మిక ప్రముఖులు’ తీరా ముహూర్తం పెట్టేసరికి అభ్యంతరాలు పెట్టడం కొంచెం ఆశ్చర్యం కలిగిస్తోంది. అందరు పీఠాధిపతులకు సమానంగానే ఆహ్వానాలు వెళ్లినా,‘కొందరు’ మాత్రం అలుకబూనడం మరింత ఆశ్చర్యం కలిగించే విషయం. రామమందిర ప్రాణప్రతిష్ఠ విషయంలో ఇద్దరు శంకరాచార్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయడం గత రెండు వారాలుగా ఎక్కువ చర్చనీయాంశంగా మారింది. అయితే మరో ముగ్గురు శంకరాచార్యులు ఈ కార్యక్రమంపై హర్షాన్ని, పూర్తిమద్దతును ప్రకటించారు. దీనితో అత్యున్నత ధార్మిక పీఠాలను అధిరోహించే వారిలో కూడా విభేదాలు, వివాదాలు ఉంటాయనే విషయం బహిర్గతమైంది. శృంగేరి, ద్వారక, కంచి పీఠాధిపతులు శ్రీరామ ప్రాణప్రతిష్ఠను పూర్తిగా సమర్థించడంతో వివాదం తాత్కాలికంగా శాంతించినా, మందిర ప్రారంభం తర్వాత మళ్లీ చెలరేగకుండా శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ‘తగిన జాగ్రత్తలు’ తీసుకోవడం అవసరం. ఎన్నో వాదాలు, వివాదాలు దాటి అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠకు తరుణం రానేవచ్చింది. చివరికి పుష్యమాసంలో ప్రారంభం ఏమిటంటూ దానిని కూడా వివాదం చేయడానికి కొందరు ప్రయత్నించారు. అయితేముహూర్తం ఎంత గొప్పదో పండితులు వివరించడంతో ఆ వివాదం కూడా సద్దుమణిగింది. ఇకవివాదాలు రాకుండా,లేకుండా జాగ్రత్తలుతీసుకోవాలి. అయోధ్యలో శ్రీరామ విగ్రహ పునఃప్రతిష్ఠ ప్రతిఒక్క భారతీయునికి ఆనందం కలిగించే విషయమే. ఈ అయోధ్య కాండను ‘సుందర కాండ’ గానే ఉంచితే మరోచక్కని చరిత్ర నమోదవుతుంది. ●



అయోధ్య మందిరం

# ట్రంప్ కోసమే తప్పకున్న వివేక్!

గన్ని మోహన్

ప్రపంచదేశాల ఫోకస్ అంతా ఇప్పుడు అమెరికా అధ్యక్ష ఎన్నికలపైనే ఉంది. డెమొక్రాట్ల అభ్యర్థిగా జోబైడెన్ కమలా హ్యారిస్‌లజోడీ మళ్లీ పోటీచేస్తుందా అన్న చర్చలతోపాటు గ్రాండ్‌ఓల్డ్‌పార్టీ(జిఒపి) రిపబ్లికన్ల పార్టీ అభ్యర్థిగా మళ్లీ పోటీలోకి దిగిన డొనాల్డ్ జేమ్స్ ట్రంప్‌పైనే ఎక్కువ చర్చలు జరుగుతున్నాయి. ట్రంప్‌పై అనేక విచారణలుజరుగుతున్నా అన్నింటినీ సావధానంగా ఎదుర్కొంటూ వస్తున్నట్రంప్ ఈసారి అధ్యక్షఎన్నికల్లో పోటీకి సైఅంటున్నారు. బరిలో భారతీయ సంతతికి చెందిన వివేక్ రామస్వామి, సౌత్‌కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హాలే వంటి వారితోపాటు మరికొందరు వృద్ధనేతలు, యువత కూడా పోటీకి సైఅంటున్నారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకువచ్చిన వివేక్ రామస్వామి ఒక్కసారిగా తాను పోటీనుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి రిపబ్లికన్ అభ్యర్థిగా ట్రంప్‌కే మద్దతు ఇస్తానని ప్రకటించి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేసారు. అధ్యక్ష ఎన్నికల రేసులో నాలుగోస్థానానికి వచ్చిన వివేక్ ఒక్కసారిగా ట్రంప్‌కే మద్దతు పలకడం ఇతర అభ్యర్థులను కూడా కలవరపరిచింది. అమెరికా సంతతికి చెందిన నాయకులే అమెరికా అధ్యక్ష బరిలో ఉండాలని ప్రజలు కోరుతున్నారని, అంతే కాకుండా ట్రంప్ పాలనపట్ల కూడా ప్రజలు సానుకూలంగా వ్యవహరించారని ఆయన చెపుతూ వచ్చారు. రెండుసార్లు ఆయనపై పదవీచ్యుతి తీర్మానాలు ఎదురయినా మొక్కవోని ధైర్యంతో ఆయన ముందుకు వెళ్లారని వివేక్ నమ్మకం. ఇపుడు ట్రంప్‌పై ప్రధానంగా గత అధ్యక్ష ఎన్నికల్లో క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసు వెంటాడుతోంది. తనపార్టీ మద్దతుదారులను ట్రంప్ రెచ్చగొట్టి విధ్వంసాలకు తెరలేపారన్నది ఆయనపై ప్రధాన అభియోగాలు. ఓపక్క విచారణలు ఎదుర్కొంటున్నా తానెక్కడా తగ్గేదిలేదని చెపుతున్న ట్రంప్‌కు ఇపుడు వివేక్ మద్దతుగా నిలవడంపైనే సర్వత్రా చర్చనడుస్తోంది. అంతేకాకుండా పోటీకి బరిలో నిలిచిన ఇతర రిపబ్లికన్ అభ్యర్థులు రాన్ డిశాంటిస్, నిక్కీ హ్యాలేలను కూడా పోటీనుంచి తప్పుకుని ట్రంప్‌కు లైన్ క్లియర్ చేయాలన్న సూచనలు విజ్ఞప్తులు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తాను ఎన్నికైతే కఠిన వలస వ్యవస్థవిధానాలు అమలుకు తెస్తామని, సామూహిక వలసలు అరికట్టడం, జన్మతఃపౌరసత్వహక్కును రద్దుచేస్తామని కూడా ప్రకటించారు. ఒబామాకేర్ ఆరోగ్యబీమాను రద్దు చేస్తామని, చైనాతో వాణిజ్యంపై కఠిన ఆంక్షలు కూడా అమలుకు తెస్తామని ప్రకటించారు. ఇప్పు డు అధ్యక్ష రేసులో నిక్కీ హేలితోపాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్‌డిశాంటిస్‌కూడా ముందుకువస్తున్నా రు. ఇక డెమొక్రట్లపరంగా 81ఏళ్ల బైడెన్‌తోపాటు మరికొందరు ఉన్నారు. డీన్‌ఫిలిప్స్ యుఎస్ కాంగ్రెస్‌కు మిన్నెసోటా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మారియాన్నే విలియమ్సన్,రాబర్ట్ ఎఫ్ కెన్నెడీ జూనియర్, కార్నెటల్ వెస్ట్,జిల్‌స్టీన్ తదితరులున్నప్పటికీ ప్రచారంపరంగా ఎక్కువగా వివేక్ రామస్వామి, నిక్కీ హేలీ, రాన్‌డిశాంటిస్‌లపేర్లే విని పించాయి. ఇప్పుడు వివేక్ రామస్వామి తప్పు కుంటున్నట్లు ప్రకటించడంతో డొనాల్డ్ ట్రంప్ అందరినీ వెనక్కినెట్టి అగ్రస్థానంలోకి దూసుకు వచ్చారు. వివేక తప్పుకోడానికి కూడా పలు కార ణాలు చెపుతున్నారు. ప్రచారం మొత్తం ఉన్నది ఉన్నట్లు కుండబద్దలుకొట్టినట్లు చెపుతూ వచ్చారు. అమెరికా మొట్టమొదట దేశభక్తుడే శ్వేతసౌధంలోకి రావాలన్నది అమెరికన్ల ప్రధానకలగా ఉందని భావించారు. తన ప్రచారంలో తమకు ఎవరు అధ్యక్షుడుగా కావాలన్నది బిగ్గరగా అరిచి మరీ తనకు స్పష్టం చేసారని, అందువల్లనే తాను తన ప్రచారాన్ని విరమించి డొనాల్డ్‌జేమ్స్ ట్రంప్‌కే మద్దతు నిస్తున్నట్లు తన సోషల్‌మీడియా ఖాతాలో ప్రకటించారు. ఒకప్పుడు ప్రచారంలో వివేక్ తాను ఎన్నికైన పక్షంలో ట్రంప్‌పై నమోదయిన అన్ని అభియోగాలను క్షమిస్తానని, శ్వేతసౌధంలోకి వచ్చిన మరు సటి రోజుననే ట్రంప్‌పై అభియోగాలు కొట్టి వేస్తానని చెప్పుకుంటూ వచ్చారు. అధ్యక్షబరిలో అభ్యర్థులయితే ఉన్నారు కానీ వచ్చే సంవత్సరం ఎన్నికలరేసులో తమతమ విధి విధానాలు ఎవ్వరూ ఇప్పటివరకూ స్పష్టం చేయలేదు. సరిహద్దుల్లో వలసలు అరికడతామని, మెక్సికో సరిహద్దుల్లో మరింత కఠినంగా వ్యవహరిస్తామని రెండే రెండు అంశాలు చెపుతూ వస్తున్నారు. ఎన్నికలకు మరింతగా వ్యవధి ఉన్నప్పటికీ బరిలో ఉన్న అభ్యర్థులు హఠాత్తుగా తప్పుకోవడంపైనే ఇపుడు రిపబ్లికన్ పార్టీ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికాలో స్థిరపడిన భారతీయ సంతతికి చెందిన వ్యాపారవేత్తగా వివేక్‌రామస్వామికి మంచి పేరుంది. ప్రచారంలో ముందు నుంచి పతాకస్థాయిలో దూసుకువచ్చిన రామస్వామి హఠాత్తుగా పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం వెనుక ట్రంప్ రాజకీయ వ్యూహం ఏమిటన్నదే అంతు బట్టకుండా ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్ని కల్లో ఎక్కువభాగం రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్యనే గట్టిపోటీ జరుగుతుంది. అమెరికాలోని లోవ రాష్ట్రంనుంచి జరిగే అధ్యక్ష ఎన్నికల శ్రీకారం జరుగుతుంది. ఇక్కడి నుంచే రిపబ్లికన్ల అభ్యర్థుల్లో ట్రంప్‌కు ఎక్కువ సూచనలు కనిపించడంతోనే వివేక్ పోటీనుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ప్రపంచదేశాలన్నింటికీ అమెరికాలో జరిగే అధ్యక్ష ఎన్నికలు అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశాలుగానే కనిపిస్తాయి. ఏడాది వ్యవధి ఉన్నప్పటికీ ఇప్పటినుంచే రేసులో అభ్యర్థులు తమతమ అవకాశాలను మెరుగుపరుచుకునే కసరత్తుల్లో పడటంతో ఇపుడు మరింతగా ఆసక్తిని పెంచుతున్నాయి. ఈవారంలో హఠాత్తుగా వివేక్‌రామస్వామి వైదొలగడం ఇపుడు బరిలోని అభ్యర్థులకు మింగుడు పడకుండా ఉంది. ఇదంతా ట్రంప్ రాజకీయమేనని వారంతా బలంగా విశ్వసించడానికి వివేక్ వ్యాఖ్యలు కూడా ఒక కారణం అనిచెప్పొచ్చు. ●



వివేక్

# ఉచితాలతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందా?

ఐ.వి.మురళీకృష్ణ శర్మ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో రాష్ట్ర ప్రయోజనాలపై గొంతెత్తకుండా ఆంధ్రులకు అన్యాయం చేసిన రాజకీయ పార్టీలు ప్రత్యేక రాష్ట్రంలోనూ ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలతో కాకుండా తాత్కాలిక ఉచిత హామీలు, పథకాలతో రాష్ట్రాభివృద్ధిని తిరోగమన దిశలో నడిపిస్తున్నారు. రాష్ట్రరాజకీయ నాయకులు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా అధికారంలోకి వస్తే చాలన్నట్లు వ్యవహరిస్తున్నాయి పార్టీలు. రాబోయ 2024 అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు రాష్ట్రాభివృద్ధి కంటే గత రెండు పర్యాయాలు ఇచ్చినట్టే ఉచితవాగ్ధానాలతోనే ముందుకొస్తుండడంతో రాష్ట్రప్రజలు వీరి హామీలపై కొత్తేముందని పెదవి విరుస్తున్నారు. జగన్ ప్రభుత్వం పోవాలి. బైబై వైసిపి అంటూ టిడిపి -జనసేన కూటమి ఏపీలో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. వారు కోరుకున్నట్టే వైఎస్‌ఆర్‌సిపి స్థానంలో టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడితే జగన్ సర్కార్‌కు భిన్నంగా ప్రత్యేకంగా వీరేమిచేస్తారో అనే దానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం వీరిస్తున్న వాగ్దానాలు, హామీలు, పథకాలను చూస్తే అధికారంలో పార్టీమారడం తప్ప ప్రత్యేక ప్రయోజనాలేమున్నాయని రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తున్నారు. పీపుల్స్ పల్స్‌సంస్థ బృందం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ప్రజలు ఉచితం పేరెత్తితేనే మండిపడుతున్నారు. ఇంటింటికి పలు పథకాలతో డబ్బులు చేరుతున్నాయని చెబుతున్నారే కానీ, అందుకు పదింతలు నిత్యావసర ధరలు పెరిగాయని వారు ఆవేదన చెందుతున్నారు. మేము కష్టపడి పనిచేస్తాం, సోమరిపోతులను చేయకండి. మాకు ఉపాధి,అభివృద్ధి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాష్ట్రంలో పలు చోట్ల గతుకుల రోడ్లతో నడ్డివిరుగుతుందని ప్రయాణికులు భయపడుతున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయకపోవడంతో సాగునీరు అందక అన్నదాతలు కన్నీరు కారుస్తున్నారు. రాష్ట్రంలో కంటి ముందు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న అభివృద్ధి లేమి పరిస్థితుల మధ్య ఉచిత పథకాలు, హామీలంటేనే ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ప్రధానంగా తాత్కాలిక ఉచితాలను ప్రజలు కోరుకోవడం లేదు. వారి జీవితాలు బాగుపడడానికి శాశ్వత పరిష్కారాలను ఆశిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తేచాలని వేడుకుంటున్నారు. దీనికి భిన్నంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం టిడిపి-జనసేన కూటమి కూడా గతంలో వైఎస్‌ఆర్ సీపీ చేసినట్టే ఆకర్షణీయమైన పథకాలనే ప్రకటిస్తోంది. కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న టిడిపి భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ పేరుతో మహిళలకు నెలకు రూ.1500, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి, రైతులకు ఏడాదికి రూ.20వేలు సాయం వంటివరాలను ప్రకటించింది. మరోవైపు జనసేన ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి పేరుతో పేదలకు ఉచితంగా ఆరు సిలిండర్లు అందజేస్తామని ప్రకటించింది. తెలుగుదేశం 18ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500ఇస్తామనే హామీతో ఈ డబ్బుతోనే మా జీవితాలు గడుస్తాయా? మాకు జీవనోపాధి కల్పిస్తే గౌరవంగా బతుకుతామని అంటున్నారు. తెలంగాణలో ఇచ్చినట్టు మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి బదులు చార్జీలు తగ్గించి, సౌకర్యాలు కల్పిస్తే ఇంటిల్లిపాది సుఖంగా ప్రయాణం చేస్తామంటున్నారు. ఉచిత గ్యాస్ కంటే సిలిండర్ల కంటే రేటు తగ్గిస్తే చాలంటూన్నారు. జగన్ సర్కార్ పోటీపడి టిడీపీ -జనసేన కూటమి వరాలను కురిపిస్తోంది. ఇప్పటికే ఉచితాల ప్రకటనలో వైఎస్ ఆర్‌సీపీయే ఛాంపియన్‌గా నెంబర్ 1 స్థానంలో ఉంది. అయితే రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారా?అంటే నిస్సందేహంగా లేరని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. జగన్ సర్కారుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని గుర్తించిన టిడిపి -జనసేన కూటమి భిన్నంగా ఆలోచించకుండా మరోసారి ఉచిత హామీలను ముందుకు తెస్తోంది. అటువంటి ఉచితాలు, వరాలను వీరు కూడా మళ్లీ ప్రకటిస్తుంటే జగన్‌కు బదులు మీకెందుకు ఓటేయ్యాలి? అని ప్రజలు టిడిపి -జనసేన కూటమిని ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో పబ్బు గడుపుకొని బిచ్చమేసినట్లు ఉచితాలతో ఏపీ రాష్ట్రాభివృద్ధిని దశాబ్దకాలం వెనకకు నెడుతున్నారని ప్రజలు రాజకీయపార్టీలపై ఆగ్రహంగా ఉన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాకుండా ప్రజల గురించి, రాబోయే తరాల గురించి ఆలోచించాలని, ఉచితాలతో రాష్ట్రాన్ని దివాలా తీయొద్దని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. 2014లో ఇదే తరహాలో ఆచరణాత్మకం కాని హామీలిచ్చి చంద్రబాబు నాయుడు 2019లో బొక్కాబోర్లా పడ్డారు. 2019లో ఇలాంటి అసాధ్యమైన వరాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా వైపు నడిపించిందని, ఆంధ్రప్రదేశ్ మరో శ్రీలంకలా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుందని గగ్గోలు పెట్టిన ప్రతిపక్షాలు ఇప్పుడదే బాటలో నడవడం ఎవరిని మోసం చేస్తున్నట్టు..? గత రెండు పర్యాయాలు ఆకాశమే హద్దుగా రాజకీయ పార్టీ లిస్తున్న హామీలతో విసుగెత్తిన రాష్ట్ర ప్రజలు ఇక ఉచితాలు వద్దు రాష్ట్రాభివృద్ధి కావాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. జనసేన హామీ ఇచ్చినట్టు ప్రతి చేతికి ‘పని’ పథ కానికున్న ప్రాధాన్యతను గుర్తిస్తే ఉపాధితో పాటు వ్యవసాయ రంగం కూడా అభివృద్ధి పథంలో కొనసాగుతుంది. యువత వారి కాళ్లమీద వారు నిలబడేలా వారికి ఆర్థికసాయం అందిస్తూ చిన్న వ్యాపారులను ప్రోత్సహిస్తూ స్వయంగా ఉపాధి పొందే విధంగా చేస్తే ఎవరో వస్తారు ఏదో చేస్తారు. ఏదో ఇస్తారని ఎదురు చూడకుండా సొంతంగా సంపాదించుకుంటూ సుఖంగా ఉంటారు. ప్రయివేట్ సెక్టార్‌ను ప్రోత్సాహించి నూతనంగా పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తే ఉపాధికల్పనతో రాష్ట్రం కూడా పురోగతిలో ఉంటుంది. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. ఈచర్యలు తీసుకుంటే నిరుద్యోగ భృతివంటి ఆర్థిక భారమైన వరాల అవసరాలే ఉండవు. జనసేన చెప్పి నట్టు ‘పతి చేనుకు నీరు’ హామీని పరిశీలిస్తే సాగునీటి రంగానికి అధిక ప్రాధ్యానతనిచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయవచ్చు. చెరువులు, కుంటలు నిండేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. జనసేన ఇచ్చిన ఇలాంటి హామీలపై పార్టీలు దృష్టిసారించి పూర్తిస్థాయిలో అమలు చేస్తే అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను పస్తులు లేని రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా వెళ్లేవలసలను ఆపవచ్చు. రాష్ట్ర విభజనతో ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ప్రజలు బాధపడుతున్నారు. విభజనతో కష్టాల్లోఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అనుభవజ్ఞులైన చంద్రబాబునాయుడు గాడిన పెడుతారనిప్రజలు ఆశించి 2014లో అందలమెక్కిస్తే ఆచరణకానీ హామీలతో మరోసారి అధికారమే లక్ష్యంగా పాలనసాగించారు. చంద్రబాబు హయాంలో ఆశించిన మేరకు రాష్ట్రంఅభివృద్ధి కాకపోవడంతో అసంతృప్తిచెందిన ఆంధ్రులు 2019లో యువకుడైన జగన్‌కు ఒక్క చాన్స్ ఇచ్చారు. 2024లో మరోసారి పగ్గాలు చేపట్టడమే ధ్యేయంగా జగన్ కూడా ఉచితవరాలకే అధికప్రాధాన్యతిచ్చి రాష్ట్రఅభివృద్ధిని అటకెక్కించారు. అశాస్త్రీయమైన విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని తిరిగిపట్టాలపై ఎక్కించకుండా, దూరదృష్టి లేకుండా పోటీపడుతోంది. ఉచితాలతో అరచేతిలో స్వర్గంచూపిస్తూ రాజకీయనేతలు మమ్మల్ని ఇంతకాలం మాయమాటలతో వంచించారు. మీరిచ్చే తాత్కాలిక ఉచితాలొద్దు. మేమూ చెమటోడుస్తాం పరిశ్రమలు తీసుకురండి ఉపాధితోపాటు రాష్ట్రాభివృద్ధికి చేయిచేయి కలుపుదాం అని రాష్ట్రప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. బంగారు తెలంగాణ పేరుతో కెసిఆర్, స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో చంద్రబాబు అధికారంలోకి వచ్చినా తెలుగు ప్రజల బతుకులు బంగారమయం కాకపోగా వారి పరిస్థితులు పెనం పైనుండి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు గతంలోప్రజలచే తిరస్కరించబడ్డాయని అధికారం కోసం కాచుకొని కూర్చున్న టిడిపి-జనసేన కూటమి గుర్తించాలి. దీని నుండి వారు గుణపాఠాలు నేర్చుకోకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలతో కాకుండా తాత్కాలిక ఉపశమనాలతోనే ముందు కెళ్తే ఆంధ్రప్రదేశ్ మరోసారి రాజకీయ పార్టీల చేతిలో దగా పడడంతో పాటు భావితరాలకు కూడా తీవ్ర అన్యాయం జరగడం ఖాయం. ●



తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ భూసేకరణ శాఖ
జిల్లా కలెక్టర్ మెదక్ గారి కార్యాలయం

## ఫారం-VII

(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ 25 యొక్క సబ్ రూల్ (1) ప్రకారం)

**రూఢి ప్రకటన (DECLARATION)**

కలెక్టర్ కార్యాలయం ఫైల్ నెం.జి1/321/2019 తేది:12-01-2024

తెలంగాణ ప్రభుత్వము ఈ దిగువ నిర్దిష్ట పరిచిన మెదక్ జిల్లాలోని **శివ్వంపేట్** మండలంలోని **పెద్దగొట్టిముక్కుల** గ్రామములో ఉన్న భూమి సుమారు విస్తీర్ణం **ఎ. 74.29 గుంటలు** ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా **కాళేశ్వరము ప్రాజెక్ట్ కొండపోచమ్మ సాగర్ - సంగారెడ్డి కాలువ రీచ్-II బ్రాహ్మస్‌పల్లి గ్రామం పరిధిలో** శివ్వంపేట్ మండలం మెదక్ జిల్లా, సంగారెడ్డి కాలువ నిర్మాణం రీచ్-II కి.మీ. 37.00 జీడిపల్లి (గ్రా), మనోహరాబాద్ (మం) మెదక్ జిల్లా నుండి కి.మీ. 73.00 చిప్పలుర్తి (గ్రా), నర్సాపూర్ (మం), మెదక్ (జి) వరకు ఈ దిగువ భూమి అవసరం ఉన్నదని సేకరించుటకు నిర్ణయించినారు.

కావున మెదక్ జిల్లా **శివ్వంపేట్** మండలములోని **పెద్ద గొట్టిముక్కుల** గ్రామములోని ఉన్న భూమి సుమారు విస్తీర్ణము **ఎ.74.29 గుంటలు** గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారి నుండి భూసేకరణ నిమిత్తం రూఢి ప్రకటన చేయుబడుచున్నాము.

జిల్లా: మెదక్ మండలం:శివ్వంపేట్ గ్రామం:పెద్ద గొట్టిముక్కుల

ప్రభుత్వ భూమి / అస్సైండ్ భూముల వివరములు

| వరుస సంఖ్య | సర్వే నెం. | భూమి స్వభావము | భూమి రకం | భూమి సేకరణ చేయు విస్తీర్ణం | భూమి పట్టాదారు/అనుభవదారు/ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 14 |
| 1 | 22/ఈ/3 | ఖుష్కి | పట్టా | 0.02 | వంగ బ్రహ్మానందరెడ్డి తండ్రి మాధవ రెడ్డి | వంగ బ్రహ్మానంద రెడ్డి | వంగ బ్రహ్మానంద రెడ్డి | ఉషా నోల్లా | వంగ బ్రహ్మానంద రెడ్డి | |
| | మొత్తం | | | 0.02 | | | | | | |
| 2 | 24 అ | తరి | పట్టా | 0.01 | గోలిపల్లి నరసింహారెడ్డి తండ్రి మల్లా రెడ్డి (పట్టాదారు) వంగ బ్రహ్మానందరెడ్డి తండ్రి మాధవరెడ్డి కాస్తులోకలరు (అనుభవదారు) | చెరువు కట్ట | గోలిపల్లి నరసింహరెడ్డి | వాగు | హనుమంత రెడ్డి | |
| 3 | 24 అ/1/1 | తరి | పట్టా | 0.01¾ | వంగ వసజ భర్త బ్రహ్మానందరెడ్డి (పట్టాదారు) వంగ భాస్కర్ రెడ్డి తండ్రి మాధవరెడ్డి కాస్తులో కలరు (అనుభవదారు) | వంగ బ్రహ్మానంద రెడ్డి | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | భాస్కర్ రెడ్డి | |
| 4 | 24 అ/1/2 | తరి | పట్టా | 0.05¼ | వంగ సంధ్య రాణి భర్త భాస్కర్ రెడ్డి | వంగ బ్రహ్మానంద రెడ్డి | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | భాస్కర్ రెడ్డి | |
| | మొత్తం | | | 0.08 | | | | | | |
| 5 | 26 ఆ/2 | తరి | పట్టా | 0.05 | వంగ బ్రహ్మానందరెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి (పట్టాదారు) వంగ భాస్కర్ రెడ్డి తండ్రి మాధవరెడ్డి కాస్తులోకలదు (0.08) (అనుభవదారుడు) | వంగ బ్రహ్మానంద రెడ్డి | వంగ బ్రహ్మానంద రెడ్డి | ఉషా నోల్లా రాములు | వంగ బ్రహ్మానంద రెడ్డి | |
| | 26/ఇ/2అ | తరి | పట్టా | 0.02 | | | | | | |
| | 26/ఈ/2/2 | తరి | పట్టా | 0.01½ | | | | | | |
| | 26/ఉ/2/2 | తరి | పట్టా | 0.03 | | | | | | |
| | 26రు/3 | తరి | పట్టా | 0.03½ | | | | | | |
| 6 | 26ఆ/2/ఆ | తరి | పట్టా | 0.10 | వంగ కార్తీక్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డి | వంగ బ్రహ్మానంద రెడ్డి | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | భాస్కర్ రెడ్డి | |
| | 26/ఉ/3/1 | తరి | పట్టా | 0.03 | | | | | | |
| | 26 ఋ/2 | తరి | పట్టా | 0.04½ | | | | | | |
| | 26అ/1 | తరి | పట్టా | 0.05 | | | | | | |
| | 26ఇ/2/అ | తరి | పట్టా | 0.03 | | | | | | |
| | 26ఈ/2/1 | తరి | పట్టా | 0.01½ | | | | | | |
| 7 | 26 అ/2/అ | తరి | పట్టా | 0.03 | ఉషానోల్లా రాములు తండ్రి బాలయ్య | ఉషా నోల్లా రామయ్య | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | ఉషా నోల్లా రామయ్య | |
| 8 | 26 అ/4 | తరి | పట్టా | 0.03 | గోలిపల్లి ప్రభాకర్‌రెడ్డి తండ్రి ఉమారెడ్డి (పట్టాదారు) చంద్రోల్ల చంద్రయ్య తండ్రి బాలయ్య కాస్తులో కలరు (అనుభవదారులు) | రామయ్య | భాస్కర్ రెడ్డి | రామయ్య | రాములు | |
| | మొత్తం | | | 1.08 | | | | | | |
| 9 | 27 ఆ | తరి | పట్టా | 0.17 | వెంకట్రెడ్డిగారి వెంకట్ రామ్ రెడ్డి | ఉషా నోల్లా రామయ్య | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | ఉషా నోల్లా రామయ్య | |
| 10 | 27 ఆ/1 | తరి | పట్టా | 0.05 | గోలిపల్లి వీర రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (పట్టాదారు) చంద్రోల్ల చంద్రయ్య తండ్రి బాలయ్య కాస్తులో కలరు (అనుభవదారులు) | మ్యదరబోయిన ఆగేష్ | భాస్కర్ రెడ్డి | బింగి కృష్ణ హరి | భాస్కర్ రెడ్డి | |
| 11 | 27 ఇ/1 | తరి | పట్టా | 0.15 | ఉషానోల్లా రాములు తండ్రి బాలయ్య | ఉషా నోల్లా రామయ్య | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | ఉషా నోల్లా రామయ్య | |
| 12 | 27 ఆ/2 | తరి | పట్టా | 0.03 | గోలిపల్లి గోపాల్‌రెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (పట్టాదారు) బింగి కృష్ణ హరి తండ్రి రాజయ్య కాస్తులో కలరు (అనుభవదారులు) | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి పల్లి నరసింహరెడ్డి | |
| | మొత్తం | | | 01.00 | | | | | | |
| 13 | 29/1 | తరి | మాఫీ ఇనాం | 0.03 | ధస్తుగార్డ ఇనాం | భాస్కర్ రెడ్డి | మ్యదరబోయిన ఆగేష్ | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| 14 | 29 అ/2 | తరి | పట్టా | 0.03 | మ్యదరబోయిన మల్లయ్య తండ్రి శివరామయ్య | భాస్కర్ రెడ్డి | మ్యదరబోయిన ఆగేష్ | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| 15 | 29 అ/2 | తరి | పట్టా | 0.04 | మ్యదరబోయిన బుచమ్మ భర్త నర్సింహులు | భాస్కర్ రెడ్డి | మ్యదరబోయిన ఆగేష్ | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| 16 | 29 అ/1/1 | తరి | పట్టా | 0.01½ | మ్యదరబోయిన మల్లేష్ తండ్రి చంద్రయ్య | భాస్కర్ రెడ్డి | రోడ్డు | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| 17 | 29 అ/1/2 | తరి | పట్టా | 0.01¼ | మ్యదరబోయిన యాదమ్మ తండ్రి శంకర్ | భాస్కర్ రెడ్డి | రోడ్డు | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| 18 | 29 అ/1/3 | తరి | పట్టా | 0.01¼ | మ్యదరబోయిన ప్రభాకర్ తండ్రి చంద్రయ్య | భాస్కర్ రెడ్డి | రోడ్డు | భాస్కర్ రెడ్డి | రోడ్డు | |
| | మొత్తం | | | 0.14 | | | | | | |
| 19 | 37ఆ ఇఈ ఈఋ/1 | తరి | మాఫీ ఇనాం | 0.12½ | మాఫీ ఇనాం | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | భాస్కర్ రెడ్డి | భాస్కర్ రెడ్డి | |
| 20 | 37 ఆ1 | తరి | పట్టా | 0.07 | బింగి కృష్ణ హరి తండ్రి రాజయ్య | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | భాస్కర్ రెడ్డి | రోడ్డు | 2 బోర్, పైప్ లైన్ |
| 21 | 37 ఉ/1 | తరి | పట్టా | 0.11½ | ఉషానోల్లా రాములు తండ్రి బాలయ్య (పట్టాదారు) ముదును కుంతమ్మ భర్త దయాకర్‌రెడ్డి (0.07½) (అనుభవదారులు) | ఉషా నోల్లా ఆగేష్ | భాస్కర్ రెడ్డి | బింగి కృష్ణ హరి | భాస్కర్ రెడ్డి | |
| | మొత్తం | | | 0.31 | | | | | | |
| 22 | 38ఋ/1/1 | తరి | పట్టా | 00.04 | వెంకటిరెడ్డిగారి భూపతి రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి (పట్టాదారు) ముదును కుంతమ్మ భర్త దయాకర్‌రెడ్డి కాస్తులోకలదు (అనుభవదారులు) | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి పల్లి నరసింహరెడ్డి | |
| 23 | 38ఆ | తరి | పట్టా | 0.28 | బింగి కృష్ణ హరి తండ్రి రాజయ్య (పట్టాదారు) మ్యదబోయిన లక్ష్మి భర్త నర్సింహులు (0.03)కాస్తులో కలదు (అనుభవదారులు) | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి పల్లి నరసింహరెడ్డి | |
| | మొత్తం | | | 0.32 | | | | | | |
| 24 | 39ఆ | తరి | మాఫీ ఇనాం | 0.01 | మాఫీ ఇనాం | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి నర్సింహ రెడ్డి | |
| 25 | 39 ఆ1 | తరి | పట్టా | 0.01 | బింగి క్రిష్ణ హరి తండ్రి రాజయ్య | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి నర్సింహ రెడ్డి | |
| | మొత్తం | | | 0.02 | | | | | | |
| 26 | 40 ఇ1 | తరి | పట్టా | 1.01 | బింగి క్రిష్ణ హరి తండ్రి రాజయ్య | ఉషా నోల్లా రాములు | ఎం. ఆగేష్ | ఎం. శేకరయ్య | గోలి నర్సింహ రెడ్డి | 2 బోర్లు పైప్ లైన్ |
| | మొత్తం | | | 1.01 | | | | | | |
| 27 | 41అ | ఖుష్కి | పట్టా | 0.05 | గోలిపల్లి రవీందర్‌రెడ్డి తండ్రి పెంటరెడ్డి (పట్టాదారు) గోలిపల్లి ఉమా రాణి భర్త నరసింహారెడ్డి కాస్తులోకలదు (అనుభవదారులు) | చెరువు కట్ట | ఉమా రాణి | జి. ఆనంద్ రెడ్డి | బి. కృష్ణ హరి | |
| | మొత్తం | | | 0.05 | | | | | | |
| 28 | 42అ | ఖుష్కి | పట్టా | 0.04 | గోలిపల్లి నరసింహారెడ్డి తండ్రి మల్లారెడ్డి (పట్టాదారు) గోలిపల్లి ఉమా రాణి భర్త నరసింహారెడ్డి కాస్తులోకలదు (అనుభవదారులు) | చెరువు కట్ట | ఉమా రాణి | జి. ఆనంద్ రెడ్డి | బి. కృష్ణ హరి | |
| | మొత్తం | | | 0.04 | | | | | | |
| 29 | 43/ఆ/3 | తరి | పట్టా | 0.02 | గోలిపల్లి ఉమారాణి భర్త నరసింహరెడ్డి | చెరువు కట్ట | జి. ఆనంద్ రెడ్డి | గోలి పల్లి నరసింహ రెడ్డి | గోలి పల్లి నరసింహ రెడ్డి | |
| | 43అ ఆ/1 | తరి | పట్టా | 0.04 | | | | | | |
| | 43అ ఆ1 | తరి | పట్టా | 0.04 | | | | | | |
| 30 | 43/ఆ/2 | తరి | పట్టా | 0.01 | చాకలి రామమ్మ భర్త ఎల్లయ్య (పట్టాదారు) గోలిపల్లి ఉమా రాణి భర్త నరసింహారెడ్డి కాస్తులోకలదు (అనుభవదారులు) | చెరువు కట్ట | జి. ఆనంద్ రెడ్డి | గోలి పల్లి నరసింహ రెడ్డి | గోలి పల్లి నరసింహ రెడ్డి | |
| | మొత్తం | | | 0.11 | | | | | | |
| 31 | 44 ఇఈ ఋఎ/1/1 | యారి | మాఫీ ఇనాం | 0.27 | మాఫీ ఇనాం (1)గొల్లిపల్లి ఆనంద్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి (0.10) 2)గొల్లిపల్లి హన్మంతరెడ్డి తండ్రి రామ్ రెడ్డి (అనుభవదారులు) | రోడ్డు | గొల్లి పల్లి హనుమంత రెడ్డి | గొల్లి పల్లి హనుమంత రెడ్డి | వాగు | |
| 32 | 44 ఊ | ఖుష్కి | పట్టా | 0.11 | గొలిపల్లి నరసింహరెడ్డి తండ్రి మల్లా రెడ్డి | చెరువు కట్ట | గొలి పల్లి నరసింహ రెడ్డి | వాగు | గొలి పల్లి హనుమంత్ రెడ్డి | |
| | మొత్తం | | | 0.38 | | | | | | |
| 33 | 67 ఆ/1 | తరి | మాఫీ ఇనాం | 0.06 | మాఫీ ఇనాం గోలపల్లి నర్సింహ రెడ్డి తండ్రి అమ్మ దాస్‌రెడ్డి 0.03 మధర బోయిన రమేష్ తండ్రి కిష్టయ్య 0.03(అనుభవదారులు) | గొల్లి పల్లి నరసింహ రెడ్డి | రోడ్డు | గొలె పల్లి వెంకటమ్మా | రోడ్డు | 1 బోర్ |
| 34 | 67 ఈ/1 | ఖుష్కి | పట్టా | 0.16 | గొలిపల్లి ఆనంద్ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | రోడ్డు | గొలి పల్లి ఆనంద్ రెడ్డి | గొలి పల్లి వెంకటమ్మా | వాగు | |
| 35 | 67 ఈ | ఖుష్కి | పట్టా | 0.16 | గొలిపల్లి హన్మంత రెడ్డి తండ్రి రామ్ రెడ్డి | రోడ్డు | గొలి పల్లి హనుమంత్ రెడ్డి | గొలి పల్లి హనుమంత్ రెడ్డి | వాగు | |
| | మొత్తం | | | 0.38 | | | | | | |
| 36 | 68 ఇ/1 | ఖుష్కి | పట్టా | 0.23 | గొలిపల్లి నరసింహరెడ్డి తండ్రి అంబదాసు రెడ్డి | మంగ్య | మ్యదరబోయిన బిక్షపతి | గోలి పల్లి ప్రభాకర్‌రెడ్డి | గోలి పల్లి నరసింహరెడ్డి | పైప్‌లైన్ |
| | 68ఆ | ఖుష్కి | పట్టా | 0.24 | | | | | | |
| 37 | 68 ఆ | ఖుష్కి | పట్టా | 0.36 | గొలిపల్లి శ్రీమతి భర్త ప్రభాకర్ రెడ్డి | రోడ్డు | గొలి పల్లి స్వరూప | గొలి పల్లి ప్రభాకర్ రెడ్డి | చెరువు శికం | పైప్‌లైన్ |
| | మొత్తం | | | 2.03 | | | | | | |
| 38 | 69 అ/2 | ఖుష్కి | పట్టా | 0.04 | మ్యదరబోయిన బిక్షపతి తండ్రి మల్లయ్య | జి. నరసింహ రెడ్డి | రోడ్డు | జి. ప్రభాకర్ రెడ్డి | రోడ్డు | |
| 39 | 69 ఆ/1 | ఖుష్కి | పట్టా | 0.04 | మ్యదరబోయిన లక్ష్మి భర్త రమేష్ | జి. నరసింహ రెడ్డి | రోడ్డు | జి. ప్రభాకర్ రెడ్డి | రోడ్డు | |
| 40 | 69 ఈ/1 | ఖుష్కి | పట్టా | 0.16 | గొలిపల్లి నరసింహరెడ్డి తండ్రి అంబదాసు రెడ్డి | మంగ్య | గోలి పల్లి నరసింహరెడ్డి | జి. ప్రభాకర్ రెడ్డి | గోలి పల్లి నరసింహరెడ్డి | 1 బోర్, పైప్‌లైన్ |
| | 69ఈ/2/1 | ఖుష్కి | పట్టా | 0.16 | | | | | | |
| 41 | 69 అ/1 | ఖుష్కి | పట్టా | 1.30 | బానోత్ చాప్లి భర్త మంగ్య | బాల | జి. ప్రభాకర్ రెడ్డి | జి. ప్రభాకర్ రెడ్డి | మంగ్య | |
| 42 | 69 ఈ | ఖుష్కి | పట్టా | 0.03 | గోలిపల్లి స్వరూప భర్త రంగారెడ్డి | గోలి పల్లి మోహన్‌రెడ్డి | గోలి పల్లి సత్య నారాయణ | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | 1 మామిడి |
| 43 | 69 ఈ/2 | ఖుష్కి | పట్టా | 0.03 | గోలిపల్లి మోహన్‌రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి | గోలి పల్లి మోహన్‌రెడ్డి | గోలి పల్లి సత్య నారాయణ | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | |
| 44 | 69 ఈ/3 | ఖుష్కి | పట్టా | 0.03 | గోలిపల్లి సత్యనారాయణ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి | గోలి పల్లి మోహన్‌రెడ్డి | గోలి పల్లి సత్య నారాయణ | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | |
| 45 | 69 ఈ/3/1 | ఖుష్కి | పట్టా | 0.08 | గోలిపల్లి ప్రభాకర్‌రెడ్డి తండ్రి ఉమా రెడ్డి | గోలి పల్లి మోహన్‌రెడ్డి | గోలి పల్లి సత్య నారాయణ | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | గోలి పల్లి ప్రభాకర్ రెడ్డి | |
| 46 | 69 ఆ | ఖుష్కి | పట్టా | 0.04 | వాకిటి సరిత భర్త నరసింహ రెడ్డి | బాట | జి. ప్రభాకర్ రెడ్డి | వాకిట నరసింహ రెడ్డి | మంగ్య | |
| | మొత్తం | | | 3.11 | | | | | | |
| 47 | 73అ ఆఇ/1/1 | ఖుష్కి | పట్టా | 0.09 | పోతిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తండ్రి రంగారెడ్డి | సురేందర్ రెడ్డి | బాట | కోల్లూరి సరస్వతి | జి. స్వరూప | 1 బోర్ |
| | 73అ ఆఇ/1/2/3 | ఖుష్కి | పట్టా | 0.27 | | | | | | |
| | మొత్తం | | | 0.36 | | | | | | |
| 48 | 80 ఆ | ఖుష్కి | పట్టా | 2.25 | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | జిట్ట వీరేశం | 400 కెవి సబ్ స్టేషన్ | పోతారం నర్సింహులు | |
| | 80 ఆ/2 | ఖుష్కి | పట్టా | 1.02 | | | | | | |
| | మొత్తం | | | 3.27 | | | | | | |
| 49 | 25 91అ | ఖుష్కి | పట్టా | 0.04 | ఇటబోయిన కోమరయ్య తండ్రి బాలయ్య | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | కె. మల్లయ్య | కోమరయ్య | పైప్ లైన్ |
| | మొత్తం | | | 0.04 | | | | | | |
| 50 | 520 /అ1 | తరి | పట్టా | 0.04 | సింగిరెడ్డి ఎల్లారెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | 1 బోర్, పైప్ లైన్ |
| 51 | 520 /అ2 | తరి | పట్టా | 0.04 | సింగిరెడ్డి యుద్ధంరెడ్డి తండ్రి రామ్‌రెడ్డి | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | |
| 52 | 520 అఆ ఇఈ /1 | తరి | పట్టా | 0.24 | సింగిరెడ్డి వెంకటిరెడ్డి తండ్రి రంగారెడ్డి (పట్టాదారు) (1) సింగిరెడ్డి ఎల్లారెడ్డి తండ్రి రామ్‌రెడ్డి (0.02½) 2)సింగిరెడ్డి యుద్ధం రెడ్డి తండ్రి రామ్ రెడ్డి(0.02½) (అనుభవదారులు) | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | 1 బోర్ పైప్‌లైన్ |
| 53 | 520 అఆ ఇఈ /2 | తరి | పట్టా | 0.06 | సింగిరెడ్డి పద్మరెడ్డి భర్త మల్లారెడ్డి | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | |
| 54 | 520 అఆ ఇఈ | తరి | పట్టా | 0.01 | సింగిరెడ్డి లక్ష్మి భర్త నర్సరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి పద్మరెడ్డి భర్త మల్లారెడ్డి కాస్తులో కలరు (అనుభవదారులు) | చెరువు వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | |
| | మొత్తం | | | 0.39 | | | | | | |
| 55 | 522 అఆ ఇఈ /4 | ఖుష్కి | పట్టా | 0.01 | సింగిరెడ్డి వెంకటిరెడ్డి తండ్రి రంగా రెడ్డి | శంకర్ రెడ్డి | మల్లా రెడ్డి | సిద్ధి మల్లా రెడ్డి | సిద్ధి మల్లా రెడ్డి | |
| | మొత్తం | | | 0.01 | | | | | | |
| 56 | 542 | ఖుష్కి | పట్టా | 0.03 | సిద్ధి మల్లారెడ్డి తండ్రి కిష్టరెడ్డి | శంకర్ రెడ్డి | మల్లా రెడ్డి | సిద్ధి మల్లా రెడ్డి | సిద్ధి మల్లా రెడ్డి | |
| | మొత్తం | | | 0.03 | | | | | | |
| 57 | 543 ఆ/1 | ఖుష్కి | పట్టా | 0.04 | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి | మల్లా రెడ్డి | చెరువు వాగు | సిద్ధి మల్లా రెడ్డి | సిద్ధి మల్లా రెడ్డి | 1బోర్, పైప్‌లైన్ బావి |
| 58 | 543 ఆ/2 | ఖుష్కి | పట్టా | 0.05 | సింగిరెడ్డి శంకర్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి | మల్లా రెడ్డి | చెరువు వాగు | చంద్రా రెడ్డి | మల్లా రెడ్డి | |
| 59 | 543 ఆ/3 | ఖుష్కి | పట్టా | 0.04 | సింగిరెడ్డి చంద్రరెడ్డి తండ్రి సత్తిరెడ్డి (పట్టాదారు) 1)సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి (0.05) 2.సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (0.01) 3.సిద్ధి మల్లా రెడ్డి తండ్రి కిష్టరెడ్డి(0.04) (అనుభవదారు) | మల్లా రెడ్డి | చెరువు వాగు | చంద్రా రెడ్డి | మల్లా రెడ్డి | |
| | 543 ఇ | ఖుష్కి | పట్టా | 0.06 | | | | | | |
| 60 | 543 ఆ | ఖుష్కి | పట్టా | 0.06 | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి నారాయణరెడ్డి | కిష్ట రెడ్డి | శంకర్ రెడ్డి | బావి | సిద్ధి మల్లా రెడ్డి | 2 బోర్, పైప్ లైన్ |
| | మొత్తం | | | 0.25 | | | | | | |
| 61 | 544 అ/1 | ఖుష్కి | పట్టా | 0.01¼ | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి (పట్టాదారు) సిద్ది మల్లారెడ్డి తండ్రి కిష్ట రెడ్డి కలదు (అనుభవదారు) | సింగిరెడ్డి శంకర్ రెడ్డి | సింగిరెడ్డి మల్ల రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | |
| 62 | 544 అ/2 | ఖుష్కి | పట్టా | 0.01¾ | సింగిరెడ్డి శంకర్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి (పట్టాదారు) సిద్ది మల్లారెడ్డి తండ్రి కిష్ట రెడ్డి కలదు (అనుభవదారు) | సింగిరెడ్డి శంకర్ రెడ్డి | సింగిరెడ్డి మల్ల రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | |
| 63 | 544 అ | ఖుష్కి | పట్టా | 0.01 | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి నారాయణ రెడ్డి (పట్టాదారు) సద్ది మల్లారెడ్డి తండ్రి కిష్ట రెడ్డి కలదు (అనుభవదారు) | సింగిరెడ్డి శంకర్ రెడ్డి | సింగిరెడ్డి మల్ల రెడ్డి | సద్దిరెడ్డి మల్లా రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | |
| | మొత్తం | | | 0.04 | | | | | | |
| 64 | 545 అ/1 | ఖుష్కి | పట్టా | 0.00¾ | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తి రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | వాగు | మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | |
| 65 | 545 అ/2 | ఖుష్కి | పట్టా | 0.00½ | సింగిరెడ్డి శంకర్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి కాస్తులోకలదు (అనుభవదారు) | సింగిరెడ్డి మల్లా రెడ్డి | వాగు | మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | పైప్‌లైన్ |
| 66 | 545 అ/3 | ఖుష్కి | పట్టా | 0.00¾ | సింగిరెడ్డి చంద్ర రెడ్డి తండ్రి సత్తిరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి కాస్తులోకలదు (అనుభవదారు) | సింగిరెడ్డి మల్లా రెడ్డి | వాగు | మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | పైప్‌లైన్ |
| 67 | 545 ఇ | ఖుష్కి | పట్టా | 0.01 | సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి నారాయణరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి కాస్తులోకలదు (అనుభవదారు) | సింగిరెడ్డి శంకర్‌రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | 1 బోర్, పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.03 | | | | | | |
| 68 | 546 ఇ | ఖుష్కి | పట్టా | 0.34 | సద్ది మల్లా రెడ్డి తండ్రి కిష్టరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి(0.09) కాస్తులోకలదు (అనుభవదారు) | సింగిరెడ్డి మల్లా రెడ్డి | వాగు | సింగిరెడ్డి మల్లా రెడ్డి | సింగిరెడ్డి మల్లా రెడ్డి | పైప్ లైన్ |
| | మొత్తం | | | 0.34 | | | | | | |
| 69 | 547 | ఖుష్కి | పట్టా | 0.08 | సద్ది మల్లారెడ్డి తండ్రి కిష్టారెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సత్తిరెడ్డి కాస్తులోకలదు (అనుభవదారు) | ఎస్. మల్లా రెడ్డి | వాగు | మల్లా రెడ్డి | ఎస్. మల్లా రెడ్డి | 1 బోర్, పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.08 | | | | | | |
| 70 | 552 | ఖుష్కి | పట్టా | 0.05 | సద్ది జమున భర్త మల్లారెడ్డి | సింగిరెడ్డి శంకర్‌రెడ్డి | ఎస్. మల్లా రెడ్డి | ఎస్. మల్లా రెడ్డి | ఎస్. మల్లా రెడ్డి | |
| | మొత్తం | | | 0.05 | | | | | | |
| 71 | 554 అ | ఖుష్కి | పట్టా | 0.11 | సింగిరెడ్డి కృష్ణరెడ్డి తండ్రి నర్సరెడ్డి | సింగిరెడ్డి చంద్రరెడ్డి | సద్ది మల్లా రెడ్డి | సింగిరెడ్డి చంద్ర రెడ్డి | సి. రాములమ్మ | |
| 72 | 554 ఇ/1 | ఖుష్కి | పట్టా | 0.06 | సింగిరెడ్డి కిష్టరెడ్డి తండ్రి యుద్ధంరెడ్డి | ఎం. చంద్ర రెడ్డి | బావి | కిష్ట రెడ్డి | కిష్ట రెడ్డి | 1 బోర్ |
| 73 | 554 ఇ/2 | ఖుష్కి | పట్టా | 0.06 | సింగిరెడ్డి పద్మరెడ్డి తండ్రి యుద్ధంరెడ్డి | వాగు | చెన్నాపూర్ శివారు | ఎల్లా రెడ్డి | వెంకట్ రెడ్డి | |
| 74 | 554 ఇ/3 | ఖుష్కి | పట్టా | 0.05 | సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి యుద్ధంరెడ్డి | వాగు | చెన్నాపూర్ శివారు | గొల్ల కోమరయ్య | సింగిరెడ్డి వెంకటరెడ్డి | |
| 75 | 554 అ | ఖుష్కి | పట్టా | 0.01 | సింగిరెడ్డి కిష్ట రెడ్డి తండ్రి నర్సరెడ్డి (పట్టాదారు) సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి యుద్ధంరెడ్డి కాస్తులోకలదు (అనుభవదారు) | వాగు | చెన్నాపూర్ శివారు | గొల్ల కోమరయ్య | సింగిరెడ్డి వెంకట్ రెడ్డి | పైప్ లైన్ |
| 76 | 554 అ/1 | ఖుష్కి | పట్టా | 0.03 | సింగిరెడ్డి కిష్టరెడ్డి తండ్రి రాంరెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | చంద్ర రెడ్డి | రాములమ్మ | |
| 77 | 554 అ/1/2 | ఖుష్కి | పట్టా | 0.02½ | సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | రాములమ్మ | మల్లా రెడ్డి | 1 బోర్, పైప్ లైన్ |
| 78 | 554 అ/1/1 | ఖుష్కి | పట్టా | 0.02½ | సింగిరెడ్డి దుర్గారెడ్డి తండ్రి రాంరెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | రాములమ్మ | మల్లా రెడ్డి | |
| 79 | 554 ఆ/2/1 | ఖుష్కి | పట్టా | 0.04 | సింగిరెడ్డి చంద్రారెడ్డి తండ్రి మల్లారెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | కిష్ట రెడ్డి | సిరిపురం వెంకటేష్ | 1 బోర్ పైప్‌లైన్ |
| | 554 ఆ/2/2 | ఖుష్కి | పట్టా | | సింగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | కిష్ట రెడ్డి | సిరిపురం వెంకటేష్ | |
| | 554 ఆ/2/3 | ఖుష్కి | పట్టా | | సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి మల్లారెడ్డి | పి. చంద్ర రెడ్డి | సద్ది మల్లా రెడ్డి | కిష్ట రెడ్డి | సిరిపురం వెంకటేష్ | |
| | మొత్తం | | | 1.01 | | | | | | |
| 80 | 558 అ/2 | తరి | పట్టా | 0.10 | పాపమొల్ల చంద్రయ్య తండ్రి గండయ్య | మెంగి నారాయణ | కిష్ట రెడ్డి | ఆర్. రమేష్ | మల్లమ్మ | 1 బోర్, పైప్‌లైన్ |
| 81 | 558 ఇ/1/1 | తరి | పట్టా | 0.05 | మెంగని లక్ష్మి భర్త నారాయణ | మెంగి నారాయణ | కిష్ట రెడ్డి | ఆర్. రమేష్ | మల్లమ్మ | |
| | మొత్తం | | | 0.15 | | | | | | |
| 82 | 570 అఆ ఇఈ | తరి | పట్టా | 0.02 | మెంగని లక్ష్మి భర్త మల్లయ్య | చత్రీ నారాయణ | బావి | ఎం. నర్సయ్య | నారాయణ | |
| | మొత్తం | | | 0.02 | | | | | | |
| 83 | 572 ఆ/3 | తరి | పట్టా | 0.18 | గోలిపల్లి ధర్మ రెడ్డి తండ్రి హనుమంతు రెడ్డి (పట్టాదారు) బోయిన అశోక్ తండ్రి బాలయ్య కాస్తులో కలదు (అనుభవదారు) | చత్రీ నారాయణ | బావి | ఎం. నర్సయ్య | నారాయణ | |
| 84 | 572 /3/2 | తరి | పట్టా | 0.02 | మెంగని నారాయణ తండ్రి పెద్ద లచ్చయ్య | చత్రీ నారాయణ | కమలమ్మ | కె. మల్లయ్య | మెంగని కమలమ్మ | |
| 85 | 572 అ/2 | తరి | పట్టా | 0.02 | మెంగని లక్ష్మి భర్త మల్లయ్య | చత్రీ నారాయణ | బావి | ఎం. నర్సయ్య | మెంగని నారాయణ | 1బోర్, పైప్‌లైన్ బావి |
| 86 | 572 అ/2/1/1 | తరి | పట్టా | 0.01½ | మెంగని బలేష్ తండ్రి చంద్రయ్య | చత్రీ నారాయణ | ఎం. నర్సయ్య | కె. మల్లయ్య | బావి | |
| | 572 అ/2/1/2 | తరి | పట్టా | 0.01½ | మెంగని సత్య నారాయన తండ్రి చంద్రయ్య | చత్రీ నారాయణ | ఎం. నర్సయ్య | కె. మల్లయ్య | బావి | |
| 87 | 572 అ/1/2 | తరి | పట్టా | 0.06 | చత్రీ నర్సింహులు తండ్రి నారాయణ | గుండ చంద్రయ్య | ఎం. నర్సయ్య | కె. మల్లయ్య | చత్రీ నారాయణ | |
| | మొత్తం | | | 0.31 | | | | | | |
| 88 | 573 /1/1 | తరి | పట్టా | 0.13 | మెంగని బలేష్ తండ్రి చంద్రయ్య | చత్రీ నారాయణ | ఎం. నర్సయ్య | ఎం. మల్లయ్య | బావి | |
| | 573 /1/2 | తరి | పట్టా | 0.13 | మెంగని సత్య నారాయణ తండ్రి చంద్రయ్య | చత్రీ నారాయణ | ఎం. నర్సయ్య | ఎం. మల్లయ్య | బావి | |
| 89 | 573 /2 | తరి | పట్టా | 0.09 | మెంగని లక్ష్మి భర్త మల్లయ్య (అనుభవదారు) మెంగని కమలమ్మ భర్త చంద్రయ్య (0.04) (పట్టాదారు) | చత్రీ నరసయన | ఎం. నర్సయ్య | ఎం. మల్లయ్య | బావి | 1 బోర్ |
| | మొత్తం | | | 0.35 | | | | | | |
| 90 | 574 /2/2 | తరి | పట్టా | 0.07¾ | మెంగని నారాయణ తండ్రి పెద్ద లచయ్య | చత్రీ నారాయణ | కమలమ్మ | కె. మల్లయ్య | ఎం. కమలమ్మ | |
| 91 | 574 /2/3 | తరి | పట్టా | 0.07½ | మెంగని కమలమ్మ భర్త చంద్రయ్య (పట్టాదారు) మెంగని నారాయణ తండ్రి పెద్ద లచయ్య (0.06½) కాస్తులోకలదు (అనుభవదారు) | చత్రీ నరసయన | కమలమ్మ | కె. మల్లయ్య | ఎం. కమలమ్మ | 1 బోర్, పైప్‌లైన్ |
| 92 | 574 /2/1 | తరి | పట్టా | 0.07½ | మెంగని నర్సయ్య తండ్రి లచ్చయ్య (పట్టాదారు) మెంగని నారాయణ తండ్రి లచయ్య (0.06½) కాస్తులోకలదు (అనుభవదారు) | చత్రీ నరసయన | కమలమ్మ | కె. మల్లయ్య | ఎం. కమలమ్మ | |
| 93 | 574 /1 | తరి | పట్టా | 0.07¼ | మెంగని లక్ష్మి భర్త మల్లయ్య (పట్టాదారు) మెంగని నారాయణ తండ్రి పెద్ద లచయ్య (0.07) కాస్తులోకలదు (అనుభవదారు) | చత్రీ నరసయన | కమలమ్మ | కె. మల్లయ్య | ఎం. కమలమ్మ | |
| | మొత్తం | | | 0.30 | | | | | | |
| 94 | 575 /అ/1 | తరి | పట్టా | 0.03 | మంగని లక్ష్మి భర్త మల్లయ్య | చత్రీ నారాయణ | కమలమ్మ | కె. మల్లయ్య | మెంగని కమలమ్మ | పైప్‌లైన్ |
| 95 | 575 /అ/3 | తరి | పట్టా | 0.06 | రేవు ఆంజనేయులు తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్య | చంద్ర రెడ్డి | చంద్ర రెడ్డి | పైప్‌లైన్ |
| 96 | 575 /అ/4 | తరి | పట్టా | 0.05½ | రేవు యాదగిరి తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్య | చంద్ర రెడ్డి | చంద్ర రెడ్డి | |
| 97 | 575 /అ/5 | తరి | పట్టా | 0.05½ | రేవు శ్రీశైలం తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్య | చంద్ర రెడ్డి | చంద్ర రెడ్డి | |
| 98 | 575 /అ/2 | తరి | పట్టా | 0.05½ | రేవు శ్రీధర్ తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్య | చంద్ర రెడ్డి | చంద్ర రెడ్డి | |
| 99 | 575 అ1 | తరి | పట్టా | 0.04½ | ముత్యాల చంద్రరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి | ఎం. బాలేష్ | రేవు ఐలయ్య | చంద్ర రెడ్డి | చంద్ర రెడ్డి | పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.30 | | | | | | |
| 100 | 576 | తరి | పట్టా | 0.22 | ముత్యాల చంద్రరెడ్డి తండ్రి నారాయణ రెడ్డి | మ్యదరబోయిన ఆగేష్ | సింగిరెడ్డి కిష్ట రెడ్డి | పి. చనదరయ్య | సింగిరెడ్డి చంద్ర రెడ్డి | |
| | మొత్తం | | | 0.22 | | | | | | |
| 101 | 577 అ | తరి | పట్టా | 0.15 | పాపమొల్ల చంద్రయ్య తండ్రి గండయ్యా | ఎం. నారాయణ | కిష్ట రెడ్డి | ఆర్. రమేష్ | మల్లమ్మ | 1 బోర్ పైప్‌లైన్ |
| 102 | 577 1/1 | తరి | పట్టా | 0.07 | రేవు పోచయ్య తండ్రి రామయ్య | రేవు ఆంజనేయులు | పి. చంద్రయ్య | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| 103 | 577 ఈ | తరి | పట్టా | 0.08 | రేవు ఐలయ్యా తండ్రి సత్తయ్య | రేవు ఆంజనేయులు | పి. చంద్రయ్య | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| 104 | 577 అ/3 | తరి | పట్టా | 0.01½ | రేవు ఆంజనేయులు తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| 105 | 577 అ/4 | తరి | పట్టా | 0.03½ | రేవు యాదగిరి తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | పైప్‌లైన్ |
| 106 | 577 అ/5 | తరి | పట్టా | 0.03½ | రేవు శ్రీశైలం తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| 107 | 577 అ/1 | తరి | పట్టా | 0.03½ | రేవు శ్రీధర్ తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| 108 | 577 అ/2 | తరి | పట్టా | 0.04 | రేవు రమేష్ తండ్రి గంగయ్య | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్ర రెడ్డి | చంద్రా రెడ్డి | |
| | మొత్తం | | | 1.08 | | | | | | |
| 109 | 578 ఈ/1 | తరి | పట్టా | | సింగిరెడ్డి చంద్రరెడ్డి తండ్రి మల్లారెడ్డి (పట్టాదారు) 1.రేవు ఆంజనేయులు 2.రేవు యాదగిరి 3.రేవు శ్రీశైలం 4.రేవు శ్రీధర్ (అనుభవదారులు) | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్రా రెడ్డి | చంద్రా రెడ్డి | |
| | 578 ఈ/2 | తరి | పట్టా | 0.02 | సింగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి (పట్టాదారు) 1.రేవు ఆంజనేయులు 2.రేవు యాదగిరి 3.రేవు శ్రీశైలం 4.రేవు శ్రీధర్ (అనుభవదారులు) | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్రా రెడ్డి | చంద్రా రెడ్డి | |
| | 578 ఈ/3 | తరి | పట్టా | | సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి మల్లారెడ్డి (పట్టాదారు) 1.రేవు ఆంజనేయులు 2.రేవు యాదగిరి 3.రేవు శ్రీశైలం 4.రేవు శ్రీధర్ (అనుభవదారులు) | ఎం. బాలేష్ | రేవు ఐలయ్యా | చంద్రా రెడ్డి | చంద్రా రెడ్డి | 1 బోర్, పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.02 | | | | | | |
| 110 | 586 ఇ/1 | తరి | పట్టా | 0.01 | మెంగని బలేష్ తండ్రి చంద్రయ్య (పట్టాదారు) మెంగని నర్సయ్య తండ్రి లచయ్య కాస్తులోకలరు (అనుభవదారు) | గొల్ల మల్లయ్య | రేవు రమేష్ | జి. పెంటయ్య | ఎం. కమలమ్మ | |
| | 586 అ/2 | తరి | పట్టా | 0.01 | మెంగని సత్య నారాయణ తండ్రి చంద్రయ్య (పట్టాదారు) | గొల్ల మల్లయ్య | రేవు రమేష్ | జి. పెంటయ్య | ఎం. కమలమ్మ | |
| | మొత్తం | | | 0.02 | | | | | | |
| 111 | 587 /1 | తరి | పట్టా | 0.01 | మెంగని శివ రాజ్ తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | 587 /2 | తరి | పట్టా | 0.01 | మెంగని ఆంజనేయులు తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | 587 /3 | తరి | పట్టా | 0.01 | మెంగని వెంకటేష్ తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | 587 /ఈ/1 | తరి | పట్టా | 0.01 | మెంగని శివ రాజ్ తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | 587 /ఈ/2 | తరి | పట్టా | 0.01 | మెంగని ఆంజనేయులు తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | 587 /ఈ/3 | తరి | పట్టా | 0.01 | మెంగని వెంకటేష్ తండ్రి నర్సయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| 112 | 587 ఇ | తరి | పట్టా | 0.01 | మెంగని లక్ష్మి భర్త మల్లయ్య | గొల్ల మల్లయ్య | చంద్రా రెడ్డి | జి. పెంటయ్య | మెంగని లక్ష్మి | |
| | మొత్తం | | | 0.07 | | | | | | |
| 113 | 588 /2 | తరి | పట్టా | 0.20 | గొల్ల పెంటయ్య తండ్రి పెద్ద మల్లయ్య | శ్రీశైలం | కె. మల్లయ్య | ఆగేష్ | కె. మల్లయ్య | 1.బోర్ |
| 114 | 588 /1 | తరి | పట్టా | 0.24 | గొల్ల మల్లయ్య తండ్రి మల్లయ్య | జి. శ్రీశైలం | ఎం. నర్సయ్య | జి. పెంటయ్య | ఎం. నర్సయ్య | |
| | మొత్తం | | | 1.04 | | | | | | |
| 115 | 615 /1 | తరి | పట్టా | 0.30 | గొల్ల శ్రీశైలం తండ్రి సాయిలు | జి.నర్సింహులు | బి. పెంటయ్య | శ్రీశైలం | జి. చంద్రయ్య | పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.30 | | | | | | |
| 116 | 616 అ/1 | తరి | పట్టా | 0.10 | గొల్ల చంద్రకళ భర్త శ్రీశైలం | జి.నర్సింహులు | బి. పెంటయ్య | శ్రీశైలం | జి. చంద్రయ్య | 1 బోర్ |
| 117 | 616 /అ | తరి | పట్టా | 0.08 | అట్నగారి వీరయ్య తండ్రి బాలయ్య (పట్టాదారు) సురోల్లా మల్లేష్ తండ్రి పెంటయ్య కాస్తులోకలదు (అనుభవదారు) | జి. నర్సింహులు | జి. శ్రీశైలం | జి. శివయ్య | చంద్రకళ | |
| 118 | 616 /అ | తరి | పట్టా | 0.01 | గుండా శివయ్య తండ్రి లక్ష్మయ్య | జి.సత్యనారాయణ | గొల్ల శ్రీశైలం | గొల్ల శివయ్య | ఎస్. మల్లయ్య | 1 బోర్, పైప్‌లైన్ |
| | మొత్తం | | | 0.19 | | | | | | |
| 119 | 617 అ/2 | తరి | పట్టా | 0.22 | గుండా నర్సింహులు తండ్రి అగమయ్య | ఇంద్ర రెడ్డి | జి.చంద్రకళ | గొల్ల సత్యనారాయణ | జి. నర్సింహులు | పైప్‌లైన్ |
| 120 | 617 అ | తరి | పట్టా | 0.12 | గుండా సత్య నారాయణ తండ్రి బిరయ్య | సర్జని ప్రకాష్ | ఎస్. మల్లేష్ | సింగిరెడ్డి పెంట రెడ్డి | గుండు నర్సింహులు | |
| 121 | 617 /1 | తరి | పట్టా | 0.05 | సింగిరెడ్డి పెంట రెడ్డి తండ్రి ఎల్లారెడ్డి | సర్జని ప్రకాష్ | జి. శివయ్య | సింగిరెడ్డి పెంట రెడ్డి | కె. బిక్షపతి | |
| 122 | 617 ఆ1 | తరి | పట్టా | 0.02 | కొత్తొల్ల బిక్షపతి తండ్రి బాలయ్య | సర్జని ప్రకాష్ | సింగిరెడ్డి పెంట రెడ్డి | రోడ్డు | సింగిరెడ్డి పెంట రెడ్డి | |
| | మొత్తం | | | 1.01 | | | | | | |
| 123 | 618 /1/1 | తరి | పట్టా | 0.17 | గొల్లిపల్లి ఇంద్రరెడ్డి తండ్రి అంబాదాస్ | గొల్ల పల్లి ఇంద్ర రెడ్డి | జి. నర్సింహులు | సర్జన ప్రకాష్ | గొల్ల పల్లి ఇంద్ర రెడ్డి | |
| 124 | 618 /3 | తరి | పట్టా | 0.20 | సరజన లలిత భర్త ప్రకాష్ రావు | రోడ్డు | సింగిరెడ్డి పెంట రెడ్డి | బాట | ఇంద్ర రెడ్డి | |
| 125 | 618 /2 | తరి | పట్టా | 0.20 | చెరియాల నారాయణ తండ్రి నారాయణ (పట్టాదారు) సర్జన లలిత భర్త ప్రకాష్ రావ్ కాస్తులో కలదు (అనుభవదారు) | రోడ్డు | సింగిరెడ్డి పెంట రెడ్డి | బాట | ఇంద్ర రెడ్డి | |
| | మొత్తం | | | 1.17 | | | | | | |
| 126 | 619 /1/1 | తరి | పట్టా | 0.06 | గొల్లిపల్లి ఇంద్రరెడ్డి తండ్రి అంబాదాస్ | గొల్ల పల్లి ఇంద్ర రెడ్డి | గుండు నర్సింహులు | సర్జన ప్రకాష్ | ఇంద్ర రెడ్డి | |
| | మొత్తం | | | 0.06 | | | | | | |
| 127 | 620 అ | తరి | పట్టా | 0.05 | గుండ రాజు తండ్రి చంద్రయ్య | గుండు చంద్రయ్య | జి. శ్రీశైలం | జి. నర్సింహులు | చంద్రయ్య | |
| 128 | 620 అ/2/1 | తరి | పట్టా | 0.13 | గ్యనబోయిన నర్సింహులు తండ్రి పోచయ్య | ఇంద్ర రెడ్డి | జి. శ్రీశైలం | గుండు నర్సింహులు | గుండు చంద్రయ్య | 1 టిన్‌షెడ్ |
| | మొత్తం | | | 0.18 | | | | | | |

పట్టా భూమి మొత్తం : 31.27½
ఇనాం భూమి మొత్తం : 1.09½

| వరుస సంఖ్య | సర్వే నెం. | భూమి స్వభావము | భూమి రకం | భూమి సేకరణ చేయు విస్తీర్ణము | భూమి పట్టాదారు/అనుభవదారు/ఆసక్తిదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు తూర్పు | పడమర | ఉత్తరం | దక్షిణం | నిర్మాణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 14 |
| 1 | 25 | ఖుష్కి | అస్సైండ్ | 0.03 | మ్యదరబోయిన ఆగేష్ తండ్రి శివరామయ్య | వంగ బ్రహ్మానంద రెడ్డి | భాస్కర్ రెడ్డి | ఉషా నోల్లా రాములు | భాస్కర్ రెడ్డి | - |
| | మొత్తం | | | 0.03 | | | | | | |
| 2 | 81 అ/1 | ఖుష్కి | అస్సైండ్ | 2.00 | కొర్వర్తి యెల్లమ్మ భర్త రాములు | గోమారం శివారు | 400 కెవి సబ్ స్టేషన్ | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | కొర్వతి రాములు | - |
| 3 | 81 ఆ | ఖుష్కి | అస్సైండ్ | 0.14 | కొర్వర్తి రాములు తండ్రి సత్తయ్య | గోమారం శివారు | 400 కెవి సబ్ స్టేషన్ | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | కొర్వతి రాములు | - |
| 4 | 81అ /2/1 | ఖుష్కి | అస్సైండ్ | 0.27 | పొట్ల చెరువు స్నేహలత భర్త పివై రవికుమార్ | గోమారం శివారు | 400 కెవి సబ్ స్టేషన్ | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | కొర్వతి రాములు | - |
| | మొత్తం | | | 3.01 | | | | | | |
| 5 | 84 /70 | మెట్ట | అస్సైండ్ | 0.10 | గోలిపల్లి శ్రియరెడ్డి తండ్రి ప్రభాకర్‌రెడ్డి | గొలి పల్లి స్వరూప | జి.నరసింహ రెడ్డి | జి.నరసింహ రెడ్డి | చెరువు శికం | |
| 6 | 84 /38/1 | మెట్ట | అస్సైండ్ | 01.25 | గోలిపల్లి స్వరూప భర్త రంగారెడ్డి | చిన్న దాంకి పి.లక్ష్మమ్మ | నడక దారి | బి.సురేందర్ రెడ్డి | గోలి పల్లి బాలామణి | |
| 7 | 84 /38/ | మెట్ట | అస్సైండ్ | 01.24 | గోలిపల్లి మోహన్‌రెడ్డి తండ్రి గోపాల్ | చిన్న దాంకి పి.ల | నడక దారి | బి.సురేందర్ రెడ్డి | గోలి పల్లి బాలా | |

# దేశంలో కరోనా తాజా కేసులు-313 మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడి చిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 313 కేసులు నమోద య్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,23, 461కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడిం చింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44, 87,992మంది కోలుకోగా 2041మంది దేశంలోని వివిద ఆసు పత్రుల్లో చికిత్స పొం దుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,428కు చేరి నట్లు కేంద్ర ప్రభు త్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారి నపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74, 705కి చేరగా, 80,25, 671 మంది వరకు కోలుకున్నారు. 1,48,579 మంది ప్రాణాలు కోల్పోయారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,94,328కి చేరింది. అందులో 40,53,480మంది కోలుకున్నారు. 40,393 మంది మరణించారు.

# ముంబయి ఎయిర్‌పోర్టులో 6.2 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**ముంబయి, జనవరి 20:** ముంబయి ఎయిర్ పోర్టులో పెద్ద ఎత్తున డిఆర్‌ఐ అధికారులు నిర్వహించిన సోదాల్లో డ్రగ్స్ పట్టుబడ్డాయి. 628 గ్రాముల కొకైన్ ను గుర్తించిన అధి కారులు మార్కెట్‌లో వీటి విలువలు 6.2 కోట్లుగా ఉంటుందని వెల్లడించారు. వెనిజులా నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ విమానాశ్రయంలో దిగిన ప్రయాణికుడిని సోదాచేయడంతో ఇదంతా పట్టుబడింది. ఇదొక ఇంటర్నేషనల్ మాఫియా సిండికేట్ అని తదుపరి భాగస్వాములుకోసం దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్‌కు విదేశాలనుంచి అక్రమంగా డ్రగ్స్‌ను సరఫరా చేయడంపై డిఆర్‌ఐ అధికారులు ఇటీవలి కాలంలో పెద్ద ఎత్తున నిఘా పెంచారు. అన్ని ఎయిర్ పోర్టుల్లోను సోదాలు పెంచడంతో స్మగ్లర్లు పట్టుబడుతున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకోవడంతో వెనిజులా ప్రయాణీకుడిని తనిఖీచేసిన డిఆర్‌ఐ అధికారులకు ఆతడు డ్రగ్స్ రవణా చేస్తున్నట్లు తెలిసింది. మొత్తం 57 గుళికల రూపంలో 628 గ్రాముల కొకైన్ ఆతనివద్ద లభించింది. వీటివిలువ మార్కెట్‌లో 6.2 కోట్ల వరకూ ఉంటుందని తేలింది. నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సస్ యాక్ట్ ఎన్‌డిపిఎస్ చట్టం పరిధిలోకేసు నమోదు చేసి అరెస్టుచేసారు. ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.

మిగతాది 6వ పేజిలో

5వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 2 | | డు | | రెడ్డి | క్ష్మమ్మ | | | మణి | |
| 8 | 84/38/3 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 01.25 | గోలిపల్లి సత్య నారాయణరెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి | చిన్న దాంకి పి.లక్ష్మమ్మ | నడక దారి | బి.సురేందర్ రెడ్డి | గోలి పల్లి బాలామణి | |
| 9 | 84/16 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 1.00 | పోతారం నర్సయ్య తండ్రి పోచయ్య | రాములమ్మ | జి.స్వరూప | చిన్న దాంకి పి.లక్ష్మమ్మ | అలెట్ శంతోష | |
| | 84/51/అ | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.02 | | | | | | |
| 10 | 84/39 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 1.00 | పోతారం లక్ష్మమ్మ భర్త పోచయ్య (పట్టాదారు) చిన్నదాంకి భర్త హర్యా కాస్తులోకలరు (అనుభవదారు) | పోతారం నర్సింహులు | గోలిపల్లి స్వరూప | గోలిపల్లి స్వరూప | పోతారం లక్ష్మమ్మ | |
| 11 | 84/26 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 2.05 | అలెట్ సంతోష్ భర్త మధుసూదన్ రెడ్డి | 400 కెవి సబ్ స్టేషన్ | పోతారం నర్సింహులు | బాలామణి | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 12 | 84/65/22 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.14 | సింగిరెడ్డి కిష్టరెడ్డి తండ్రి యుద్దం రెడ్డి | జిట్ట వెంకటయ్య | అలెటి సంతోషం | పెంటయ్య | యాదయ్య | |
| 13 | 84/65/23 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.13 | సింగిరెడ్డి పద్మరెడ్డి తండ్రి యుద్దం రెడ్డి | జిట్ట వెంకటయ్య | అలెటి సంతోషం | యాదగిరి | పెంటయ్య | |
| 14 | 84/65/24 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.13 | సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి యుద్దం రెడ్డి | జిట్ట వెంకటయ్య | అలెటి సంతోషం | యాదగిరి | పెంటయ్య | |
| 15 | 84/34/2 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 1.18 | అత్తనగారి యాదయ్య తండ్రి పెంటయ్య | జిట్ట వెంకటయ్య | అలెటి సంతోషం | యాదగిరి | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 16 | 84/52 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.21 | కొత్త్లోల్ల పెంటయ్య తండ్రి సర్వయ్య | జిట్ట వీరేశం | పోతారం నర్సింహులు | అలేక్యా | సింగిరెడ్డి రాములమ్మ | |
| 17 | 84/32/5/1 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.15 | జిట్ట వీరేశం తండ్రి రామయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అల్తేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| | 84/32/1/1 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.05 | | | | | | |
| 18 | 84/32/1 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.05 | జిట్ట భాస్కర్ తండ్రి రామయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అల్తేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| | 84/32/5 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.15 | | | | | | |
| 19 | 84/32/2 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.13½ | జిట్ట వెంకటమ్మ భర్త నారాయణ | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అల్తేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| | 84/32/6 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.30 | | | | | | |
| 20 | 84/32/3 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.13½ | జిట్ట సుగుణ భర్త వెంకటయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అలేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 21 | 84/32/4 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.10 | జిట్ట యాదయ్య తండ్రి బాలయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అలేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 22 | 84/32/8 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.30 | జిట్ట సుశీల భర్త యాదయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అలేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 23 | 84/32/7 | మెట్ట | అస్సైండ్ ల్యాండు | 0.30 | జిట్ట సుగుణ భర్త వెంకటయ్య | హైదరాబాద్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ | అట్నగారి యాదయ్య | అలేక్యా | 400 కెవి సబ్ స్టేషన్ | |
| 24 | 84/20 | ఖుష్కి | ప్రభుత్వ భూమి | 13.05 | ప్రభుత్వ భూమి | | | | | |
| 25 | 84/53 | ఖుష్కి | ప్రభుత్వ భూమి | 3.00 | ప్రభుత్వ భూమి | 1.కొత్త్లోల్ల పెంటయ్య తండ్రి నర్సయ్య (0.30) గుంటలు, 2. సింగిరెడ్డి పద్మరెడ్డి తండ్రి యుద్దంరెడ్డి (0.03) గుంటలు, 3. సింగిరెడ్డి అంజిరెడ్డి తండ్రి యుద్దంరెడ్డి (0.02) గుంటలు, 4.గోలిపల్లి స్వరూప భర్త రంగారెడ్డి (0.11) గుంటలు, 5. గోలిపల్లి మోహన్‌రెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి (0.10) గుంటలు, 6. గోలిపల్లి సత్యనారయ్యరెడ్డి తండ్రి గోపాల్‌రెడ్డి (0.10) గుంటలు కాస్తులో కలరు. రాళ్లు విస్తీర్ణం (0.11) గుంటలు, కర్గ్ బ్లాక్ (0.22) గుంటలు, శికం (0.21) గుంటలు | | | | |
| 26 | 84/61 | ఖుష్కి | ప్రభుత్వ భూమి | 2.20 | ప్రభుత్వ భూమి | 1.గోలిపల్లి బాలామణి భర్త నర్సరెడ్డి (2.00) ఏకరములు, 2.లంబాడి మాన్య తండ్రి కున్య (0.10) గుంటలు, 3. వాకిటి నరసింహరెడ్డి తండ్రి సత్తిరెడ్డి (0.04) గుంటలు, 4. జిట్ట భాస్కర్ రెడ్డి తండ్రి రాములు (0.02) గుంటలు, 5, సింగిరెడ్డి కిష్టరెడ్డి తండ్రి యుద్దంరెడ్డి (0.03) గుంటలు కాస్తులో కలరు. | | | | |
| 27 | 84/62 | ఖుష్కి | ప్రభుత్వ భూమి | 2.00 | ప్రభుత్వ భూమి | | | | | |
| | మొత్తం | | | 37.02 | | | | | | |
| 28 | 87/1/1 | ఖుష్కి | శికం | 0.10 | శికం | | | | | |
| | మొత్తం | | | 0.10 | | | | | | |
| 29 | 548 | మెట్ట | ప్రభుత్వ భూమి | 0.06 | ప్రభుత్వ భూమి | ఎస్. మల్లారెడ్డి | వాగు | మల్లారెడ్డి | ఎస్. మల్లారెడ్డి | 1.బోర్‌పైప్ లైన్ 1.సింగిరెడ్డి మల్లారెడ్డి తండ్రి సతిరెడ్డి (0.03), 2.సింగిరెడ్డి శంకర్ తండ్రి సత్తిరెడ్డి (0.03) కాస్తులో కలరు |
| | మొత్తం | | | 0.06 | | | | | | |
| 1 | పట్టా భూములు | | | 31.27½ | | | | | | |
| 2 | ఇనాంభూములు | | | 1.09½ | | | | | | |
| 3 | అస్సైండ్ భూమి | | | 19.21 | | | | | | |
| 4 | ప్రభుత్వ భూమి | | | 21.01 | | | | | | |
| 5 | పాత దారి | | | 0.12 | | | | | | |
| 6 | నాలా | | | 0.38 | | | | | | |
| 7 | మొత్తం భూములు | | | 74.29 | | | | | | |

**మొత్తం ఎసి: 74.29 గుంటలు**

ఇట్టి భూసేకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్‌పై సెక్షన్ 15(1) క్రింద నిర్ణీత గడువులో ఎలాంటి అభ్యంతరాలు రానందున, ఇట్టి రూడి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయబడుచున్నది. ఈ భూసేకరణ కాళేశ్వరం ప్రాజెక్ట్ కొండపోచమ్మ సాగర్ – సంగారెడ్డి కాలువ రీచ్-II నిమిత్తం మాత్రమే అయినందున గ్రామంలో ఎవరు కూడ నిర్వాసితులు కానందున పునరావాస ప్రశ్న ఉత్పన్నము కాదు.

ప్రాజెక్టు కొరకు భూమి సేకరించబడుచున్నందున నిర్మాణ దశలో ఉన్న సదరు భూమి లేదా సదరు భూమి యొక్క ఏదేని భాగం, ఇతర భాగాలలో ఉండే గనులు, ఖనిజాలను త్రవ్వు సమయంలో బొగ్గు, ఇనుము, రాయి, నాపరాయి లేదా ఇతర ఖనిజాల గనుల నుండి వచ్చే ఖనిజాల అవసరం లేదు.

ఇట్టి భూమి యొక్క ప్లానును భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజన్ అధికారి, నర్సాపూర్ వారి కార్యాలయములో ఏదేని పని దినమున పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

| | | | |
|---|---|---|---|
| సం/- | సం/- | సం/- | సం/- |
| తహశీల్దారు, నర్సాపూర్ మండలం | రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సాపూర్ | అదనపు కలెక్టర్, మెదక్ జిల్లా | జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా |

DIPR Ro.No.831/LA/PP-Advt/Agency/2023-24

# మూసీ ప్రక్షాళనపై చర్చించేందుకా?.. ఎంపి ఎన్నికల్లో పొత్తులపైనా?

## లండన్‌లో రేవంత్‌రెడ్డి, అక్బరుద్దీన్ భేటీపై చర్చ

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శాసనసభలో ఎంఐఎం పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ లండన్‌లో భేటీ కావడం చర్చనీయాంశమైంది. రాజకీయంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర స్థాయిలోనే గాక, జాతీయ స్థాయిలో కూడా ఈ రెండు పార్టీలు ఉప్పు, నిప్పుగా ఉంటాయన్న విషయం తెలిసిందే. జాతీయ స్థాయిలో బిజేపికి మజ్లిస్ పార్టీ మద్దతు ఇవ్వడం వల్లే కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తోందని విమర్శలున్నాయి. ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలలో జరిగిన పార్లమెంట్, శాసనసభ ఎన్నికల్లో బిజేపీతో మజ్లిస్ లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని ఎన్నికల్లో పోటీ చేస్తూ లౌకిక పార్టీలను దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సైతం ఘాటుగా విమర్శలు చేస్తున్నారు. రాష్ట్రం విషయానికి వస్తే బిఆర్ఎస్ పార్టీకి మజ్లిస్ ప్రధాన మద్దతుదారు. గడచిన పదేళ్లుగా ఈ రెండు పార్టీల మధ్య మైత్రి కొనసాగుతోంది. రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డిసెంబర్‌లో జరిగిన శాసనసభ సమావేశాల్లో బిఆర్ఎస్, మజ్లిస్ పార్టీల మధ్య ఉన్న బంధాన్ని గూర్చి శాసనసభ వేదికగా అక్బరుద్దీన్ ప్రకటించారు. ఇకపై కూడా తమ మధ్య మైత్రి కొనసాగుతుందని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా మిత్రపక్షం కాదని, గతంలో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి మద్దతు ఇచ్చాము తప్ప కాంగ్రెస్‌కు కాదని స్పష్టంచేశారు. అక్బరుద్దీన్ విమర్శలకు కాంగ్రెస్ సభ్యులు సైతం ధీటుగా బదులిచ్చారు. అలాంటి పరిస్థితుల నుంచి ఏకంగా ఒకే వేదికపై అది కూడా లండన్‌లోని థేమ్స్ నది ఒడ్డున సిఎం, అక్బర్ కలిసి అధికారిక కార్యక్రమంలో వేదికను పంచుకోవడం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. గతంలో థేమ్స్ నది కూడా మురికి కూపంగా మారిన సందర్భంగా అక్కడి ప్రభుత్వాలు ఈ నదికి ప్రక్షాళన చేసి పర్యాటక కేంద్రంగా మార్చింది. అదే విధంగా నగరంలో ఉన్న మూసి నది ప్రక్షాళనలో భాగంగా లండన్‌లోని వెస్ట్ మినిస్టర్ ప్యాలెస్‌లో అక్కడి అధికారులతో సిఎం రేవంత్‌తో పాటు రాష్ట్రానికి చెందిన పురపాలన, అర్బన్ డెవలప్ మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎం దానకిషోర్, మూసి రివర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండి ఆమ్రపాలి కాటా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అక్బర్ పాల్గొనడమే హాట్ టాపిక్‌గా మారింది. మూసి ప్రక్షాళన సమావేశానికి అక్బర్ హాజరయ్యారా? లేదా వచ్చే లోకసభ ఎన్నికలను పురస్కరించుకుని చర్చించేందుకు పాల్గొన్నారా? అనే విషయం చర్చకు దారితీసింది. ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు సైతం ఇద్దరి భేటీపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే అధికారికంగా అక్బరుద్దీన్ ఆహ్వానించిందనే ప్రచారం కూడా జరుగుతోంది. నగరంలోని మూసి నదిని కూడా థేమ్స్ నది మాదిరిగా మార్చాలన్న తపనతో సిఎం రేవంత్ ఉన్నారని ఆ క్రమంలోనే పాతబస్తీకి చెందిన పార్టీ నేతగా ఆహ్వానించి ఉండవచ్చని మరో కథనం.

# దివ్యాంగులకు ప్రత్యేక శాఖ కోసం ప్రభుత్వ పెద్దలతో చర్చిస్తా

## తెలంగాణ జనసమితి అధినేత ప్రొ. కోదండరామ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 20, ప్రభాతవార్త:** దివ్యాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయడంతో పాటు, వారెదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'నూతన ప్రభుత్వం-వికలాంగుల అభివృద్ధి' అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వికలాంగులకు అన్ని విధాలుగా తననుంచి మద్దతు ఉంటుందని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. మార్పును సాధించుకోవడానికి ప్రయత్నం జరగాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా తను ప్రభుత్వపెద్దలతో సంప్రదింపులు జరిపి సమస్యల సాధనకు ప్రయత్నిస్తానన్నారు. సౌకర్యాలు, హక్కులు ఎదగడానికి మెట్లు అని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల హక్కులు, చట్టాలు పూర్తిగా రాష్ట్రంలో అమలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా వికలాంగులకు మొదటి తేదీ నుంచి ఐదవ తేదీ లోపు వారి బ్యాంక్ ఎకౌంట్‌లలో ఫించన్ రూ.6వేలు



ప్రసంగిస్తున్న తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్

ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ జనసమితి నాయకులు అంబటి శ్రీనివాస్, పిడబ్ల్యు నాయకురాలు ఝాన్సీ, కాంగ్రెస్ పార్టీ నేత ప్రఫుల్‌రాంరెడ్డి, ఎస్.యాదగిరి, సుబ్బారావు, వికలాంగుల సంఘం నాయకులు సంది శ్రీనివాస్, నర్సింహా, రవీందర్, పి.శ్రీనివాసన తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బెదరించిన వ్యక్తిని గుర్తించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** బిజెపి నాయకుడు, గోషామహల్ ఎంఎల్ఎ రాజాసింగ్‌కు వరుసగా ఫోన్‌లు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని సైబర్ పోలీసులు గుర్తించారు. శ్రీరామ నవమి శోభా యాత్రను చేబట్టవద్దని, ఇలాచేస్తే చంపేస్తానని రాజాసింగ్‌ను కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి బెదిరిస్తుండడం తెలిసిం దే. దీనిపై రాజాసింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు డిజిపి రవి గుప్తాను కూడా నేరుగా కలిసి తనకు భద్రత కల్పించాలని కోరడం విదితమే. దీనిపై రంగంలో దిగిన సైబర్ పోలీసులు రాజాసింగ్‌కు వస్తున్న బెదిరింపు కాల్స్‌పై టెక్నాలజి ఆధారంగా విచారణ చేబట్టగా బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి కువైత్‌లో వుంటున్న మహమ్మద్ ఖాసీంగా తేలింది.

పాతబస్తీలోని చాంద్రాయణగుట్టకు చెందిన ఖాసీం మొదట దుబాయ్‌కు ఉపాధి నిమిత్తం వెళ్లి 14 ఏళ్లుగా కువైత్‌లో వుంటున్నట్లు పోలీసుల విచారణ లో తేలింది. ఇంటర్నెట్ ప్రోటోకాల్ టెక్నాలజి ద్వారా ఖాసీం ఈ బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. కాగా రాజాసింగ్‌ను చంపుతానని బెదిరించిన ఖాసీం కోసం పోలీసులు లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కువైత్‌లో వున్న ఖాసీంను భారత్‌కు రప్పించి, అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

# హైకోర్టుకు వ్యవసాయ వర్సిటీ భూములు ఇవ్వొద్దు

## జిఒను ఉపసంహరించుకోవాలి

## బిఎస్‌పి రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్ర హైకోర్టు నిర్మాణం కోసం వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయాల భూములను ఇవ్వొద్దని బహుజనసమాజ్ పార్టీ(బీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైకోర్టు నిర్మాణం కోసం 100 ఎకరాల భూములను కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 55ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం ఎదుట గత 12 రోజులుగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం సంఘీబావం తెలిపారు. ప్రపంచానికి అన్నంపెట్టే రైతాంగానికి నూతన వంగడాలను సృష్టించి, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వ్యవసాయ శాస్త్రవేత్తలను అందించిన వర్సిటీ భూముల్లో హైకోర్టు నిర్మాణం చేపబడితే వర్సిటీ బయోడైవర్సిటీ దెబ్బతిని, అరుదైన పక్షులు, జంతువులు, వృక్ష జాతుల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వర్సిటీ భూములను బలవంతంగా గుంజుకని, హైకోర్టు కేటాయించక పోవడమంటే వ్యవసాయరంగాన్ని తుంగలో తొక్కి, గ్రామీణ ప్రాంత యువతను విద్యకు దూరం చేయడానికి ప్రభుత్వం పన్నినకుట్ర అని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా వర్సిటీలో మెడిసినల్ ప్లాంట్స్, విత్తనాలు లాంటి అనేక వంగాలపై ఎన్నో రకాల పరిశోధనలు జరిగాయని గుర్తుచేశారు. విమానాశ్రయానికి ఐటీ కంపెనీలకు దగ్గర ఉన్న వర్సిటీలో హైకోర్టు నిర్మాణం చేపడుతుంటే రియల్‌ఎస్టేట్ చేసే కుట్ర ఉందని ఆరోపించారు.

# వివాహేతర బంధంతోనే భర్త హత్య

## ప్రియుడితో కలిసి ప్రణాళిక.. రూ. 50 వేల ఒప్పందం

## ఐదుగురు నిందితుల అరెస్ట్.. సంగారెడ్డి డిఎస్పీ రమేష్‌కుమార్

**జోగిపేట, జనవరి 20, ప్రభాతవార్త:** వివాహేతర బంధం నేపథ్యంలో భర్తను అడ్డు తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి హత్య చేయించిన ఉదంతాన్ని జోగిపేట పోలీసులు ఒక్కరోజులో ఛేదించారు. శుక్రవారం అందోలు నుండి వ్యక్తి అదృ శ్యమైన కేసును పోలీసులు ఛేదించారు. శనివారం జోగిపేట పోలీస్‌స్టేషన్‌లో సంగారెడ్డి డిఎస్పీ రమేష్ కుమార్ మీడియాకు వివరించారు. అందోలు మండల పరిధిలోని మన్‌సాన్‌పల్లికి చెందిన పాపన్నపేట కల్పనకు చాకలి మల్లేశంతో 2015లో పెళ్లి జరిగింది. కాగా కల్పన స్వగ్రామానికి చెందిన మచ్కూరి మహేష్‌ను ప్రేమించటంతోపాటు వివాహం అనంతరం కూడా అతనితో వివాహేతర బంధం



చాకలి మల్లేశం హత్య వివరాలను వెల్లడిస్తున్న సంగారెడ్డి డిఎస్పీ రమేష్‌కుమార్

కొనసాగిస్తూ వస్తున్నది. అయితే వారిద్దరు కలుసుకోవడానికి తన భర్త మల్లేషం అడ్డువస్తున్నాడని, అతన్ని అడ్డుతొలగించాని కల్పన తన ప్రియుడు మహేష్‌ను కోరింది. మహేష్ మరో ఇద్దరి సహకారం తీసుకుని మల్లేషంను హత్య చేశాడు. డిసెంబర్ నుంచే మల్లేషం హత్యకు ప్రణాళికవేసి అతని దినచర్యను గమనించారు. శుక్రవారం ఉదయం మహేష్ మరో ఇద్దరు తలారి మహేష్, వడ్డరి మహేష్ సహకారం తీసుకుని తన ఇంట్లో నుంచి మల్లేష్ బయటకు రాగానే, అతడి తలపై బండరాయితో మోది, కారులో పడేసి వారు పారిపోయారు. కారులో అతన్ని గొంతు నులమటంతోపాటు తీవ్రంగా కొట్టడంతో చాకలి మల్లేష్ చనిపోయాడు. తర్వాత మృతదేహాన్ని శుక్రవారం సాయంత్రం రామాయంపేటకు చేరుకుని చెరువు వద్ద రాళ్లపై పడేసి పెట్రోల్ పోసి తగులపెట్టారు. ఈ కేసులో చాకలి మల్లేషం అదృశ్యం వెనుక కుటుంబసభ్యులపై అనుమానం వచ్చి భార్య కల్పనకు వివాహేతర బంధం ఉన్నట్లు గుర్తించి, ఆ దిశగా విచారణ రిపారు. ఫోన్‌కాల్ ట్రాకింగ్‌తో ప్రియుడు నిందితుడు మల్లేశంను పట్టుకుని విచారించగా హత్య చేసినట్లు అంగీకరించారు. మల్లేశంను అంత మొందించేందుకు మహేష్ యాభైవేలకు తలారి మహేష్‌తో ఒప్పందం కుదుర్చు కుని, ఆమేరకు 35వేలను ఇచ్చాడు. కేసులో నిందితులందరినీ అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పీ రమేష్ తెలిపారు.

# రెయిలింగ్‌ను ఢీకొన్న కారు.. ముగ్గురు మృతి

## మరో ఇద్దరికి తీవ్రగాయాలు.. నగర శివార్లలో ప్రమాద ఘటన



రెయిలింగ్‌కు ఢీకొట్టిన కారు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి సమయంలో అతి వేగంగా వస్తున్న ఓ కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌కు ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ముగ్గురు దుర్మరణం పాలుకాగా మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఉదంతరం పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగింది. ఈ ఘోర ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. గోల్కొండ ఫతేదర్వాజాకు చెందిన మహ్మద్ సాజీద్ (18) శుక్రవారం అర్ధరాత్రి 11.30 - 12.00 సమయంలో తన స్నేహితులైన రాజేంద్రనగర్ హసన్‌నగర్‌కు చెందిన మహ్మద్ అక్బర్ (22), లంగర్‌హౌస్‌కు చెందిన నాజియా బేగం (23), రాజేంద్రనగర్ హసన్‌నగర్‌కు చెందిన నయీముద్దీన్ (21), టోలిచౌకి నదీం కాలనీకి చెందిన ముస్కాన్ మెహరాజ్ (22)లతో కలిసి వేగంగా కారు (నెం.టిఎస్ 13 ఎఫ్ఎ 2843)లో మామిడిపల్లి హార్డ్‌వేర్ పార్కు-2 ఆదాని ఎయిరో సేస్ కంపెనీ సమీపంలోని రోడ్డు గుండా వేగంగా వెళ్తున్నాడు. ఈ క్రమంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న రెయిలింగ్‌కు ఢీకొట్టింది. దీంతో కారు నుజ్జు నుజ్జు కాగా దానిని నడిపిన మహ్మద్ సాజిద్‌తో పాటు మహ్మద్ అక్బర్, నాజియా బేగంలు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. తీవ్ర గాయాల పాలైన నయీముద్దీన్, ముస్కాన్ మెహరాజ్‌లను మైలార్‌దేవ్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగే ఘోర ప్రమాదానికి కారణమైందని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసును నమోదు చేసుకొని పహాడీషరీఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపగణాంక అధికారి పోస్టును మల్టీజోన్ పోస్టుగా మార్చాలి

## ఉపముఖ్యమంత్రి భట్టికి టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ఉప గణాంక అధికారి పోస్టుని మల్టీజోన్ పోస్టుగా మార్చాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ అర్థగణాంక శాఖ డిపార్ట్‌మెంటల్ ఫోరం రూపొందించిన 2024 డైరీని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం ప్రజాభవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో నేతలు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల పీఆర్‌సీ గురించి, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం, పెండింగ్ డీఏలు, సీపీఎస్ రద్దు, 317 జీవోలో జరిగిన అన్యాయాలను పరి చేయాలని కోరారు. ఉద్యోగులకు చందాతో కూడిన ఆరోగ్య కార్డ్స్ మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న 84 మంది తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకురావాలని టీఎన్‌జీవో నేతలు భట్టి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని త్వరలో ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారానికి హామీ ఇచ్చారని జగదీశ్వర్ తెలిపారు.

# ఐశ్వర్య ఫెర్టిలిటీ సెంటర్‌పై డ్రగ్స్ కంట్రోల్ దాడులు

## లైసెన్స్ లేకుండా ఫార్మసీ నిర్వహిస్తున్న గుట్టురట్టు

## రూ.10 లక్షల ఔషధాలు జప్తు

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** సంతానం లేని దంపతులకు సంతానం కలిగేలా చూస్తున్న ఫర్టిలిటీ సెంటర్లకు ఇటీవల కాలంలో బాగా డిమాండ్ పెరగడం తెలిసిందే. ఈ క్రమంలోనే అనేక ఫర్టిలిటి సెంటర్లు అడ్డగోలుగా వ్యవహరించడం మొదలు పెట్టాయి. నిబంధనలు తుంగలోతొక్కి ఇష్టానుసారంగా దంపతులకు సెక్స్ హార్మోన్స్ సహా ఇతర కామ ప్రేరేపిత మందులు ఇవ్వడం మొదలు పెట్టాయి. ఇదే సమయంలో ఇంకొన్ని ఫర్టిలిటీ కేంద్రాలు ఎలాంటి లైసెన్స్‌లు లేకుండానే దంపతులకు సంతానం కలిగేలా చేసేందుకు ఔషధాలను సైతం ఇస్తున్న వైనాన్ని డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికారులు రట్టుచేశారు. నగరంలోని మలక్‌పేట్‌లోని టివి టవర్ సమీపం లో గల ప్రముఖ ఫెర్టిలిటీ కేంద్రంగా పేరున్న ఐశ్వర్య ఫెర్టిలిటీ సెంటర్‌లో ఈ గోల్‌మాల్ రాకెట్ జరుగుతుండగా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాని బండారాన్ని బయట పెట్టారు. ఈ ఫెర్టిలిటి కేంద్రంలో వున్న ఫార్మాసికి డ్రగ్స్ కంట్రోల్ నుంచి ఎలాంటి లైసెన్స్ మంజూరు కాలేదు. అయితే తప్పుడు లైసెన్స్‌తో ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రం నిర్వాహకులు ఫార్మసీని నడుపుతూ సంతానం కోసం వచ్చే దంపతులకు ఇందులో నుంచి ఔషధాలను విక్రయిస్తున్నారు. ఐశ్వర్య ఫెర్టిలిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరిట ఒక తప్పుడు లైసెన్స్‌ను అమాంబాపతుగాళ్ల దగ్గర నుంచి తీసుకుని, ఇదే అసలైన లైసెన్స్‌గా నిర్వాహకులు అందరిని నమ్మిస్తున్నారు. డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు ఈ కేంద్రం గోల్‌మాల్ వ్యవహారాలపై సమాచారం అందగా వారు శనివారం నాడు దాడులు నిర్వహించి మొదట ఫార్మసీ లైసెన్స్‌ను పరిశీలించగా ఇది తప్పుడుదని తేలింది. కాగా దాడుల సందర్భంగా ఐశ్వర్య ఫెర్టిలిటీ ప్రధాన నిర్వాహకుడు అనిల్ బోడసు సరైన సమాధానాలు చెప్పక పోవడంతో పాటు చిత్తం వచ్చినట్లు మాట్లాడాడు. ఇక్క డ వున్న ఫార్మసిస్ట్ కూడా ఎలాంటి అర్హత లేని వ్యక్తిగా తేలింది. ఐశ్వర్య ఫెర్టిలిటి కేంద్రంలో వున్న ఫార్మసీలో ఎలాంటి లైసెన్స్ లేకుండానే పెద్ద ఎత్తున ఔషధాలను నిలువ వుంచినట్లు తేలింది. వీటిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు జప్తు చేశారు. పట్టుబడ్డ ఔషధాలలో దంపతులకు సంతానం కలిగేందుకు వాడే సెక్స్ హార్మోన్స్ ట్యాబ్లెట్లు, ఇంజక్షన్లు, ఇతర క్యాప్సు ల్స్, యాంటి బయోటిక్స్ వున్నాయి. వీటిని జప్తు చేయడంతోపాటు ఐశ్వర్య ఫెర్టిలిటీ కేంద్రం ప్రధాన నిర్వాహకుడు అనిల్‌ను అదుపులోకి తీ సుకుని విచారి స్తున్నారు. డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి నేతృత్వంలో అసిస్టెంట్ డైరెక్టర్ డి.సరిత, ఇన్‌స్పెక్టర్లు అనిల్, గోవింద్ సింగ్, లక్ష్మీనారాయణ త దితరులు ఈ దాడులు నిర్వహించారు. కాగా నకిలీ మందులు, లైసెన్స్ లేకుండా కొనసాగుతున్న ఫార్మసీల గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే డ్రగ్స్ కంట్రోల్ టోల్ ఫ్రీ నంబర్ 1800 599 6969కు ఉదయం పదిన్నర గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్య ఫోన్‌చేసి తెలపాలని డ్రగ్స్ కంట్రోల్ విభాగం ఐజి కమలాసన్ రెడ్డి కోరారు.




డ్రగ్స్ కంట్రోల్ విభాగం సీజ్ చేసిన ఐశ్వర్య ఫార్మసి

# చెత్త సేకరణ బండిలో ఆధార్‌కార్డులు!

## పోస్ట్‌మాన్ నిర్లక్ష్యం.. విచారణ చేపట్టిన తపాల అధికారులు

**చౌడపూర్, జనవరి 20, ప్రభాతవార్త :** చౌడపూర్ మండల కేంద్రంలో శనివారం చెత్తం సేకరించే ట్రాక్టర్‌లో దాదాపు 400కుపైగా ఆధార్‌కార్డులు పడి ఉండగా స్థానికులు గుర్తించి, పంచాయతీ సిబ్బందిచే మండల తహసీల్దార్‌కి అప్పగించారు. చెత్తకుప్పలో పడివున్న ఆధార్ కార్డులను గ్రామ స్తులు కొన్ని తమ ఆధార్‌కార్డులను గుర్తించి తీసుకోగా, మిగిలినవి తహ సీల్దార్‌కు అప్పగించారు. రోజు మాదిరిగా గ్రామపంచా యతీకి చెందిన చెత్తను సేకరించే ట్రాక్టర్, గ్రామంలోని ఒక వీధికి వెళ్లగా కాలనీవాసులు గమనించి చూడగా దాదాపు 400కుపైగా ఆధార్‌కార్డుల కుప్ప గమనించి పంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. చౌడపూర్ గ్రామానికి చెందిన పోస్టమాన్ నర్సింలు కొన్నేళ్లుగా ఆధార్‌కార్డులు, పాన్‌కార్డులు ప్రజలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించి శుక్రవారంరాత్రి నిలిపి ఉన్న చెత్త ట్రాక్టర్‌లో వేసి ఉండొచ్చని గ్రామస్తులు అన్నారు. దాదాపు నాలుగైదు సంవత్స రాలుగా ఉన్న కార్డులను గుర్తించామని స్థానికులు తెలిపారు.



చెత్త సేకరణ ట్రాక్టర్‌లో వేసిన ఆధార్ కార్డులు

విషయం తెలుసుకున్న తపాలా అధికారులు మెయిల్ వెర్షిల్ బుచ్చయ్య, చౌడపూర్ గ్రామపంచాయతీ చేరుకొని ప్రజలకు నుంచి వివరాలు సేకరించారు. దాదాపు 216 ఆధార్‌కార్డులను తహసీల్దార్ ప్రభులు, సర్పంచ్ రంగారెడ్డి నుంచి మెయిల్ వెర్షిల్ బుచ్చయ్య సేకరించారు. గ్రామస్థుల నుంచి సేకరించిన రికార్డుల వివరాలను ఐపిఒకు నివేదిక అందిస్తామని, విచారణ తర్వాత ఉన్నతాధికారులు పోస్ట్‌మాన్‌పై చర్యలు తీసుకుంటామని బుచ్చయ్య తెలిపారు.

# నీటి పారుదల శాఖాధికారులకు కోర్టు ధిక్కరణ నోటీసులు

## విచారణ 22 కి వాయిదా

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** నీటిపారుదల ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని గతంలో కోర్టు జారీ చేసిన ఆదేశాలకు ఖాతరు చేయకపోవడంతో రాష్ట్ర నీటిపారుదల శాఖాధికారులకు కోర్టు ధిక్కారణ నోటీసులను హైకోర్టు జారీ చేసింది. కోర్టును ధిక్కరించినందుకు ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలని స్పష్టం చేసింది. అంతేగాక, ఎందుకు బకాయిలు చెల్లించలేదు...కోర్టు ఉత్తర్వులు ఖాతరు చేయకపోవడంపై వివరణ ఇవ్వాలని కోరుతూ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బి విజయసేన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి విచారణను ఈ నెల 22 కి వాయిదా వేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రామగుండం మండలం ఎల్లంపల్లిలోని శ్రీపాదసాగర్ మొదటి దశ పనులకు సంబంధించిన రూ. 76.53 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లా కోడేరు మండలం జొన్నలబొగుడ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులకు రూ. 28.97 కోట్లు బిల్లులు చెల్లించకపోవడంతో సంబంధిత కంట్రాక్టర్లు నవయుగ, ఐవీఆర్‌సీఎల్ - ఎస్‌డబ్ల్యు సంస్థలు హైకోర్టును ఆశ్రయించగా పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాలు అమలు చేయకపోవడంతో కంట్రాక్టర్లు కోర్టు ధిక్కార పిటిషన్లు దాఖలు చేశారు. వాటిని విచారించిన న్యాయమూర్తి ధిక్కార నోటీసులు జారీ చేశారు. నీటిపారుదల ఇంజినీర్ ఇన్ చీఫ్ సి మురళీధరరావుతో పాటు సంబంధిత ప్రాజెక్టుల సీఈలకు నోటిసులు ఇచ్చారు.

# సిఐడికి చిక్కిన నకిలీ పాస్‌పోర్టుల తయారీ ముఠా

## శ్రీలంక వలసదారులతోపాటు మరికొందరికి వీటి అందజేత

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నకిలీ పాస్ పోర్టులను తయారు చేస్తున్న ఓ ముఠాను సిఐడి అధికారులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో నకిలీ పాస్‌పోర్టులతో పాటు వీటి తయారీకి అవసర ం అయ్యే పత్రాలు (ఇవి కూడా నకిలీవి) ఇంకొన్ని వస్తువులను జప్తు చేసినట్లు తెలిసింది. హైదరాబాద్, జగిత్యాల, కోరుట్ల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో ఈ గోల్‌మాల్ రాకెట్‌కు సంబంధించి సిఐడి అధికారులు సోదాలు ని ర్వహించారు. శ్రీలంకతో పాటు ఇతర దేశాల నుంచి భారత్‌కు అక్రమంగా వలస వచ్చి వారిని, చట్ట విరుద్ధంగా ఇక్కడ వుంటున్న వారిని భారత పౌరులుగా చ లామణి అయ్యేలా విధంగా ఈ ముఠా నకిలీ పాస్‌పోర్టులను తయారు చేస్తోందని తేలింది. ఈ సందర్భంగా 108 నకిలీ పాస్‌పోర్టులతో పాటు పెద్ద సంఖ్యలో బోగస్ పత్రాలు, సెల్‌ఫోన్లు, సింకార్డులను జప్తు చేశారు. ఈ ముఠాకు నాయకుడుగా వున్న అబ్దుస్ సత్తార్ ఉస్మాన్ అల్ జవహరితో పాటు మరో 11 మందిని సిఐడి అధికారులు అరెస్టు చేసినట్లు తెలిసింది.



అభివాదం చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, మేడి పాపయ్య, గాలి వినోద్‌కుమార్ తదితరులు

# మాదిగలకు మంత్రి పదవి, రెండు ఎంపి సీట్లు కేటాయించాలి

## దళిత ఐఎఎస్, ఐపిఎస్‌లకు ప్రాధాన్యత పోస్టులు ఇవ్వాలి

### మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 60లక్షల జనాభా కలిగిన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం పదవులు కేటాయించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రొ. ఆడం, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ రత్నం, ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు మరొక్క మంత్రి పదవి ,రెండు ఎంపిసీట్లు, ఒక రాజ్యసభ, ఎమ్మెల్సీ కేటాయించాలని అలాగే నామినేటడ్ పోస్టుల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలకు కాంగ్రెస్‌పార్టీతో ఎంతో ఆత్మీయత, విడదీయరాని బంధం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో మాదిగలు ముందు పోవడం జరిగిందని కెసిఆర్ సిఎం అయ్యాక దళితులకు అమలు చేయలేని అమీలు ఇచ్చి దళితవర్గాల మధ్య చిచ్చుపెట్టాడన్నారు. అలాగే మాదిగ ఉన్నతస్థాయి అధికారులను ప్రగతిభవన్ నుంచి సెక్రటేరియట్ వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో భాగస్వామ్యం కాకుండా కుట్రలు చేశారన్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ ఐఎఎస్, ఐపిఎస్ ఆఫీసర్లకు సముచిత స్థానం కల్పించి, మాదిగ, మాదిగ ఉపకులాలకు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాదిగ అడ్వకేట్ జేఏసీ కొమ్ము ప్రవీణ్‌కుమార్, పులిజాల గెల్వయ్య, బానాల మంగేష్, జి.డి నర్సింహమాదిగ, చింతల రాజలింగం, అందె రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు భూముల కేటాయింపు జిఓ 55ను ఉపసంహరించుకోవాలి

## వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శికి ఎబివిపి వినతి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర హైకోర్టు నిర్మాణం కోసం వ్యవసాయ, ఉద్యానవన యూనివర్సిటీలకు చెందిన 100 ఎకరాలను కేటాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 55ను ఉపసంహరించుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ ఝాన్సీ వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయం. వ్యవసాయానికి ఉపయోగపడే వినూత్న పరిశోధనలు, పరిణామాలు జరుగు తున్న ప్రదేశమని, కాబట్టి జీవో నంబర్ 55ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ యూనివర్సిటీ భూములు వేలాది వ్యక్తులకు జీవితాలను అందిస్తోందన్నారు. వృక్షజాలం, జంతుజాలం ఈ ప్రాంతానికి ఆకర్షణ దీన్ని సంరక్షించి కాపాడాలన్నారు. విద్యార్థి వ్యతిరేక, తెలంగాణ వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వంపై అన్ని విధాలుగా పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వాలు ఏవైనా యూనివర్సిటీ భూములను ఇవ్వడానికి చూస్తున్నారని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల అభివృద్ధి అంటే సమాజ అభివృద్ధిగా చూడాలన్నారు.

## అయోధ్య రామమందిరం ప్రారంభ వేళ..

# 150 కోట్ల మంది ప్రజల ఆకాంక్ష

## హిందువుల మనోభావాలు దెబ్బతీయడం

### కాంగ్రెస్‌కు అలవాటే: డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** హిందువుల మనోభావాలను దెబ్బతీయడం, మైనారిటీలకు వత్తాసు పలకడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని, అందుకే ఆ పార్టీని దేశ ప్రజలు చీదరించుకుంటున్నారని బిజెపి ఎంపి డాక్టర్ కె లక్ష్మణ్ ఆరోపించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం కార్యక్రమం సందర్భంగా నిజాం కళాశాల ప్రాంగణంలో వర్చువల్‌గా తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లకు శనివారం లక్ష్మణ్ భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామమందిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిష్ఠతో పాల్గొంటున్నారని, దాన్ని కూడా రాజకీయం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. రామమందిరం ప్రారంభోత్సవం అంటే 150 కోట్లమంది కల అని అభివర్ణించారు.

1526 లో మందిరాన్ని బాబర్ నేల మట్టం చేశారని ఆరోపించారు. రాముల వారి మందిరం ప్రారంభోత్సవానికి అందరు కూడా వెళ్లలేరు కాబట్టి ఇక్కడి నుంచి తిలకించేందుకు నిజాం కళాశాలలో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 22 న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, రాష్ట్ర గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో పాటు నగర ప్రముఖులు పాల్గొంటారని లక్ష్మణ్ వెల్లడించారు.

# ధరణిపై మధ్యంతర నివేదిక

## లోతైన విచారణ జరుగుతోంది: కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ధరణిపై మధ్యంతర నివేదిక ప్రభుత్వంకు అందజేస్తామని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ధరణిపై లోతైన విచారణ జరుగుతోంది విధ్వంసం అయిన వ్యవస్థను చక్కదిద్దడానికి కొత్త ప్రభుత్వంకు కనీసం ఒక సంవత్సరమైన పడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో భూముల రిజిస్ట్రేషన్ వ్యవస్థచాలా బాగుంది. దానిని అధ్యయనం చేస్తామని ఆయన తెలిపారు. ఓటమిని జీర్ణించుకోలేక బిఆర్‌ఎస్ నాయకులు హరీష్‌రావు కెటిఆర్ మాట్లా డుతున్నారని దుయ్యబట్టారు. గతంలో దావోస్ వెళ్ళి కెటిఆర్ కాకిలెక్కలు చెప్పారని కోదండ రెడ్డి గుర్తుచేశారు కాంగ్రెస్ హయాంలో ఇచ్చి హామిలు నెరవేరుస్తుందని తెలిపారు.

# రెండు రోజులపాటు ఓటర్ నమోదుకు స్పెషల్ డ్రైవ్

## ఎన్నికల సంఘం వెల్లడి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త :** తెలంగాణలో ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. ఈ మేరకు శని, ఆదివారాల్లో ఓటర్ నమోదుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణలు, తొలగింపులకు అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా ఈ రెండు రోజులపాటు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఓటరు నమోదుకు అవసరమైన ఫారమ్ 6, 7, 8 లను బూత్‌స్థాయి అధికారుల వద్ద ప్రజలకు అందుబాటులో ఉంచుతోంది. ఈ మేరకు ఈసీ కీలక ప్రకటన చేసింది. వచ్చే నెలనుంచి రాష్ట్రంలో వరుస ఎన్నికల నేపథ్యంలో ఈసీ చర్యలు చేపడుతోంది. పార్లమెంట్, ఆ తర్వాత స్థానిక సంస్థల వరుస ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సవరణలకు నడుంబిగించింది. ఈ నేపథ్యంలోనే సవరణలు, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదుకు వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది.

# సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా సంజీవ్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** సిపిఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సంజీవ్ నియమితులయ్యారు. అదే విధంగా పార్టీ విస్తరణలో భాగంగా ఉత్తర తెలంగాణ జోనల్ కమిటీ కార్యదర్శిగా అర్జున్, దక్షిణ తెలంగాణలోని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లా జోనల్ కమిటీ కార్యదర్శిగా మల్లన్నలను నియమించారు. రాష్ట్రంలోని గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్రపుల్లారెడ్డి ఆలోచనా విధానం వెలుగులో పార్టీ అభివృద్ధి, పీడితవర్గాల ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని నేతలు అభిప్రాయపడ్డారు. సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుకూలంగా ప్రపంచీకరణ, ఆర్థిక సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సి న అవసరం విప్లవ సంస్థలపై ఉందని అభిప్రాయపడ్డారు.

## దళితులను మోసగించడానికే

# వర్గీకరణ కమిటీ

## ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** దళితులను మోసగించడానికి వారి ఐక్యతను దెబ్బతీయడానికి బిజెపి వర్గీకరణ కమిటి వేసిందని ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ తెలిపారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ వర్గీకరణకమిటీ వేయడాన్ని ఖండిస్తుందని ప్రకటించారు. బిజెపి మరోమారు దళితులను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు. పదిసంవత్సరాలు ఏమి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఇపుడు కపట ప్రేమ చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ఉషామెహ్రా కమిటి రిపోర్ట రెడిగా వుంది చిత్తశుద్ధి వుంటే దానిని అమలు చేయండని ఆయన కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో దళితులను దగా చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కమిటీల పేరుతో కాలయాపన చేయడం మాత్ర మే అని అంతే కాకుండా దళితుల ఐక్యతకు విఘాతం కలిగించే కుట్రలగా ఆయన వర్ణించారు.

## స్వామినాథన్ కమిషన్ ఆధారంగా

# పంటలకు కనీస మద్దతు ధర నిర్ణయించాలి

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### రైతులకు లాభసాటి ధరలకు కృషి: సిఎసిపి చైర్మన్ విజయ్‌పాల్‌శర్మ



**హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త :** స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు కనీస మద్దతు ధరలను (ఎమ్మెస్పీ) నిర్ణయించాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కేంద్ర వ్యవసాయ ఖర్చులు, ధరల నిర్ణయాక కమిటీకి (సిఏసిపి) సూచించారు. హైదరాబాద్‌లో శనివారం దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ వ్యవసాయ ఖర్చుల, ధరల నిర్ణయాక కమిటీ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు పండించే ప్రతీ పంటకు సాగు ఖర్చుకు తగినట్లుగా కనీస మద్దతు ధరలు రావడం లేదన్నారు. ప్రస్తుతం పంటలకు పెట్టుబడి ఖర్చులు, కూలీల చార్జీలను దృష్టిలో ఉంచుకుని కనీస మద్దతు ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్‌కు క్వింటాలుకు 15 వేల రూపాయల వరకూ కనీస మద్దతు ధరలు ఉండేలా చూడాలన్నారు. కమిటీ చైర్మన్ విజయపాల్‌శర్మ మట్లాడుతూ రాష్ట్రాల్లో ఒకే పంట పండించడం వల్ల వైవిధ్యమైన పంటల సరళి లేకపోవడం వల్ల రైతులకు గిట్టుబాటు రావడం లేదన్నారు. మార్కెడ్ డిమాండ్‌కు అనుగుణంగా అపరాలు, నూనె గింజలను సాగు చేయాలని సూచించారు. తృణ ధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తేవాలని చెప్పారు. గ్రామ స్థాయిలో ఆహార ఉత్పత్తుల యూనిట్లను నెలకొల్పి రైతు సహకార వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. మిగిలిన రాష్ట్రాల రైతు ప్రతినిధులు, అధికారులు ఆయిల్ పామ్‌కు 18 వేల రూపాయలు, తోపాటు, పెట్టుబడికి అనుగుణంగా పసుపు, మిర్చి పంటలకు ఎమ్మెస్పీ ఉండాలన్నారు.

## లండన్‌లో పలు స్మారక కేంద్రాలను

# సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** లండన్ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి పలు స్మారక కేంద్రాలను సందర్శించారు. లండన్‌లో ప్రపంచ ప్రసిద్ధమైన,అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చారిత్రక కట్టడాలను, స్మారక కేంద్రాలను ఆయన సందర్శించారు. బిగ్‌బెన్, లండన్‌ఐ,టవర్ బ్రిడ్జ్ ఎట్ ఆల్ కట్టడాలను సిఎం తిలకించారు.

ఆ దేశ పురోగతి,ఆర్థికాభివృద్ధిలో ఈ పర్యాటక కేంద్రాల పాత్రలను సిఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు పర్యాటక కేంద్రాల అభివృద్ధి, తద్వారా వచ్చే ఆదాయం,ఉపాధి అవకాశాల కల్పన ఎలా సాధించాలనే కోణంలో సిఎం అక్కడ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేశారు.

అంతకు ముందు లండన్ వేదికగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 36 నెలల్లో మూసీని థేమ్స్ నదిలా స్వచ్ఛంగా మారుస్తామని పేర్కొన్నారు. అక్కడ రేవంత్‌కు ఘన స్వాగతం లభించింది.

ఈ సందర్భంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలతో పోటీ పడి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని సజీవ జలధారగా మార్చుతామని హామీ ఇచ్చారు. తెలంగాణలో జరుగుతోన్న కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.

# ఇదేం నీచబుద్ధి?.. విద్యుత్ బిల్లులు కట్టవద్దన్న కెటిఆర్‌పై డిప్యూటీ సిఎం భట్టి ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 20:** జనవరి నెల నుంచి విద్యుత్ బిల్లులు కట్టవద్దన్న బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. ప్రజలు విద్యుత్ బిల్లులు కట్టవద్దంటూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యల ఉద్దేశం ఏమిటి? అని ప్రశ్నించారు. నీచబుద్ధి ఉన్న వారే ఇలాంటి ప్రకటనలు చేస్తారని విమర్శించారు. రాష్ట్రం మొత్తం అంధకారంలో ఉండాలని కోరుకుంటున్నారా? లేదంటే విద్యుత్ శాఖను అప్పులపాలు చేయాలని ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా? అని నిప్పులు చెరిగారు. పాత బకాయిలు తీర్చడం కోసం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి గత ప్రభుత్వం మళ్లీ అప్పు తీసుకుందని తెలిపారు. బ్యాంకు గ్యారెంటీ ఇస్తే తప్ప రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదన్నారు.

# లాభాల్లో రూ.2 వేల కోట్ల డివెండెండ్ చెల్లించిన ఎన్టీపిసి

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను 2,182 కోట్ల రూపాయల మేర మధ్యంతర డివిడెండ్‌ను చెల్లించినట్లు కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం నేషనల్ థర్మర్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటనలో వెల్లడించిన వివరాల ప్రకారం 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి మధ్యంతర డివిడెండ్‌ను ఇటీవల విడుదల చేసినట్లు తెలియచేసింది.

# కార్మికుల సంక్షేమానికి ఆర్టీసి బీమా ఒప్పందం

## ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ. కోటి వరకు బీమాకు అగ్రిమెంట్

### యుబిఐతో ఒప్పందం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తమ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం టీఎస్‌ఆర్టీసీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో ప్రమాద బీమా ఒప్పందం చేసుకున్నది. ఈ మేరకు ఎండీ సజ్జన్నార్ ప్రమాదబీమా వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం గతంలో ఉన్న రూ. 40లక్షల బీమా రూ. కోటికి చేరింది. శనివారం బస్‌భవన్‌లో ఆర్టీసీ ఎండి సజ్జన్నార్, యూబీఐ సీజీఎం అండ్ జోనల్ హెడ్ భాస్కర్‌రావులు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నారు. రహదారి ప్రమాదాల్లో అకాల మరణాలకు గురైన, శాశ్వత అంగవైకల్యాఆనికి గురైనా ఈ బీమా పథకం కింద పరిహారం లభించనుంది. యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్స్ అకౌంట్ కింద రూ. కోటి వరకు బీమా మొత్తం అందించనున్నారు. రూపే కార్డుద్వారా మరో రూ. 12 లక్షల వరకు బీమా వరినంతచనుంది. ఎటువంటి ప్రీమియం చెల్లించకుండానే మొత్తంగా రూ. 1.12 కోట్ల ప్రమాద బీమాను యూబీఐ సహకారంతో బాధిత కుటుంబాలకు ఆర్టీసీ యాజమాన్యం అందించనుంది. ఫిబ్రవరి 1నుంచి ఈ బీమా అమలులోకి రానున్నది.

# తొలిరోజు 43వేల దరఖాస్తులు

## ఓటర్ల నమోదు ప్రత్యేక సవరణకు విశేష స్పందన

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఈసీ నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియ తొలిరోజు విజయవంతమైంది. తొలిరోజు 43,176 దరఖాస్తులను స్వీకరించారు.

ఇందులో ఓటర్ల నమోదుకు 25347 దరఖాస్తులు దాఖలుకాగా, ఫారం 7 దరఖాస్తులు 7984, ఫారం 8 దరఖాస్తుఉలు 9845 వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ప్రత్యేక ఓటర్ల సవరణ, నమోదు కార్యక్రమంలో భాగంగా ఈఆర్వోలు 2745 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయగా, ఏఆర్వోలు 11579 కేంద్రాలను పరిశీలించారు.


తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ విభాగం
టెండర్ ప్రకటన

హైదరాబాద్, TSCSB వద్ద స్టేషనరీ ఐటమ్‌ల సరఫరాకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. తదుపరి వివరాలు 22-01-2024 ఉ.11.00గం. నుండి http://tender.telangana.gov.in. చివరి తేది: 27.01.2024న సా.5.00గం. వరకు లేదా ముందు.

సం/-. డైరక్టర్ తరపున, TS సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైదరాబాద్.

DIPR.No.2517-DP/CL/Advt/1/2023-24 తేదీ: 20.01.2024



దక్షిణ మధ్య రైల్వే

Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

సవరణ నం. 01 తేదీ 18 జనవరి, 2024
ఇ-టెండర్ ప్రకటన నం. 05/Dy.CSTE/C-I/
SC/2023-24, తేది: 23.12.2023కు సవరణ

PUB/0068

(1) ఐటమ్ నం.1 యొక్క షెడ్యూల్-F-MSDAC భాగం

| ప్రస్తుతం వున్న వివరణ | ఈ విధంగా చదవబడాలి |
|---|---|
| ఆమోదింపబడిన పథకం యొక్క ప్రణాళిక (THY-DVD) ప్రకారం డ్యూయల్ డిటెక్షన్ మరియు OEM స్పెసిఫికేషన్‌తో, ఆటోమేటిక్ బ్లాక్ సెక్షన్‌కు తాజా సవరణలతో లేదా RDSO/SPN/176/2013 (వెర్షన్ 3) ప్రకారం మల్టీసెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ యొక్క సరఫరా. "హై ఫ్రీక్వెన్సీ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ మల్టీ సెక్షన్ టైప్ పూర్తి విధానం సెంట్రల్ ఎవాల్యుయేటర్(లు), ఒక్కొక్క ట్రాక్ సెక్షన్‌కు ఫైనల్ ట్రాక్ క్లియరెన్స్, రీసెట్ ప్యానల్స్, LV బాక్స్‌లు, డిటెక్షన్ పాయింట్స్, ట్రాక్‌సైడ్ ఎలక్ట్రానిక్స్‌కు మష్‌రూమ్ హౌసింగ్ అన్నింటితో కలిపి మరియు అన్ని ఇతర ముఖ్య అనుబంధ పరికరాలు తుది సామర్థ్యానికి పూర్తి వైర్డ్ అయిన ఆధునిక మరియు డయగ్నోస్టిక్ విధానాలు కలిపి మరియు RDSO స్పెసిఫికేషన్ నం. RDSO/SP/176/2013 (వెర్షన్-3) ప్రకారం కన్‌ఫిగ్యురేషన్‌కు పూర్తి ఎక్విప్డ్‌గా లేదా MSDAC ఎక్విప్‌మెంట్ యొక్క పూర్తి పనికి తాజా మరియు OEM స్పెసిఫికేషన్. యాక్సిల్ డిటెక్టర్‌తో ఇన్‌బిల్ట్ కేబుల్ పొడవు SSE" ఇన్‌ఛార్జ్ సూచన ప్రకారం 5/10/15 మీటర్లు ఉండాలి. (1) MSDAC అన్ని ఇన్‌డోర్ మరియు అవుట్‌డోర్ ఎక్విప్‌మెంట్‌కు తర్వాతి హైయర్ డిజిట్‌కు రౌండెడ్ ఆఫ్ అయ్యే ఫ్రాక్షనల్ పరిమాణానికి సంబంధించి 5% స్పేర్‌లు (1నం.కనీసం) సరఫరా కూడా కలిపి ఉంటుంది. (2) ఇన్‌డోర్ మరియు ఔట్‌డోర్ సర్క్యూట్స్ యొక్క పూర్తి డాక్యుమెంటేషన్ మరియు MSDAC ఎక్విప్‌మెంట్ యొక్క మేన్యువల్స్‌తో సహా ఎక్విప్‌మెంట్ వివరాలు ఈ ఐటమ్ భాగమై ఉంటుంది. (3) MSDAC విధానం పని చేయడానికి అవసరమైన విద్యుత్ సరఫరా ఏర్పాటు కూడా ఇందులో ఉంటుంది. రైల్వేలు సింగిల్ ఫేజ్ 230V AC/110V DC/24VDC మాత్రమే ఇస్తాయి. (4) ఎవాల్యుయేటర్స్‌కు ఎవాల్యుయేటర్స్‌కు మధ్య అనుసంధానం OFC ద్వారా ఉంటుంది మరియు అవుట్‌డోర్ డిటెక్షన్ పాయింట్‌కు మరియు ఎవాల్యుయేటర్ మధ్య కనెక్టివిటీ 6 క్వాడ్ కేబుల్స్ (0.9mm డయా) ద్వారా OFC పేర్కొన్న విధంగా ఉంటుంది. (5) కాంట్రాక్ట్ యొక్క సవివరణ సాంకేతిక స్పెసిఫికేషనలు మరియు ప్రత్యేక షరతులకు తదుపరి వివరాలను రిఫర్ చేయవచ్చు. (ఇన్స్పెక్షన్:RDSO)". | ఆమోదింపబడిన పథకం యొక్క ప్రణాళిక ప్రకారం డ్యూయల్ డిటెక్షన్ మరియు OEM స్పెసిఫికేషన్‌తో, ఆటోమేటిక్ బ్లాక్ సెక్షన్‌కు తాజా సవరణలతో లేదా RDSO/SPN/176/2013 (వెర్షన్ 3) ప్రకారం మల్టీసెక్షన్ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ యొక్క సరఫరా. "హై ఫ్రీక్వెన్సీ డిజిటల్ యాక్సిల్ కౌంటర్ మల్టీ సెక్షన్ టైప్ పూర్తి విధానం సెంట్రల్ ఎవాల్యుయేటర్(లు), ఒక్కొక్క ట్రాక్ సెక్షన్‌కు ఫైనల్ ట్రాక్ క్లియరెన్స్, రీసెట్ ప్యానల్స్, LV బాక్స్‌లు, డిటెక్షన్ పాయింట్స్, ట్రాక్‌సైడ్ ఎలక్ట్రానిక్స్‌కు మష్‌రూమ్ హౌసింగ్ అన్నింటితో కలిపి మరియు అన్ని ఇతర ముఖ్య అనుబంధ పరికరాలు తుది సామర్థ్యానికి పూర్తి వైర్డ్ అయిన ఆధునిక మరియు డయగ్నోస్టిక్ విధానాలు కలిపి మరియు RDSO స్పెసిఫికేషన్ నం. RDSO/SP/176/2013 (వెర్షన్-3) ప్రకారం కన్‌ఫిగ్యురేషన్‌కు పూర్తి ఎక్విప్డ్‌గా లేదా MSDAC ఎక్విప్‌మెంట్ యొక్క పూర్తి పనికి తాజా మరియు OEM స్పెసిఫికేషన్. యాక్సిల్ డిటెక్టర్‌తో ఇన్‌బిల్ట్ కేబుల్ పొడవు SSE" ఇన్‌ఛార్జ్ సూచన ప్రకారం 5/10/15 మీటర్లు ఉండాలి. (1) MSDAC అన్ని ఇన్‌డోర్ మరియు అవుట్‌డోర్ ఎక్విప్‌మెంట్‌కు తర్వాతి హైయర్ డిజిట్‌కు రౌండెడ్ ఆఫ్ అయ్యే ఫ్రాక్షనల్ పరిమాణానికి సంబంధించి 5% స్పేర్‌లు (1నం.కనీసం) సరఫరా కూడా కలిపి ఉంటుంది. (2) ఇన్‌డోర్ మరియు ఔట్‌డోర్ సర్క్యూట్స్ యొక్క పూర్తి డాక్యుమెంటేషన్ మరియు MSDAC ఎక్విప్‌మెంట్ యొక్క మేన్యువల్స్‌తో సహా ఎక్విప్‌మెంట్ వివరాలు ఈ ఐటమ్ భాగమై ఉంటుంది. (3) MSDAC విధానం పని చేయడానికి అవసరమైన విద్యుత్ సరఫరా ఏర్పాటు కూడా ఇందులో ఉంటుంది. రైల్వేలు సింగిల్ ఫేజ్ 230V AC/110V DC/24VDC మాత్రమే ఇస్తాయి. (4) ఎవాల్యుయేటర్స్‌కు ఎవాల్యుయేటర్స్‌కు మధ్య అనుసంధానం OFC ద్వారా ఉంటుంది మరియు అవుట్‌డోర్ డిటెక్షన్ పాయింట్‌కు మరియు ఎవాల్యుయేటర్ మధ్య కనెక్టివిటీ 6 క్వాడ్ కేబుల్స్ (0.9mm డయా) ద్వారా OFC పేర్కొన్న విధంగా ఉంటుంది. (5) కాంట్రాక్ట్ యొక్క సవివరణ సాంకేతిక స్పెసిఫికేషనలు మరియు ప్రత్యేక షరతులకు తదుపరి వివరాలను రిఫర్ చేయవచ్చు. (ఇన్స్పెక్షన్:RDSO)". |

(2) ఐటమ్ నం.1 యొక్క షెడ్యూల్-G-ఇంజనీరింగ్ భాగం

| ప్రస్తుతం వున్న వివరణ | ఈ విధంగా చదవబడాలి |
|---|---|
| టైపికల్ డ్రాయింగ్ నం. S.C. రైల్వే Drg నం. C5757 ప్రకారం ABS హట్ (16 m X 5.5m) కు ఫౌండేషన్‌తో కలిపి ప్రి స్ట్రెస్డ్ ప్రీకాస్ట్ RCC స్ట్రక్చర్ యొక్క డిజైన్, సరఫరా, రవాణా మరియు స్థాపన మరియు టెక్నికల్ స్పెసిఫికేషన్ ప్రకారం 3.8 డ్యూలీ అడాప్టింగ్ తగిన ఫౌండేషన్ మరియు సూపర్ స్ట్రక్చర్ డిజైన్, ఒక ప్రత్యేకమైన లొకేషన్ వద్ద M/s RITESచే చెక్ చేయబడిన నిరూపణతో డిజైన్‌లు మరియు NABL ఆమోదిత ప్రయోగశాలల నుండి మట్టి నమూనా పరీక్ష చేయటం. Dy.CE/వర్క్స్/SCR; తేదీ: 13.09.2023. లెటర్ నం. SCRHQ0 ENGG(SOR)/1/2020ప్రకారం Dy.CE/వర్క్స్/SCRచే జారీ అయిన ఆమోదిత జాబితా ప్రకారం ఉపయోగించిన అన్ని మెటీరియల్స్ ఉండాలి. ట్రాక్ నిర్మాణం నుండి ABS హట్ వరకు సరియైన అప్రోచ్ ఏర్పాటు దీనితో కలిపే ఉంటుంది. అప్రోచ్ వెడల్పు ఒక మీటర్ కంటే తక్కువ వుండకూడదు. | టైపికల్ డ్రాయింగ్ నం. S.C. రైల్వే Drg నం. C5757 ప్రకారం ABS హట్ (14 m X 5.5m) కు ఫౌండేషన్‌తో కలిపి ప్రి స్ట్రెస్డ్ ప్రీకాస్ట్ RCC స్ట్రక్చర్ యొక్క డిజైన్, సరఫరా, రవాణా మరియు స్థాపన మరియు టెక్నికల్ స్పెసిఫికేషన్ ప్రకారం 3.8 డ్యూలీ అడాప్టింగ్ తగిన ఫౌండేషన్ మరియు సూపర్ స్ట్రక్చర్ డిజైన్, ఒక ప్రత్యేకమైన లొకేషన్ వద్ద M/s RITESచే చెక్ చేయబడిన నిరూపణతో డిజైన్‌లు మరియు NABL ఆమోదిత ప్రయోగశాలల నుండి మట్టి నమూనా పరీక్ష చేయటం. Dy.CE/వర్క్స్/SCR; తేదీ: 13.09.2023. లెటర్ నం. SCRHQ0 ENGG(SOR)/1/2020ప్రకారం Dy.CE/వర్క్స్/SCRచే జారీ అయిన ఆమోదిత జాబితా ప్రకారం ఉపయోగించిన అన్ని మెటీరియల్స్ ఉండాలి. ట్రాక్ నిర్మాణం నుండి ABS హట్ వరకు సరియైన అప్రోచ్ ఏర్పాటు దీనితో కలిపే ఉంటుంది. అప్రోచ్ వెడల్పు ఒక మీటర్ కంటే తక్కువ వుండకూడదు. |


A0078

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజనీర్, (కన్‌స్ట్రక్షన్-I), సికిందరాబాద్.


# పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుస్తాం

## కృష్ణానదీ నుంచి 299 టిఎంసిలు చాలని కెసిఆర్ సంతకం పెట్టారు

### బిజెపి మాజీ రఘునందన్‌రావు ధ్వజం



**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ ఎంపి సీట్లు గెలుచుకుంటుందని బిజెపి మాజీ ఎమ్మెల్లే రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

కృష్ణా నదీ జలాల వినియోగానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. శనివారం ఇక్కడ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతి సమక్షంలో కృష్ణానదీ జలాల పంపిణీపై ఎపి, తెలంగాణ సిఎంలు చంద్రబాబు, కేసీఆర్ మధ్య జరిగిన ఒప్పందంలో 299 టిఎంసిలు చాలని కేసిఆర్ సంతకం పెట్టారని చెప్పారు. ఈ విషయం ఆనాడు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న హరీష్ రావుకు తెలుసునని, కానీ, తెలియనట్లు నటిస్తే ఎలా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు చేతనైతే ,తనతో పాటు కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్‌కుమార్ ఎంపి ఎన్నికల్లో పోటి చేయాలని సవాల్ చేశారు. వారిలో ఒక్కరు కూడా ఎంపిగా గెలవరని రఘునందన్ రావు జోస్యం చెప్పారు. కేటీఆర్‌కు బలం..గళం..దళం లేదని వ్యాఖ్యానించారు.

# ఫిల్మ్‌నగర్ సన్నిధానంలో పూజలు

500 ఏళ్లనాటి భారతీయుల కల నెరవేరబోతోంది... జనవరి 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు.. ఈ కార్యక్రమాన్ని దేశం మొత్తం ఓ పండుగలా జరుపుకుంటోంది.. ఈవేడుకకు దేశంలో సినీ, రాజకీయ,క్రీడా ప్రముఖులకు కేంద్రప్రభుత్వం ఆహ్వానం పంపిన సంగతి తెలిసిందే.. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా మంచుమోహన్‌బాబు ఫిల్మ్‌ల నగర్ దైవ సన్నిధానంలో ప్రత్యేక పూజలు చేశారు.. ఈసందర్భంగా మోహన్‌బాబు మాట్లాడారు.. ఫిల్మ్‌నగర్ దైవ సన్నిధానం దేవాలయాన్ని అందరి కోసం నిర్మించామన్నారు. ఈ మధ్యకాలంలో దైవ సన్నిధానం పాలక మండలి చైర్మన్ పదవిని తాను స్వీకరించినట్టు తెలిపారు.. ఈ దేవాలయంలో 18 మూర్తులు, 15మంది బ్రాహ్మణోత్తములు ఉన్నారనాననరు. ఈ దైవ సన్నిధానంలో కోరిన కోరికలన్నీ తీరుతాయని భక్తులు చెబుతున్నారని అనాననరు.. తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి , సాయిబాబా , శ్రీరాముడు, లక్ష్మీనరసింహస్వామి, సంతోషిమాత ఇలా 18 మంది దేవతలు ఇక్కడ కొలువై ఉన్నారన్నారు.. ఇది రాముడు పుట్టిన దేశమని, ఇది రామ జన్మభూమి అని ప్రపంచానికి చాటిచెప్పేలా చేశారన్నారు.. మన దేశ ప్రధాని మోడీ అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభిస్తూ ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన



ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలియజేసునతన్నానని తెలిపారు.. జనవరి 22న జరిగే రామ మందిరం ప్రారంభోత్సవానికి అంరదూ తరలి వెళ్తున్నారని, నాకు కూడ ఆహ్వానం అందిందని తెలిపారు.. కానీ భద్రతా కారణాల దృష్ట్యా రాలేకపోతున్నానని, క్షమించమని ఉత్తరం రాశానని అన్నారు.. రామ మందిరం ప్రారంభం సందర్భంగా దైవ సన్నిధానంలోనూ ప్రత్యేక పూజలు జరగనున్నాయని తెలిపారు.. అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. ప్రధాన అర్చకుడు రాంబాబు మాట్లాడుతూ, అయోధ్య రామ మందిరం ప్రారంభం సందర్భంగా దైవ సన్నిధానంలో జనవరి 14 నుంచి 22 వరకు వైదిక కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు..సాయంత్రం పూట భక్తి కీర్తనలు, భరతనాట్య ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు.. జనవరి 21 సాయంత్రం శ్రీ సీతారామ కల్యాణ్ మహోత్సవం జరగనుందని తెలిపారు..

# 'మార్కెట్ మహాలక్ష్మి' టైటిల్ పోస్టర్

కేరింత మూవీ ఫేం హీరో పార్వతీశం, నూతన పరిచచం హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్న చిత్రం మార్కెట్ మహాలక్ష్మి... విఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు ఈచిత్రాన్ని నిర్మించారు.. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈచిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. ఈమూవీ టైటిల్ పోస్టర్‌ను బిగ్‌బాస్ ఫేం హీరో శివాజీ చేతులమీదుగా శనివారం ఆవిష్కరణ జరిగింది... ప్రొడ్యూసర్ బెక్కం వేణుగోపాల్ అతిథిగా విచ్చేసి టీంకు విషెస్ తెలిపారు.. మూవీ పోనస్టర్ ఆవిష్కరణ



చేసిన అనంతరం హీరో శివాజీ మాట్లాడుతూ, తాను 27ఏళ్ల వయసులో యాక్టింగ్‌స్టార్ట్ చేస్తే దాదాపు 50 ఏళ్లకి నాకు గుర్తింపు వచ్చిందన్నారు... ఏదో ఒక రోజు గుర్తింపు వస్తుందన్నారు. కాకపోతే క్యారెక్టర్ హార్డ్‌వర్క్, ఓపిక ఇంపార్టెంట్ అన్నారు. కేరింత మూవీతో కెరీర్ స్టార్ట్ చేసిన హీరో పార్వతీశంకు తప్పకుండా ఈసినిమా ద్వారా మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారుకి మంచి లాభాలు చేకూర్చాలన్నారు... డైరెక్టర్ విఎస్ ముఖేష్ కథ బాగా తీసి ఉంటారని నమ్ము తున్నానని తెలిపారు.. హీరోయిన్ ప్రణీకా నేమ్ టంగ్ ట్విట్టర్‌లా ఉందన్నారు అందరూ నిజాయితీగా పనిచేయండి సక్సెస్ దానంతట అదే వస్తుందన్నారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత బెక్కం వేణుగోపాల్, దర్శకుడు వెంకట్ సంతోష్ తదితరులు మాట్లాడారు.

# 'కిస్మత్' టైటిల్ సాంగ్ రిలీజ్



నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న బడ్డీ కామెడీ ఎంటర్‌టైనర్ కిస్మత్... కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ , అధీరా ప్రొడక్షన్స్ సంయుక్తంగా శ్రీనాథ్ బాదినేని దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రంలో అవసరాల శ్రీనివాస్ కీలకపాత్రలో నటిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా మాస్‌కా దాస్ హీరో విష్వక్‌సేన్ కిస్మత్ టైటిల్ సాంగ్‌ను లాంచ్ చేశారు.. మార్క్ కె.రాబిన్ ఈ పాటను కంపోజ్‌చేశారు.. హేమచంద్ర పాడిన ఈ పాటకు భాస్కరభట్ల అందించిన సాహిత్యం ఆకట్టుకుంది.. రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని రాజు నిర్మిస్తునాననరు.. సిహెచ్ భానుప్రసాద్ రెడ్డి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.


# తీపి జ్ఞాపకాలు: కాలభైరవ



హనుమంతుడి కథలు మన బాల్యంలో ఒక భాగంగాఉన్నాయి.. మరియు తరతరాలకు స్ఫూర్తి నిస్తాయి.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ ది లెజెండ్‌హనుమాన్‌కోసం , హనుమాన్ చాలీసా వంటి అత్యంత శక్తివంతమైన శ్లోకాల్లో ఒకదానికి జీవం పోస్తూ ఆస్కార్ విజేత సంగీత కళాకారుడు కాలభైరవ తన తెరవెనుక క్షణాల గురించి, ఈ కొత్త ఏడాదిలో రూపొందించనున్నామని తెలిపారు.

# 100 మిలియన్ ప్లస్ వ్యూస్

హీరో సందీప్‌కిషన్, దర్శకుడు విఐ ఆనంద్ మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరుపేరు భైరవ కోన'... హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు.. ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్నారు.. బాలాజీ గుప్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం కోసం శేఖర్‌చంద్ర కంపోజ్ చేసిన ఆల్బమ్ బ్లాక్‌బస్టర్ హిట్ అయ్యింది.. ఇందులో నిజమే నే చెబుతున్నా.. పాట సెన్సేనల్ వైరల్ హిట్‌గా నిలిచింది.. స్టార్ సింగర్ సిద్ శ్రీరామ్‌పాడిన ఈ పాట ఆకట్టుకుంటోంది.. శ్రీమణి అందించిన సాహిత్యం మరింత ఆకట్టుకుంది.



ఈ పాటలోసందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ప్రేక్షకులను కట్టిపడేసింది.. ఈ సాంగ్ రిలీజ్ అయిప్పటి నుంచి మంచి స్పందన రాబట్టుకుంటోందనే విషయంతెలిసిందే. తాజాగా ఈ పాట 100 మిలియన్ వ్యూస్‌ని క్రాస్‌చేసి రికార్డు క్రియేట్ చేసింది.. బిగ్గెస్ట్ హిట్‌గా అలరిస్తున్న ఈ పాటను బిగ్ స్క్రీన్స్‌పై చూడటానికి ఆడియెన్స్ ఆసిక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈపాటలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ బ్యూటిఫుల్ కెమిస్ట్రీ ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. వండర్‌ఫుల్ ఫాంటసీ అడ్వెంచర్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. వర్ష బొల్లమ్మ కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఫిబ్రవరి 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుంది.



న్యూ ఫొటో లుక్: శ్రద్ధా శ్రీనాథ్

# హ్యాపీ ఎండింగ్' ట్రైలర్ లాంచ్

యంగ్ హీరో యష్ పూరి హీరోగా నటించిన కొత్తసినిమా హ్యాపీ ఎండింగ్... ఈచిత్రంలో అపూర్వ రావ్ హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రాన్ని హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి... యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు... కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్ల ద్వారా విడుదల కానుంది.. తాజాగా శనివారం ఈసినిమా ట్రైలర్‌ను సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వేణు ఊడుగుల చేతులమీదుగా రిలీజ్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు వేణు మాట్లాడారు. హ్యాపీ ఎండింగ్ సినిమాట్రైలర్ చూస్తుంటే ఇదొక న్యూ ఏజ్ మూవీ అన్పిస్తోందన్నారు. క్లాసిక్ అప్రోజ్‌తో తెరకెక్కించినట్టు తెలిపారు. హీరో, హీరయిన్లు ఇద్దరూ బాగా




పెర్ఫార్మ్ చేశారు.. పాటలు బాగున్నాయి.. దర్శకుడు కౌశిక్‌కు ఈచిత్రంమంచి పేరుతెస్తుందన్నారు. ఈచిత్రం తెలుగులోసక్సెస్ కావాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ ప్రదీప్, సంగీత దర్శకుడు రవి నిడమర్తి, సినిమాటోగ్రాఫర్ అశోక్‌రెడ్డి, నిర్మాత అనిల్ పల్లాల, హీరో యష్ పూరి, దర్శకుడు కౌసిక్ భీమిడి , హీరోయిన్ అపూర్వ రావ్ తదితరులు మాట్లాడారు.

# ధనుష్, నాగార్జున తాజా చిత్రం




నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల కాంబినేషన్‌లో క్రేజీ ప్రాజెక్టు డిఎన్‌ఎస్ రెండ్రోజుల క్రితం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. ఈసినిమా షూటింగ్ కూడ లాంచ్‌కు ఒక రోజు ముందే స్టార్ట్ అయ్యింది.. శ్రీ నారాయణన్ దాస్ కె.నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి అమిగోస్ క్రియే షన్స్ ప్రై.లి. బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు.. లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం..ఈసినిమాకు రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్‌సంగీతం అందిస్తున్నారు. సెన్సిబుల్ కంటెంట్ రిచ్ మూవీస్ చేయటంలో నిష్ణాతులైన శేఖర్ కమ్ములతో దేవిశ్రీ ప్రసాద్‌కి ది తొలి చిత్రం.. కంటెంట్ బేస్డ్ చిత్రాలకు సెన్సేషనల్ అల్బమ్‌లను అందించిన నేషనల్ అవార్డు విన్నింగ్ కంపోజర్ దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రానికి చార్ట్‌బస్టర్ అల్బమ్‌ను అందించటం ఖాయమని అంటున్నారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మిగలిన వివరాలను, సాంకేతిక నిపుణులను వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'సరిపోదా శనివారం' హక్కులు

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ డివివి ఎంటర్‌టైన్‌మెంట్ పాన్‌ఇండియా మూవీ సరిపోదా శనివారం, ఎపి, తెలంగాణ థియేట్రికల్ రైట్స్‌ను ఎన్‌విసి సంస్థ దక్కించుకుంది.. షూటింగ్‌లో ఎస్‌జె సూర్య జాయిన్‌అయ్యారు.. నాని, వివేక్ ఆత్రేయ కలిసి రెండో సారి పనిచేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లోరాబోతున్న సరిపోదా శనివారం నాని కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ అవతార్‌లో అలరించనున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య హై బడ్జెట్‌తో ఈప్రాజెక్టును




నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఎపి, తెలంగాణ థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్‌విసి సొంతం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేయబోతోంది.. ప్రస్తుతం ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈచిత్రంలో వెర్సటైల్ యాక్టర్ ఎస్‌జె సూర్య కీలకపాత్రలో కన్పించనున్నారు. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ షెడ్యూల్‌లో ఎస్‌జె సూర్య జాయిన్ అయ్యారు.. ఈచిత్రంలో ఆయన పాత్ర డైనమిక్‌గా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే వీడియోకు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ తెలిపారు. ఇందులో నాని రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో అలరించనున్నారు. ప్రియాంక అరుళ్‌మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# ఎస్‌ఎల్‌వి సినిమాస్ ప్రొడక్షన్ నెంబర్ 8

దీక్షిత్‌శెట్టి, శశి ఓదెల హీరోలుగా ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెంబర్ 8 రూపొందుతోంది.. కేకే దర్శకత్వంలో సుధాకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు..శశి ఓదెల



ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు. డిఫరెంట్ స్టోరీతో 90వ దశకానికి చెందిన పీరియాడిక్ క్రైమ్ డ్రామాగా సినిమా తెరకెక్కనుండటం విశేషం. పూర్ణచంద్ర తేజస్వి సంగీతం అందిస్తున్నారు..



# రూలింగ్ ఆఫ్ టాలీవుడ్

కన్నడ పరిశ్రమ నుంచివచ్చి తెలుగులో స్టార్‌గా ఎదిగదిన హీరోయిన్‌రష్మిక మందన్న.. తెలుగులో ఛలోసినమాతో ఎంట్రీ ఇచ్చిది.. తన కెరీర్‌లోకూడ చెలరేగిపోతోంది.. తన టాలెంటెతో టాలీవుడ్‌లోస్టార్ హీరోల సరసన నటించిన అమ్మడు చిన్నగా బాలీవుడ్ వైపువెళ్లిది.. సైత్ నార్త్‌అనే తేడా లేకుండా అక్కడ, ఇక్కడ సినిమాలతో అలరిస్తోంది. బాలీవుడ్‌లోఎంట్రీతో సినిమా నినాశపర్చగా,,పుష్ప1తో హిందీలో కూడ క్రేజ్ తెచ్చుకుంది.

# ఐసిసి అండర్ 19లో భారత్ విజయంతో షురూ!



**జోహాన్స్‌బర్గ్, జనవరి 20 :** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన యువభారత్ మొదటిపోరులో బంగ్లాదేశ్‌ను 84 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ప్రపంచకప్ వేటను తొలివిజయంతో ప్రారంభించింది. బ్లూమ్‌ఫోంటెన్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో మొదట బానయటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 251 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ 45.5ఓవర్లలో 167 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో సౌమి పాండే నాలుగు వికెట్లు తీసాడు. 24 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీయడంతోముషీర్‌ఖాన్ రెండు వికెట్లు తీసాడు. ఒకమోస్తరు లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ ఆరంభంనుంచే క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. ఓపెనర్లు ఆషికర్ రెహ్మాన్ 14, జైషన్ ఆలమ్ 14లు ఎనిమిది ఓవర్లలోపే ఔట్ అయ్యారు. చౌదరిరిజ్వాన్ డకౌట్ అయ్యాడు. అహ్రార్ అమిన్ ఐదు పరుగులే చేసి ఇలా వచ్చి ఆలా వెళ్లాడు. 12 పరుగుల వ్యవధిలోనే ఆ జట్టు నాలుగు వికెట్లుకోల్పోయింది. 50కే నాలుగు వికెట్లునష్టపోయిన బంగ్లాను మహ్మద్ రెహ్మాన్ 54, ఆరిపుల్ ఇస్లాం 41 పరుగులతో ఆదుకున్నారు. ఈ ఇదనదరూఐదో వికెట్‌కు 77 పరుగులుజోడించారు. ఈ జోడీని ముషీర్‌ఖాన్ విడదీయడంతో బంగ్లా పతనం మళ్లీమొదలైంది. ఆరిపుల్ నిష్క్రమించాక వచ్చిన బానయటర్లలో షేక్ పేవేజ్ 15 నాటౌట్‌గా నిలిచాడు తప్ప ఇతర బానయటర్లెవరూ కనీసం డబుల్ డిజిట్ స్కోరుచేయలేకపోయారు. ఈ టోర్నీలో తర్వాత మ్యాచ్‌ను భారత్ ఈనెల 25న ఐర్లాండ్‌తో ఆడనుంది. అంతకుముందు భారత్ ఆదర్శ్ సింగ్ 76, ఉదయ్ సహారన్ 64లు రాణించడంతో టీమిండియా గట్టెక్కింది.



## అయోధ్య విశేషాలు

### అయోధ్య రామమందిరానికి
# బాహుబలి తాళం

**లక్నో, జనవరి 20:** అయోధ్యలో ఈ నెల 22న రామ మందిర ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగనుంది. ఈ నేపథ్యంలో, జనవరి 20న కానుకల సమర్పణ క్రతువు నిర్వహించారు. ఇందులో భాగంగా అయోధ్య రామయ్యకు దేశం నలుమూలల నుంచి కానుకలు వెల్లువెత్తాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాకు చెందిన భక్తులు అయోధ్య రామ మందిరానికి సమర్పించేందుకు బాహుబలి తాళంను తీసుకువచ్చారు. ఓ భారీ ట్రక్కులో దీన్ని అయోధ్యకు తరలించారు. దీన్ని కిందకు దించడానికి ఓ క్రేన్ ఉపయోగించారు. ఈ తాళం బరువు 400 కిలోలు. దీని తాళం చెవి కూడా దీని సైజులోనే ఉంది. ఈ మహా తాళం తయారీకి ఆరు నెలలు పట్టిందట. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో ఆకట్టుకుంటోంది.



### 400 కేజీల తాళానికి 30కిలోల చెవి!

అయోధ్య రామునికి కానుకలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా సత్యప్రకాష్, అతని భార్య రుక్మిణి శర్మ ఢిల్లీలో ప్రధాని మోడీని కలుసుకుని, తాము స్వయంగా తయారు చేసిన ఆరు కిలోల తాళాన్ని ఆయనకు బహుకరించారు. అలాగే తాము అయోధ్యలోని శ్రీరామ మందిరానికి 400 కిలోల బరువు కలిగిన భారీ తాళం సిద్ధం చేశామని, మూడు అడుగుల నాలుగు అంగుళా పొడవున్న ఈ తాళానికి గల తాళం చెవి 30 కిలోల బరువుంటుందని రుక్మిణి దేవి తెలిపారు.

# కోనసీమ తిరుమల
## వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు
### ఆదాయం రూ. 25 లక్షలు
### ఆలయ ఇఒ ముదునూరి సత్యనారాయణ రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 20, (ప్రభాతవార్త):** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ ఒక్క రోజే స్వామికి 25లక్షల 50వేల 922 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమీ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి,క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. 7 శనివారాలు స్వామిని దర్శనం చేసుకుంటే ఏడేడు జన్మల పుణ్యఫలంగా భక్తుల విశ్వాసం.ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఆలయ ఈఓ రాజు, పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పి.సురేష్‌రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరి రాజబాబు, కె.శారదాంబ శ్రీనివాస్, ఏపుగంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్యసాయి, ఆలయ సిబ్బంది నారాయణ, రామానుజన్, సిబ్బంది అర్చకులు సేవా కార్యకర్తలు ఉచిత అన్న ప్రసాద పంపిణీకి, త్రాగునీరు సరఫరా, వసతుల కల్పనకు సహకరించారు. అలాగే ఆత్రేయపురం ఎస్సై బివై కిరణ్ ఆధ్వర్యం లో పోలీసులు వాడపల్లిలో ట్రాఫిక్‌ను నియం త్రించి, శాంతిభద్రతల అదుపునకువిశేష కృషిచేశారు.

# ఈవెంట్ నిర్వాహకుల అజాగ్రత్త వల్లే ప్రమాదం

### రామోజీ ఫిల్మ్‌సిటీలో క్రేన్ వైర్లు తెగి సిఇఒ మృతి చెందడం విషాదకరం
### మృత్యువుతో పోరాడుతున్న సంస్థ ప్రెసిడెంట్ దాట్ల విశ్వనాథ్‌రాజు



ప్రమాద స్థలంలో ఏర్పాటు చేసిన క్రేన్‌పై పడిన దృశ్యం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జనవరి 20, ప్రభాతవార్త :** విస్టెక్స్ ఏషియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 25వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు అమెరికాలోని చికాగోలో నివసించే కంపెనీ సిఇఒ సంజయ్ షా (56) నగరానికి వచ్చి రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ఆ సంస్థ ప్రెసిడెంట్ దాట్ల విశ్వనాథ్‌రాజు అలియాస్ రాజు దాట్ల (52) ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలిలోనే ఉన్న షా సతీమణి అంబులెన్స్, అంబులెన్స్ అంటూ అక్కడ ఉన్న ఫిల్మ్ సిటీ సిబ్బందిని విలపిస్తూ వేడుకోవడం కంటతడి పెట్టించింది. గురువారం రాత్రి జరిగిన ఈ దుర్ఘటనపై సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలిదిండి జానకిరామ్ రాజు ఇచ్చిన ఫిర్యాదుతో ఫిల్మ్ సిటీ సహా మరికొందరిపై అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ముంబైకి చెందిన సంజయ్ షా 1989లో అమెరికాకు వలసవెళ్ళారు. అక్కడి లేహై యూనివర్సిటీ బిజినెస్ స్కూల్ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. అమెరికాలోనే ప్రైస్ వాటర్ హౌస్ కూపర్, జనరల్ మోటార్స్ లతో పాటు జర్మనీలోని సాప్ సంస్థలోనూ ఉన్నత స్థానాల్లో పని చేశారు. తర్వాత సొంత కంపెనీ ఏర్పాటు కోసం ఆ ఉద్యోగాన్ని వదిలేశారు. 1999లో అమెరికాలోని ఇల్లినాయిస్ కేంద్రంగా విస్టెక్స్ సంస్థను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోనూ దీని కార్యాలయం ఉంది. దీనికి కలిదిండి జానకిరామ్ రాజు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నారు. తమ సంస్థ ఏర్పాటు చేసి 25 ఏళ్లు అయిన సందర్భాన్ని పురస్కరించుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని భావించిన యాజమాన్యం రామోజీ ఫిల్మ్ సిటీని వేదికగా ఎంచుకుంది.

**ఈవెంట్ నిర్వాహకులపై క్రిమినల్ కేసు నమోదు**

జానకిరామ్ రాజు తన ఫిర్యాదులో ఫిల్మ్ సిటీలోని భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యం తదితర అంశాలను పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో రామోజీ ఫిల్మ్ సిటీ మేనేజ్‌మెంట్ (ఉషా కిరణ్ ఈవెంట్స్), సీనియర్ ఈవెంట్ మేనేజర్ రితిక్ ఛటర్జీ, సేఫ్టీ డిపార్ట్‌మెంట్ చీఫ్ మేనేజర్ జి.ఉదయ్ కిరణ్, ఫిల్మ్ సిటీలో స్పెషల్ ఎఫెక్ట్స్ కాంట్రాక్టర్‌గా ఉన్న ఎస్.సురేష్ బాబు, రోప్ ఆపరేటర్ ఎస్.దుర్గా సతీష్ తదితరులపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఇండియన్ పీనల్ కోడ్‌లోని 336, 287 రెడ్‌విత్ 34 సెక్షన్లపై కేసు నమోదు చేసారు.

**ఉస్మానియాలో పోస్టుమార్టం.. ముంబైకి మృతదేహం**

సంజయ్ షా మృతదేహానికి ఉస్మానియా ఆస్పత్రి మార్చురీలో శుక్రవారం ఉదయం పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం భార్యకు అప్పగించారు. అక్కడి నుంచి శవపేటికను మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో ప్రత్యేక అంబులెన్స్‌లో ఎయిర్‌పోర్టుకు, ఆపై విమానాశ్రయం అంబులెన్స్‌లో షా విమానం ఉన్న ప్రాంతానికి తీసుకువెళ్ళారు. కానీ అందులో శవ పేటికను పెట్టడానికి అవకాశం లేకపోవడంతో కార్గో విమానంలో ముంబైకి పంపారు. షా భార్య సహా మిగిలిన వారు సంజయ్ విమానంలోనే ముంబై వెళ్ళారు. తమ స్వస్థలం గుజరాత్ అని, ఏళ్ళ క్రితమే ముంబైకి వలసవచ్చామని సంజయ్ భార్య పోలీసులకు తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఇద్దరు కుమార్తెలు వచ్చిన తర్వాత అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పారు.

# అయోధ్యకు వస్తున్న విశిష్ట అతిథులు వీరే

**అయోధ్య, జనవరి 20:** ప్రపంచ వ్యాప్తంగా హైందవులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రామమందిర ప్రారంభోత్సవం కోసం విదేశీస్వదేశి ప్రముఖులు అనేక మంది కూడా వస్తున్నారు. 22వ తేదీ అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత అట్టహాసంగా జరగబోతోంది. ఈకార్యక్రమాలకు సుమారు ఎనిమిదివేలమందిప్రముఖులు వస్తున్నారు. వీరిలోపలువురు సాధువులు,పీఠాధిపతులతోపాటు టాలివుడ్, బాలివుడ్ ప్రముఖులు, ప్రముఖ క్రికెటర్లు, వాణిజ్యవేత్తలు, పారిశ్రామిక వేత్తలు ఎంతోమంది ఉన్నారు. బిగ్‌బీ అమితాబ్‌బచ్చన్ అయోధ్యకు గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ముంబయినుంచి ఆయన ఒకప్రైవేటు ఛార్టర్డ్ విమానంలో రానున్నారు. సినీరంగానికిచెందిన ప్రముఖుల్లో అజయ్‌దేవగన్, అక్షయ్‌కుమార్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రాజమౌళి, అల్లు అర్జున్,మోహన్‌లాల్, రామ్‌చరణ్, అనుపమ్‌ఖర్, రజనీకాంత్,ధనుష్, కంగనా రనౌత్, ఆలియాభట్, రణబీర్‌కపూర్, మాధురీ దీక్షిత్, హేమమాలిని శంకర్ మహదేవన్,సన్నీ డియోల్, ఇళయరాజా, రిషబ్‌శెట్టి, సరోద్ వాద్యకారుడు అంజాద్ ఆలీ, దర్శకులు సంజయ్ లీలా భన్సాలీ చంద్రప్రకాశ్ ద్వివేది తదితరులున్నారు. పారిశ్రామిక వ్యాపార దిగ్గజాలు మ ఉకేష్ అంబాని తన తల్లికోకిలాబెన్, భార్య నీతా అంబాని, కుమారులు ఆకాశ్ అనంత్ కోడలు శ్లోక, కాబోయే కోడలు రాధికా మర్చెంట్‌లతో వస్తుననఆనరు. గౌతమ్ ఆదాని, కుమర మంగళం బిర్లా, అజయ్‌పిరమల్, ఆనంద్ మహీంద్ర, జి ఎంటర్‌టైన్‌మెంట్ సిఇఒ పునీత్‌గోయెంకా, టిసిఎస్ సిఇఒ కృతివాసన్, డాక్టర్ రెడ్డీస్‌కిచెందిన సతీష్‌రెరడినడ, భారత్ బయోటెక్ కృష్ణ ఎల్లా, శాంతా బయోటెక్ వర ప్రసాద్‌రెడ్డి, యశోదా చైర్మన్ దేవేందరరావు తదితరులున్నారు. చిన జీయర్‌స్వామి కూడా ఆయోధ్యవేడుకల్లో పాల్గొం టున్నారు. ఇక ప్రజాప్రతినిధుల్లో లోక్‌సభ మాజీస్పీకర్ మీరాకుమార్, చంద్రబాబు, కెసిఆర్, గవర్నర్లు, కేంద్ర మంత్రులు సీఎంలు తదితం ప్రముఖులున్నారు. క్రికెటర్లలో కోహ్లీ, మిథాలి రాజ్, పుల్లెల గోపీచంద్‌లకు ఆహ్వానాలు అందాయి. ప్లానింగ్ కమిషన్ మాజీ ఛైర్మన్ మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా, జీ20 షెర్పా అమితాబ్ కాంత్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూరినత మాజీ సిజెఐలు మాజీ అటార్ని జనరల్ కెకెవేణుగోపాల్,ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గి తదితర ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి.





**రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్టకు 54 దేశాల 100 మంది ప్రతినిధులు**

అయోధ్య రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట మహోత్సావానికి అతిరథ మహారథులు విచ్చేస్తున్నారు. రాజకీయ నేతలు, పారిశ్రామిక దిగ్గజాలు, సినీ,క్రీడా ప్రముఖులు హాజరవుతారు.విదేశాల నుంచి 100 మంది ప్రతి నిధులు హాజరు కానున్నారు. రామ్‌లల్లా ప్రాణష్ఠ కోసం శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. విదేశాల్లో వారిని అక్కడి ఉన్న ట్రస్ట్ ప్రతినిధులు కలిసి ఇన్వైట్ చేశారు. 54 దేశాలకు చెందిన 100 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిసింది.

అమెరికా,బ్రిటన్ ఆస్ట్రేలియా,మారిషస్, ఆఫ్రికా,సౌత్ కొరియా తదితర దేశాల్లో గల ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి.వందమంది వరకు వస్తారని తెలుస్తోంది. విదేశాలకు చెందిన ప్రముఖులో దక్షిణ కొరియాకు చెందిన కిమ్‌చిల్స్ ఉన్నారు.

# టిఎస్‌పిఎస్సీ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఎఎస్!

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది లోపే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో కేవలం 9, 10 నెలలు కమిషన్ ఛైర్మన్‌గా ఉండి.. ఆ తరువాత మరొకరిని ఛైర్మన్‌గా ఎంపిక చేసుకోవడం కంటే.. కనీసం 2 సంవత్సరాల పాటు ఛైర్మన్‌గా కొనసాగే వారిని ఎంపిక చేస్తే బాగుంటుందనే ఆలోచన కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్‌తోపాటు సభ్యుల ఎంపిక కోసం దరఖాస్తులు భారీ సంఖ్యలో వచ్చినట్టు తెలుస్తోంది. ఛైర్మన్‌తోపాటు 9 మంది సభ్యుల ఎంపికకు సంబంధించి సుమారు 600 వరకు దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. దరఖాస్తు చేసుకున్న వారిలో విశ్రాంత ఐఎఎస్‌తోపాటు ఐపిఎస్ అధికారులు ఉండగా.. ప్రొఫెసర్లు కూడా ఉన్నట్టు తెలిసింది. ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్‌గా ఉన్న ఒక ప్రొఫెసర్ కూడా దరఖాస్తు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. కమిషన్ ఛైర్మన్‌తోపాటు, సభ్యుల ఎంపికకు ఈ నెల 12న నోటిఫికేషన్‌ను జారీ చేసి 18 వరకు దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారిలో నుంచి అర్హులను ఎంపిక చేయడం కోసం ప్రభుత్వం స్క్రూటీని కమిటీని నియమించింది. వచ్చిన దరఖాస్తుల్లో అర్హత ఉనన వారిని స్క్రూటినీ కమిటీ ఎంపిక చేస్తుంది. స్క్రూటినీ కమిటీ ఎంపిక చేసిన వారి పేర్లలో ఉన్న సభ్యుల నుంచి కమిషన్‌కి ఛైర్మన్‌తోపాటు సభ్యులను ఎంపిక చేసి ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం పొందిన తరువాత వారి నియామకంకి సంబంధించిన ఉత్తర్వులు వెలువడతాయి. ఛైర్మన్‌తోపాటు, సభ్యులు పదవీ కాలం 5 సంవత్సరాలు ఉంటుంది. పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 ఆగస్టులో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మొదటి కమిషన్ నియామకం సందర్భంగా దరఖాస్తులను ఆహ్వానించకుండా నేరుగా ప్రభుత్వమే నియామకాలను చేపట్టింది. మొదటి ఛైర్మన్‌గా ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి నియమితులు కాగా.. రెండో ఛైర్మన్‌గా ఐఎఎస్ అధికారి బి జనార్ధన్‌రెడ్డిని నియమించిన సంగతి తెలిసిందే. జనార్ధన్‌రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న సమయంలో టీఎస్‌పీఎస్‌సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రంతోపాటు మరికొన్ని పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కమిషన్‌ను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ఈ సారి నియామకం కోసం యూపిఎస్‌సి మాదిరిగా దరఖాస్తులను స్వీకరించారు.

# యాసంగిలో సన్న వరి రకాలనే సాగు చేయండి

### వ్యవసాయ అధికారుల సూచన

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ యాసంగిలో వరి సాగు మొత్తం విస్తీర్ణంలో 40 శాతం సన్న రకాలు వేస్తే మంచిదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వానాకాలంలో దేశ వ్యాప్తంగా ధాన్యం ఉత్పత్త తగ్గిపోవడం, మార్కెట్‌లో బియ్యానికి డిమాండ్ ఉండటంతో రాష్ట్రంలో ఈ సీజనులో వరి సాగుకు ప్రాధాన్యం పెరిగింది. దొడ్డు రకాలతో పోలిస్తే సన్న కాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంది. వానాకాలంలో పండించిన సన్నాలను మార్కెట్లలో క్వింటా మద్దతు ధరను మించి 2,600 రూపాయల నుండి 3,400 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సన్నాలపై దృష్టిసారించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద దాదాపు 50 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో సన్న రకాలకు సంబంధించి 8 రకాల వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. వీటిలో తెలంగాణ సోనా, కూనారం-1638, వరంగల్-962, జగిత్యాల-24423, కూనారం సన్నాలు, ఆర్ఎస్ఆర్-10754, కాటన్ దొర సన్నారలు, జగిత్యాల సాంబ రకాలను ఈ యాసంగి సీజనులో సాగు చేస్తే మేలని చెబుతున్నారు.

# కాశీ నుంచి 50 క్వింటాళ్ల పూలు

**అయోధ్య, జనవరి 20:** అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. ఇందు కోసం వివిధ ప్రాంతాల నుంచి పూలను తెప్పించారు. అయోధ్యను అలంకరించేందుకు కాశీ నుంచి కూడా పూలు తెప్పించారు. పూర్వాంచల్‌లోని అతి పెద్ద పండ్ల మార్కెట్ నుంచి 50 క్వింటాళ్ల పూలను రెండు రోజుల క్రితం అయోధ్యకు తరలించారు. ఈ పూలలో ఆరెంజ్, పసుపు రంగు బంతిపూలు ఉన్నాయి. ఇదే విధంగా కాశీ నుంచి అయోధ్యకు పెద్ద మొత్తంలో గులాబీలను పంపించామని, పదివేల బంతిపూల దండలను కూడా పంపినట్లు మాల్దాహియా పూల మార్కెట్ హెడ్ విశాల్ దూబే తెలిపారు. డిమాండ్ అత్యధికంగా ఉన్నప్పటికీ, కొద్ది మొత్తంలోనే పూలను అయోధ్యకు పంపించామన్నారు. కాగా కాన్పూర్,లక్నో, కోల్‌కతాల నుంచి కూడా అయోధ్యకు పూలను ఆర్డర్ చేశారు.బంతిపూలతో పాటు గులాబీ, మల్లె పూలకు విపరీతమైన ఆర్డర్లు అందుతున్నాయి.

# రూ.58,860 కోట్ల ఋణ భారం

చారు. 2014లో మూడు వేల కోట్ల అప్పు ఉంటే ఇప్పుడు58వేల కోట్లు అప్పు ఉందని ఆయన తెలిపారు. డిప్యూటీ సిఎం భట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడికి బియ్యం సరఫరాచేసే శాఖ అని గతపాలకులు నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. 2014-15లో రూ.383కోట్ల ఏరియర్స ఉంటే సంవతర్సరానికి పెరుగతూ వచ్చిందని 14350 కోట్ల రూపాయలు బకాయిలు పెరిగాయి. అధికారులు చెప్పిన లెక్కలు వింటుంటే ఆశ్చర్యం వేస్తున్నది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం సేకరణచేయడానికి ప్రభుత్వం బ్యాంకులకు గ్యారెంటీ ఇస్తే తప్ప కొనలేని పరిస్థితి వుందని అన్నారు.గతంలో సివిల్‌సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లించేవారని డిప్యూటీ సిఎం భట్టి తెలిపారు.2016-17 నుంచి సివిల్‌సప్లయ్ ఒక్కో సంవత్సరం రూ.6వేల కోట్లు, ఎనిమిదివేల కోట్లు, 11వేల కోట్లు, 45వేల కోట్లు 50వేల కోట్లు భారం పడింది అని తెలిపారు పాత బకాయిలు చెల్లింపుకు రైతులకు చెల్లింపుల కోసం మళ్లీ అప్పులు తీసుకొన్నారని ఆయన వివరించారు. ఇంతటి భారం వున్నా రేషన్ బియ్యం విద్యార్థులకు సన్న బియ్యం రైతుల నుంచి ధాన్యం సేకరణ వంటివి ఆలస్యం కాకుండా చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మా ప్రభుత్వంలో 2.82 కోట్ల లబ్దిదారులకు భారం పడకుండా చూస్తామని తెలిపారు. అసలు విషయాలు ప్రజలకు తెలియజేద్దామని ఆయన తెలిపారు. ఇందిరమ్మరాజ్య నిర్మాణం కోసం ఇలాంటి ప్రతికూల పరిస్థితిలో పనిచేయాల్సి వస్తున్నదని ఆయన అన్నారు.డిక్టెటర్ మైండ్ సెట్ ఉన్నల్లే కరెంటు బిల్లులు కట్టొద్దని అంటారు అని ఆయన కెటిఆర్‌పై మండిపడ్డారు.

# పసందైన 'శ్రీరామ వంటకాలు'

**అయోధ్య, జనవరి 20:** జనవరి 22న రామ మందిర ప్రారంభోత్సవం జరగనుండడంతో దేశంలోని అన్ని దారులు అయోధ్యకు దారి తీస్తున్నాయి. దశాబ్దాల న్యాయపోరాటం అనంతరం రామ జన్మభూమిలో శ్రీరాముడు కొలువుదీరనున్న నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్ లోని అయోధ్య నగరంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపనను పురస్కరించుకుని గత కొన్ని రోజులుగా క్రతువులు జరుగుతుండడంతో అయోధ్యలో సంపూర్ణ ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తోంది. ప్రత్యేక ఆహ్వానాలు అందుకున్న వివిధ రంగాల ప్రముఖులతోపాటు, రామ భక్తులు కూడా అయోధ్య పయనమవుతున్నారు. ఇక అసలు విషయానికొస్తే అయోధ్య ఆధ్యాత్మికతకు మాత్రమే కాదు, పసందైన వంటకాలకు కూడా పెట్టింది పేరు. ఇక్కడ లభించే చిరుతిళ్లు ప్రత్యేక రుచిన కలిగి ఉంటాయి. దాల్ కచోరీ, చాట్, రబ్డీ, దహీ భల్లా వంటి వంటకాల పేరు చెబితే ఎవరైనా లొట్టలు వేయాల్సిందే. అయోధ్యలో అనేక రకాల స్వీట్లు నోరూరిస్తుంటాయి. వాటిలో రబ్డీ ఒకటి. దీన్ని అనేక రకాల డ్రైఫ్రూట్స్, కుంకుమపువ్వుతో కలిపి తయారుచేస్తారు. ఇది ప్రధానంగా ఉత్తరభారతదేశ సంప్రదాయ స్వీట్.



చిక్కటిపాలు, చక్కెర, యాలకులు, డ్రైఫ్రూట్స్‌తో తయారయ్యే రబ్డీని మాల్పువా, గులాబ్ జామూన్, జిలేబి, పూరీలతో కలిపి తింటుంటే ఆ మజాయే వేరు అంటారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వివిధ రకాల చాట్లకు ప్రసిద్ధి. ఇక్కడ ఒక్కోనగరంలో ఒక్కో తరహాలో చాట్లు తయారుచేస్తుంటారు. అయోధ్యలో దొరికే చాట్‌ను తీపి, పులుపు, చిక్‌పీస్, పరిమళభరిత మైన కొత్తిమీర, ఇతర మసాలా దినుసులు కలిపి తయారు చేస్తారు.

# 'మత్తు' ఎక్కితే బతుకు చిత్తు!

ఎలాంటి అనుమతులు కానీ లైసెన్స్ కానీ తీసుకోకుండా హిమాయత్‌నగర్‌లో గల మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ నుంచి ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లను అక్రమంగా కొనుగోలు చేసి డ్రగ్స్ స్మగ్లర్లకు అధిక ధరలకు అమ్ముకుంటోందని అందిన ఫిర్యాదుపై టి.నాబ్‌తో పాటు రాజేంద్రనగర్ శాంతి భద్రతల పోలీసులతో పాటు ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా దాడిచేసి ఆసుపత్రి యాజమాన్యం సాగిస్తున్న గోల్‌మాల్ బాగోతాన్ని రట్టు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఛైర్మన్‌గా వున్న షోయబ్ సుభాని (37), డైరక్టర్‌గా వున్న మహమ్మద్ అబ్దుల్ ముజీబ్ (47), ఫార్మసిస్టుగా వున్న సయ్యద్ నసీరుద్దీన్ అలియాస్ జుబేర్ (28), సేల్స్ ఎగ్జిక్యూటీవ్‌గా వున్న మహమ్మద్ జాఫర్ (27)లను అరెస్టు చేశారు. దీనిపై మరింత విచారించగా ఈ ఆసుపత్రికి ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లను హిమాయత్ నగర్‌లోని మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ నుంచి అందుతున్నట్లు తేలింది. ఇందుకుగానూ ఆసుపత్రి యాజమాన్యం కర్నూలులోని నంద్యాలకు చెందిన ప్రముఖ అంకాలజిస్టుగా వున్న డాక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసింది. ఇదే సమయంలో ఈ విషయం మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌కు కూడా తెలిసినా ఆ కంపెనీ డబ్బులకు కక్కుర్తిపడి ఆసుపత్రికి ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లను రహస్యంగా అమ్మింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ గోపు శ్రీనివాస్ (52) పాత్ర వుండడంతో అతన్ని కూడా టి.నాబ్ అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఆ ఆసుపత్రితో పాటు మరికొన్ని ఆసుపత్రుల్లో రోగులకు ఆపరేషన్ చేసే సమయంలో మత్తు ఇచ్చే అనస్తీషియా వైద్యుడు పాత్ర కూడా వెలుగు చూసింది. ఇతను ప్రస్తుతం పరారీలో వున్నాడు. వాస్తవానికి ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్ 52 రూపాయలకు ఒక ఆంపుల్ లభిస్తుంది. వీటిని ఇంకొంత ఎక్కువ ధరకు ఆసుపత్రి యాజమాన్యం కొనుగోలు చేసి వాటిని నాలుగు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయలకు డ్రగ్స్ స్మగ్లర్లకు అమ్ముకుంటోంది. గత ఏడాది డిసెంబర్ నెల 22వ తేదీన ఆసుపత్రి యాజమాన్యం మెడికేర్ ఫార్మా నుంచి వంద ఫెంటానిల్ ఇంజక్షన్లను కొనుగోలు చేయగా ఇందులో 17 ఇంజక్షన్లను రోగులకు వాడినట్లు నిర్వాహకులు చెబుతుండగా దానికి సంబంధించిన లెక్కలు లేక పోవడంతో అవన్నీ డ్రగ్స్ స్మగ్లర్లకు అమ్మేసినట్లు టి.నాబ్ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అనస్తీషియా వైద్యుడు భార్య జనవరి ఆరవ తేదీన వంద ఫెంటానిల్ సిట్రేట్ ఇంజక్షన్లను తీసుకున్నట్లు వుండగా ఇందులో 57 ఇంజక్షన్లు ఆమె వద్ద నుంచి జప్తు చేశారు. మిగతా 43 ఇంజక్షన్లను డ్రగ్స్ స్మగర్లకు అమ్మేసి వుంటారని టి.నాబ్ అధికారులు భావిస్తున్నారు. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో ఆసుపత్రి యాజమాన్యంతో పాటు మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ సంస్థ సంయుక్తంగా మత్తు ఇంజక్షన్ల దందా సాగిస్తున్నట్లు టి.నాబ్ విచారణలో వెలుగు చూసింది. ఈ కేసులో మరింత సమాచారం కోసం అరెస్టయిన వారిని కస్టడీలోకి తీసుకుని విచారించాలని టి.నాబ్ అధికారులు భావిస్తున్నారు. పట్టుబడ్డ వారిని రిమాండుకు తరలించారు. కాగా ఈ తరహా గోల్‌మాల్ వ్యవహారాలపై ఎవరికైనా సమాచారం తెలిస్తే 87126711111 నంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని టి.నాబ్ డైరక్టర్ సందీప్ శాండిల్యా కోరారు.

# ఇంగ్లండ్ సిరీస్‌కోసం రింకూసింగ్‌కు పిలుపు!



**ముంబయి:** నయా ఫినిషర్ రింకూసింగ్‌కు టెస్టుజట్టులో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ లయన్స్ జట్టుతోజరిగే రెండుమూడు అనధికారిక టెస్టులకు బిసిసిఐ ఇండియా ఏ జట్టును ప్రకటించింది. మూడోఅ నధికారిక టెస్టుజట్టులో యువసంచలనం రింకూసింగ్‌కూడా ఉన్నాడు. రింకూతోపాటు తిలక్‌వర్మ, వాషింగ్టన్‌సుందర్, అర్షదీప్‌సింగ్‌లు ఎంపికయ్యారు. ఆఫ్ఘన్‌సిరీస్‌లో రింకూ, సుందర్, అర్షదీప్‌లు రాణించారు. చివరి టి20లో రోహిత్‌శర్మతోకలిసి రింకూసింగ్ జట్టును ఆదుకుని అందరిప్రశంసలు పొందాడు. మరోవైపు తిలక్‌వర్మ రంజీట్రోఫీలో హైదరాబాద్‌జ ట్టును నడిపిస్తున్నాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగే అనధికారిక టెస్టుమ్యాచ్‌ల్లో సత్తా చాటితే ఇంగ్లండ్‌తో జరిగే టెస్టుసిరీస్‌కు ఎంపికయ్యే ఛాన్స్ ఉంది. 25నుంచి ఇంగ్లండ్‌తో భారత్ ఐదు టెస్టుల సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్ ఉప్పల్ వేదికగానే జరగనుంది. అయితే తొలిరెండు టెస్టులకు మాత్రమే టీమిండియాను ప్రకటించారు. చివరిమూడు టెస్టులకు ఎంపికచేయాలి. ఇండియా ఏ తరపున రాణించే ఆటగాళ్లకు ఈజట్టులో ఛాన్స్ రావచ్చు. మంచి ఫామ్‌లో ఉన్న రింకూ రెడ్‌బాల్ క్రికెట్‌లో కూడా సత్తాచాటితే టీమిండియా తరపున సుదీర్ఘఫార్మాట్‌లో అడుగుపెట్టవచ్చు. రింకూ ఇప్పటివరకూ 15 టి20లు రెండువన్డేలు ఆడాడు. మరోవైపు జూన్‌లోజరగనున్న టి20 ప్రపంచకప్‌కు ఆతడి ఎంపిక సుమారు ఖరారయింది. ఇప్పటికే కెప్టెన్ రోహిత్‌శర్మ కోచ్ రాహుల్ ద్రవిడ్‌లు సంకేతాలిచ్చారు. రెండో అనధికార టెస్టుకు భారత్ ఏజట్టులో అభిమన్యు ఈశ్వరన్,సాయి సుదర్శన్,రజత్ పటిదార్,సర్ఫరాజ్‌ఖాన్, తిలక్‌వర్మ,కుమార్‌కుషాగ్రా, వాషింగ్టన్ సుందర్, సౌరభ్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్, తుషార్‌దేశ్‌పాండే,వ ఇద్వాత్‌కావరప్ప, ఉపేంద్ర యాదవ్ ఆకాశ్‌దీప్ యశ్‌దయాల్‌లున్నారు. మూడో అనధికార టెస్టులో కూడా సుమారుగా వీరే ఉన్నారు. తొలి రెండు టెస్టులకోసం రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్,యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, కెస్‌భరత్, ధ్రువ్‌జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్‌సిరాజ్, ముఖేష్‌కుమార్,జస్‌ప్రీత్‌బుమ్రా, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు

## భారత్ -ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్‌కు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

## హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 20,ప్రభాతవార్త:** ఐదేళ్ల తర్వాత భాగ్యనగరం అంతర్జాతీయ టెస్ట్‌మ్యాచ్‌కు అతిథ్యం ఇవ్వబోతున్న తరుణంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ) శుభవార్త తెలపింది. ఇండియా -ఇంగ్లాండ్ మధ్య ఈనెల 25న మొదలుకానున్న తొలిటెస్టులో విద్యార్థులు (స్కూల్ స్టూడెంట్స్)తోపాటు ఆర్మీ జవాన్లకు ఉచితంగా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం కల్పించింది. ఈమేరకు శనివారం ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హెచ్‌సిఏ అధ్యక్షులు జగన్మోహన్‌రావు వివరాలు వెల్లడించారు. తాము హెచ్‌సిఏలో ఎన్నికైన తర్వాత నిర్వహించబోతున్న మొదటి అంతర్జాతీయ మ్యాచ్ అని మ్యాచ్ సజావుగా సాగేందుకు అన్నిఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మ్యాచ్‌ను ఉచితంగా చూపించాలని నిర్ణయించామని మ్యాచ్ చూడాలనుకునే స్కూల్‌నుంచి లెటర్ అందితేనే వారిని స్టేడియంలోకి ఉచితంగా ఆట చూసేందుకు అనుమతిస్తామన్నారు. ఒక్క స్కూల్‌కు ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు. స్కూల్ పిల్లల టికెట్లకోసం ప్రత్యేక మైన డెస్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. పాఠశాల విద్యార్థులతో పాటు దేశ సేవ చేస్తున్న ఆర్మీ, నేవీ అధికారులకు ఈటెస్ట్ మ్యాచ్‌ను చూపించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్మోహన్‌రావు తెలిపారు. ఆర్మీజవాన్‌లతోపాటు వారి కుటుంబసభ్యులకూ మ్యాచ్‌చూసేందుకు అనుమతిస్తామని ఇందుకు ఆసక్తిగలవారు సంబంధిత విభాగాధిపతితో సంతకం చేయించిన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

# విడాకులతో తెగిపోయిన సానియా షోయబ్ వివాహ బంధం



**కరాచి:** భారత టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్తాన్‌క్రికెటర్ షోయబ్‌మాలిక్‌లు విడాకులు ఇరుదేశాల క్రీడా వర్గాల్లో హాట్‌టాపిక్ అయింది. అన్యోన్యంగా కనిపించే ఈ జంటమధ్య చిచ్చు రేపిందెవరంటూ తీవ్రస్థాయిలో చర్చ జరుగుతోంది. కాగా తాను పాకిస్థానీ నటి సనా జావెద్‌ను పెళ్లాడినట్లుచెపుతూ షోయబ్‌మాలిక్ సోషల్ మీడియాలో ప్రకటించడమే ఇందుకు కారణం. సానియా షోయబ్ విడిపోతున్నారంటూ గడచిన కొన్నాళ్లుగా వదంతులు వస్తున్నాయి. ఈక్రమంలో తాజాగా షోయబ్‌సనాతో తన పెళ్లిని ధృవీకరిస్తూ నిజమేనని ప్రకటించాడు. సానియాకు విడాకులు ఇచ్చిన తర్వాత ఈ వివాహంచేసుకున్నాడా? సానియానే షోయబ్‌తో బంధం తెంచుకుందా అన్న చర్చజరుగుతోంది. దీనిపై సానియా మీర్జా తండ్రి ఇమ్రాన్ మీర్జా మాట్లాడుతూ ఖులా పద్ధతినరపకారం సానియా షోయబ్‌కు విడాకులు ఇచ్చిందని తెలిపారు. 2010లో సానియా షోయబ్‌ల వివాహం జరిగింది. 2018లో ఈ జంటకు కుమారుడు ఇజహాన్‌జన్మించాడు. మరోవైపు సనా జావెద్‌కు కూడా ముందే వివాహం జరిగింది. 2020లో పాక్‌కు చెందిన ఒక గాయకుడిని పెళ్లిచేసుకున్న ఆమె 2023లో ఆతడితో విడిపోయింది. ఇదిలా ఉంటే సనాజావెద్‌తో ఉన్న వ్యవహారం తెలిసిన సానియా చెప్పాపెట్టకుండా భారత్‌కు వచ్చేసింద.ఇ ముస్లింలు ఘనంగా జరుపుకునే ఈద్‌పండుగ రోజు కూడా ఇద్దరూ వేరువేరుచోట్ల ఉండటం విడాకుల వార్తలకు బలంచేకూరింది. అయితే ఇటీవలి సానియా పోస్టులు కొంత బలం తెచ్చాయి. వివాహం కష్టం.. విడాకులు తీసుకోవడం కష్టం. మీకష్టమైన మార్గాన్ని మీరు ఎంచుకోండి అని మీర్జా ఇన్‌స్టాస్టోరీపెట్టింది. దీనితో మీర్జా షోయబ్‌లు విడిపోవడం ఖాయం అన్న వార్తలు వెలుగులోకి వచ్చాయి.



# టాటాలకే మళ్లీ ఐపిఎల్ టైటిల్‌స్పాన్సర్ హక్కులు!

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఫ్రాంచైజీ లీగుల్లో ఐపిఎల్‌దే అగ్రస్థానం. రాబడితోపాటు ఆటలోనూ ఐపిఎల్ తిరుగులేని ఆధిపత్యంతో ఉంది. అందుకే ఐపిఎల్ బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్‌తోపాటు టైటిల్‌స్పాన్సర్ హక్కులకోసం ప్రముఖ సంస్థలు తీవ్రంగా పోటీ పడుతుంటాయి. అయితే వచ్చే ఐదేళ్లపాటు టైటిల్ హక్కులను టాటా గ్రూప్‌సంస్థకే వచ్చినట్లు తేలింది. దానికోసం భారీ మొత్తం వెచ్చించనున్నట్లు తెలుస్తోంది. టైటిల్‌స్పాన్సర్ హక్కులను ఐదేళ్లపాటు స్మార్ట్‌ఫోన్‌కంపెనీ వివో 2018లో దక్కించుకుంది. కానీ దౌత్యపరమైన ఉద్రిక్తతలతో నిష్క్రమించింది. వివో ఒప్పందం స్థానంలో టాటాగ్రూప్ 2022లో టైటిల్‌హక్కులు పొందింది. టాటాగ్రూప్ 365 కోట్లు చెల్లించేలా మిగిలిన మొత్తం వివో కంపెనీ ఇచ్చేలా ఒప్పందం జరిగింది. టైటిల్ స్పాన్సర్‌కోసం నిర్వాహకులు బిడ్డింగ్ నిర్వహించారు. ఆదిత్య బిర్లాగ్రూప్ ఏడాదికి 500 కోట్లు చెల్లించేలా 2500 కోట్లతో టెండర్‌వేసింది. ఇదేమొత్తం చెల్లించేందుకు టాటాగ్రూప్ ముందుకువచ్చింది. దీనితో ఇన్విటేషన్ టు టెండర్ డాక్యుమెంట్‌లోని నిబంధనలతో టాటాకే హక్కులు దక్కాయని తెలిసింది. 2028వరకూ కొనసాగే టైటిల్ స్పాన్సర్ హక్కులకోసం టాటా ప్రతి సీజన్‌కు రూ.500 కోట్లు చెల్లించనుంది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా లీగ్ తేదీలు ఇంకా ఖరారుకాలేదు. కొన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో నిర్వహించాలని, ఆదేశ బోర్డు బిసిసిఐని కోరింది. ఇప్పటివరకూ భారత్‌తోపాటు దక్షిణాఫ్రికా, దుబాయ్‌లలో మాత్రమేఐపిఎల్ నిర్వహించారు. ఐపిఎల్ 2024 సీజన్‌లో 74 మ్యాచ్‌లు జరుగుతాయి. అయితే 2025 నుంచి మ్యాచ్‌ల సంఖ్యను పెంచాలని నిర్వాహకులు యోచిస్తున్నారు. 2025, 2026 సీజన్లలో 84కి 2027 సీజన్‌లో 94కి పెంచాలని చూస్తున్నారు.

# ఒకేసారి నలుగురు క్రికెటర్లు ఆటకు గుడ్‌బై!



**వెల్లింగ్టన్:** వెస్టిండీస్ క్రికెట్ బోర్డుకు భారీ షాక్ తగిలింది. పురుషుల క్రికెట్ టీమ్‌సభ్యులు అంతర్జాతీయ మ్యాచ్‌లు వదిలి టి20 లీగ్‌లు ఆడేందుకు ఆసక్తిచూపడంతో ఆజట్టు వెనకబడింది. తాజాగా మహిళల జట్టులోకూడా ఊహించని పరిణామం ఎదురయింది. జట్టులోని కీలకసభ్యులు నలుగురు స్టార్‌ప్లేయర్లు ఒకేసారి రిటైర్మెంట్ ప్రకటించారు. అనిసా మహ్మద్, షకేరా సెల్మాన్, కైసియానైట్, కిషోనా నైట్‌లు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పారు. విండీస్‌క్రికెట్‌బోర్డు ఈ అంశాన్ని ధృవీకరించింది. ఈనలుగురు కూడా 2016లో టి20 ప్రపంచకప్ గెలిచినజట్టులోసభ్యులు. అయితే మరో ఎనిమిదినెలల్లో బంగ్లాదేశ్ వేదికగా టి20 ప్రపంచకప్ జరగనుంది. ఈ పరిస్థితుల్లో నలుగురు మహిళాక్రికెటర్లు ఆటకు వీడ్కోలు పలకడం చర్చనీయాంశంగా మారింది. విండీస్ క్రికెట్‌ఫ్యాన్స్‌తోపాటు ఇతర దేశాల అభిమానునలు కూడా ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. ఆఫ్‌స్పిన్నర్ అయిన అనిసా మహ్మద్ 2003 లో వెస్టిండీస్ తరపున వచినచంది. 20 ఏళ్ల కెరీర్‌లో 141 వన్డేమ్యాచ్‌ల్లో 141 వికెట్లుతీసింది. షకీరా సల్మాన్ 2008లో ప్రవేశించి ఇప్పటివరకూ 100 వన్డేలు, 96 టి20మ్యాచ్‌లు ఆడింది. 82 వికెట్లు, టి20ల్లో 51 వికెట్లు తీసింది. ట్విన్ సిస్టర్స్ కైసియానైట్, కిషోనా నైట్‌లో సుమారు రెండేళ్లకాలంలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చారు. వికెట్‌కీపర్ కమ్ బ్యాటర్ అయిన కైసియా నైట్ 87 వన్డేల్లో 1327 పరుగులుచేసింది. 70 టి20 మ్యాచ్‌ల్లో 801 పరుగులుచేసింది. మిడిలార్డర్‌లో బానయటర్‌గా నిలిచింది. కిషైనా నైట్ 51 వన్డేలు, 55 టి20లు ఆడితే వరుసగా 851 పరుగులు, 546 పరుగులుచేసింది. ఒకేసారి నలుగురు క్రికెటర్లు రిటైర్మెంట్‌ప్రకటించడం వెస్టిండీస్ క్రికెట్‌లోప్రకంపనలు రేపింది.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, జనవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు శనివారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఆరంభ లాభాలను కోల్పోయాయి. చివరికి సెన్సెక్స్ 259.58 పాయింట్లు క్షీణించి 71,423.65 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 50.60 పాయింట్లు నష్టపోయి 21,571.80 పాయింట్ల వద్ద నిలిచింది. హిందుస్తాన్ యూనిలీవర్, టిసిఎస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వం సోమవారం సెలవు ప్రకటించింది. దీంతో శనివారం మార్కెట్లు పనిచేశాయి. భారతీఎయిర్‌టెల్‌కు చెందిన భారతీ హెక్సాకామ్ ఐపింఒకు బోర్డు ఆమోదం తెలిపింది. భారతీ హెక్సాకామ్‌లో ఎయిర్‌టెల్‌కు 70శాతం వాటా ఉండగా, భారత ప్రభుత్వానికి 3శాతం వాటా ఉంది. పిఒలో భాగంగా 5 రూపాయలు ముఖ విలువ కలిగిన 10 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ఇందుకోసం సెబికి సంబంధిత పత్రాలను భారతీ హెక్సాకామ్ సమర్పించింది. ఐపిఒలో భాగంగా ప్రభుత్వం తన వాటాను విక్రయించనుంది.

# మాజీ ఉద్యోగులపై కోర్టుకెక్కిన విప్రో..



**న్యూఢిల్లీ, జనవరి 20:** విప్రో మాజీ ఉన్నతస్థాయి ఉద్యోగుల తీరును తప్పుబడుతూ కోర్టును ఆశ్రయించడంపై కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ స్పందించారు. మాజీ ఎగ్జిక్యూటివ్లపై కంపెనీ దాఖలు చేసిన వ్యాజ్యాలపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో రిషద్ ప్రేమ్‌జీ మాట్లాడారు. విప్రో ఉద్యోగులు వారు చేస్తున్న పనిలో గోప్యత పాటించడం అవసరం. ఆ గోప్యతను పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎలాంటి వ్యక్తిగత అంశాలకు తావులేదని చెప్పారు. వ్యాజ్యాలు ఉద్యోగుల ఉపాధిపై దెబ్బకొట్టేందుకు కాదని, కేవలం వారు కుదుర్చుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించినందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక నవంబర్‌లో విప్రోలో సిఎఫ్ఒగా పనిచేసన జతిన్ దలాల్‌పై దావా వేసింది. అతను విప్రోలో సిఎఫ్ఒగా పనిచేసిన వెనువెంటనే కాగ్నిజెంట్‌లో సిఎఫ్ఒగా చేరారు. తద్వారా నిబంధనల్ని ఉల్లంఘించారని ఆరోపించింది. మూడవ త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన తర్వాత ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రేమ్‌జీ సిఇఒ థియరీ డెలాపోర్టే గతంలో ప్రస్తావించిన అంశంపై మాట్లాడారు. కంపెనీ మాజీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ హక్‌పై వ్యాజ్యాలు దాఖలు చేయడం కంపెనీ కాంట్రాక్టు ఉల్లంఘించినందుకే తప్పా ఇందులో వ్యక్తిగత అంశాలకు చోటు లేదని చెప్పారు. ఇప్పుడు ఇదే అంశాన్ని రిషద్ ప్రస్తావించారు.

# ఐపిఒ మోసాలపై సెబి సీరియస్..



**ముంబై, జనవరి 20:** 2023 నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఐపిఒల్లో 95శాతం మేర ఇన్వెస్టర్లకు సానుకూల రాబడులను అందించాయి. చాలా తక్కువ సంఖ్యలో మాత్రమే ఐపిఒలుగా వచ్చిన కంపెనీలు నిరాశకు గురిచేసిన విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ ఐపిఒల వెనుక జరుగుతున్న మోసాలు బయటపడినట్లు తెలుస్తోంది. కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ సెబి అందుకున్న సబ్‌స్క్రిప్షన్‌ల సంఖ్యను పెంచిందనే ఆరోపణలపై మూడు ఐపిఒలను మాధబి పూరి బుచ్ పరిశీలిస్తున్నట్లు కథనాలు వెలువరించాయి. అయితే ఈ క్రమంలో సదరు కంపెనీల పేర్లు కానీ, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ల పేర్లను కానీ ఆమె బయటకు ప్రకటించలేదు. కేపిటల్ మార్కెట్ వాచ్‌డాగ్ ఇటువంటి దుష్ప్రవర్తనలను అరికట్టడానికి చర్యలపై పనిచేస్తోందని అన్నారు. గడచిన కొన్ని నెలలుగా మార్కెట్లోకి ప్రవేశిస్తున్న కంపెనీల లిస్ట్ పెరుగుతున్న క్రమంలో మాధబి చేసిన కామెంట్స్ కీలకంగా మారాయి. వాస్తవానికి గడచిన యేడాదిలో సుమారు 175 ఎస్ఎంఇ కంపెనీల ఐపిఒలు మార్కెట్లోకి అరంగేట్రం చేయగా, దాదాపు 55 మెయిన్ బోర్డ్ కంపెనీల ఐపిఒలు చేయబడ్డాయి. ఈ క్రమంలో ఎస్ఎంఇ సంస్థలు మార్కెట్ల నుంచి దాదాపు రూ.5వేల కోట్లను మూలధన అవసరాల కోసం విజయవంతంగా సమీకరించాయి. అయితే 2022లో 40 ఐపిఒల ద్వారా సేకరించిన రూ.59,303 కోట్లతో పోలిస్తే ఐపిఒల ద్వారా మెయిన్‌బోర్డ్ ప్లేయర్‌ల నిధుల సేకరణ 2023లో 17శాతం తగ్గి 57 కంపెనీల ద్వారా రూ.49,434 కోట్లకు పడిపోయిందని ప్రైమ్ డేటాబేస్ డేటా సూచించింది. 2022లో మార్కెట్లోకి వచ్చి నిరాశకు గురిచేసిన ఐపిఒగా ఎల్ఐసి ఇన్వెస్టర్లకు చేదు అనుభవాన్ని సైతం మిగిల్చింది. ఈ అతిపెద్ద ఐపిఒ నుంచి భారత ప్రభుత్వం ఏకంగా రూ.21వేల కోట్లను పెట్టుబడిదారుల నుంచి సమీకరించింది. ఐపిఒల హడావిడి మధ్య ప్రాథమిక మార్కెట్ కార్యకలాపాల్లో ముఖ్యంగా ఎస్ఎంఇ స్థలంల్లో అధిక వాల్యుయేషన్‌లు, కొన్ని దుష్ప్రవర్తనలపై బుచ్ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

# అంబానీ ఆఫీసులన్నీ క్లోజ్!


**న్యూఢిల్లీ, జనవరి 20:** అయోధ్యలో జనవరి 22న జరుగుతున్న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దేశంలోని ప్రజలే కాకుండా వ్యాపార సంస్థలు కూడా ఆహ్వానిస్తున్నాయి. ఈ అపూర్వ గట్టం సందర్భంగా తమ ఉద్యోగులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తున్నట్లుప్రకటిస్తున్నాయి. తాజాగా రిలయన్స్ ఇండస్ట్రీస్ అయోధ్య రామమందిర కార్యక్రమాన్ని పురస్కరించుకుని తమ సంస్థల ఆఫీసులకు సెలవుదినాన్ని ప్రకటించారు. దీంతో ఉద్యోగులు జనవరి 22న తమ అభీష్ట దైవం రాముని కార్యక్రమాన్ని తిలకించేందుకు లేదా ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకునేందుకు వెసులుబాటు కల్పించబడింది. ముఖేష్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా దేశంలోని అన్ని రిలయన్స్ కార్యాలయాల్లోని ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనవరి 22న రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం మధ్యాహ్నం 12:20 గంటలకు ప్రారంభమవుతోంది. ఈ అపూర్వ ఘట్టం ఒంటి గంటకు పూర్తవుతుందని సమాచారం. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగులకు ప్రత్యేకంగా సగం రోజును సెలవుగా ప్రకటించింది. ఇందువల్ల సెంట్రల్ ఇండస్ట్రియల్ సంస్థలకు మధ్యాహ్నం 2.30 వరకు సెలవు దినంగా ప్రకటించబడింది.

# కోటక్ మహీంద్రా లాభం రూ.4,265 కోట్లు



**ముంబై, జనవరి 20:** ప్రైవేట్ రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంకు త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో బ్యాంకు ఏకీకృత ప్రాతిపదికన 6.75శాతం వృద్ధితో రూ.4,264.78 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.3,995.05 కోట్లుగా నమోదైంది. స్టాండ్ లోన్ పద్ధతిలో కోటక్ మహీంద్రా బ్యాంకు లాభం రూ.3,005 కోట్లుగానమోదైంది. గతేడాది ఇదేసమయంలో రూ.2,791.88 కోట్లతో పోలిస్తే అధికం కాగా, సెప్టెంబర్ త్రైమాసికంలో ఆర్జించిన రూ.3,190.97 కోట్లతో పోలిస్తే తక్కువ. మొత్తం ఆదాయం కూడా రూ.10,947 కోట్ల నుంచి రూ.14,096 కోట్లకు పెరిగింది. నిర్వహణ ఖర్చులు రూ.3,751 కోట్ల నుంచి రూ.4,284 కోట్లకు పెరిగాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రివిజన్లు రూ.149.83 కోట్లు కాగా, ఈ సారి ఆ మొత్తం రూ.578.14 కోట్లకు పెరిగింది. ఇది నికర లాభంపై ప్రభావం చూపింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి 1.72 శాతం కాగా, ఈ సారి 1.73శాతంగా నమోదైంది. ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి ప్రత్యామ్నాయ పెట్టుబడి నిధుల్లో ఇన్వెస్ట్‌మెంట్‌కుగానూ 190.13కోట్ల రూపాయలు కేటాయించినట్లు బ్యాంకు వెల్లడించింది.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధరలు



**ముంబై, జనవరి 20:** ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా దేశీయంగా పసిడి ధరలు ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో పెళ్లిళ్ల సీజన్ తిరిగి ప్రారంభం అవుతున్న వేళ మళ్లీ పసిడి ధరలకు రెక్కలు వస్తున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర శనివారం రూ.100 పెరిగింది. ఈ క్రమంలో చెన్నైలో రూ.58,250, ముంబైలో రూ.57,800, ఢిల్లీలో రూ.57,950, కోల్‌కతాలో రూ.57,800, బెంగళూరులో రూ.57,800, కేరళలో రూ.57,800, పుణెలో రూ.57,800, వడోదరలో రూ.57,800, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.58,250, పాట్నాలో రూ.57,850, మైసూరులో రూ.57,800, అయోధ్యలో రూ.57,950, నాసిక్‌లో రూ.57,850, మంగళూరులో రూ.57,800గా కొనసాగుతున్నాయి. అదే విధంగా 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 మేర పెరిగాయి. చెన్నైలో రూ.63,550, ముంబైలో రూ,63,050, ఢిల్లీలో రూ.63,200, కోల్‌కతాలో రూ.63,050, బెంగళూరులో రూ.63,050, కేరళలో రూ.63,050, పుణెలో రూ.63,050, వడోదరలో రూ.63,100, జైపూర్‌లో రూ.57,950, కోయంబత్తూరులో రూ.63,550, పాట్నాలో రూ.63,100, మైసూరులోరూ.63,050, అయోధ్య లో రూ.63,200, నాసిక్‌లో రూ.63,100, మంగళూరులో రూ.63,050 గా ఉన్నాయి. విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అనంతపురం, కడప, కర్నూలు, విశాఖపట్నం, హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,800లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.63,050గా కొనసాగుతోంది. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రూ.200 తగ్గి రూ.77వేలుగా కొనసాగుతోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.